
ప్రజాశక్తి ప్రకాశం

శుక్రవారం
జనవరి-5
2017
16 పేజీలు

కరువు కాటు!



- ముఖం చాటేసిన వర్షాలు.. భారమైన పెట్టుబడులు
- పంటలు కాపాడుకునేందుకు రైతుల తంటాలు
- పంట నష్టం అంచనాల్లోనూ అన్యాయం జరిగిందంటున్న రైతులు



ఎండిపోయిన కంది

ప్రకాశం జిల్లాలో వర్షాలు ముఖం చాటేశాయి. గత రెండేళ్లలో కరువు కారణంగా రైతులకు నష్టాలు ఎదురవుతున్నాయి. ఈ ఏడాది పరిస్థితి మరింత తీవ్రంగా ఉంది. బోర్లు కూడా అడుగంటాయి. పశ్చిమ ప్రాంతంలో వేసిన పంటన్నీ ఎండుముఖం పట్టాయి. తూర్పు ప్రాంతంలో సాగర్ జలాలు వచ్చే ప్రాంతంలో ఆరుతడి పంటలు మినహా మిగిలిన చోట్ల ఎక్కడా పంట చేతికొచ్చే పరిస్థితి లేదు. పత్తి, కంది, మిర్చి పొలాలు ఎక్కువ భాగం ఎండిపోయాయి. నష్ట అంచనాల్లో అధికారులు పక్షపాతం చూపుతుండటంతో రైతులను మరింత కుంగదీస్తోంది.

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

2016లో 46 శాతం లోటు వర్షాలు కురవగా, ఈ ఏడాది ఇప్పటికి 28 శాతం లోటు వర్షపాతం నమోదైంది. అక్టోబర్, నవంబర్, డిసెంబర్ నెలల్లో ఒక్క వాన కూడా కురవక నేల తడారి ఏడారిగా మారుతోంది. జిల్లాలో నైరుతి కంటే ఈశాన్య రుతుపవనాల ప్రభావం ఎక్కువగా ఉంటుంది. జూన్ సెప్టెంబర్ మధ్య 388 మిమీ ▶ 10లో

70 శాతం దెబ్బతిన్న పంటలు

వర్షాభావ పరిస్థితులతో జిల్లా వ్యాప్తంగా ఖరీఫ్, రబీలో సాగు చేసిన పంటలు దెబ్బతిన్నాయి. రైతులు ఈ పాటికే పంటలకు పశువులకు వదిలేశారు. పెట్టుబడులు పెట్టి తీవ్రం నష్టపోయారు. మొదట్లోనే నష్ట అంచనాలను తయారు చేయకుండా పదిహేను రోజుల క్రితం నష్టం అంచనాలు తయారు చేయాలని అధికారులకు ఆదేశాలిచ్చారు. 35 శాతంపైగా పంట నష్టం కలిగి ఉంటేనే నమోదు చేయాలని పేర్కొన్నారు. ఇప్పటికే పొలాల నుంచి తీసిన పంటలను పరిగణలోకి తీసుకోవద్దని స్పష్టం చేశారు. ప్రస్తుతం పొలాల్లో ఉన్న పంటలను మాత్రమే పరిశీలించాలని సూచించారు. పంటలను ఈ పాటికే వదిలేసిన రైతులు తీవ్రంగా నష్టపోనున్నారు.

జిల్లాలో ఖరీఫ్ సాగు వివరాలు..

జిల్లా వ్యాప్తంగా ఖరీఫ్‌లో 2,43,635 హెక్టార్లు సాధారణ విస్తీర్ణం కాగా 2,24,540 హెక్టార్లలో పంటలు సాగయ్యాయి. వాటిలో ముఖ్యంగా కంది 85884 హెక్టార్లలో, పత్తి 35,077 హెక్టార్లలో, మిర్చి 16,663 హెక్టార్లలో, సజ్జా 17,246 హెక్టార్లలో, వరి 27,547 హెక్టార్లు, నువ్వులు 4934 హెక్టార్లు, వేరుశనగా 3106 హెక్టార్లు, పెసర 2952 హెక్టార్లు, మినుము 5210 హెక్టార్లలో పంటలు సాగయ్యాయి.

పొంతనలేని అధికారుల లెక్కలు

ఖరీఫ్‌లో మొత్తం 2.43 లక్షల హెక్టార్లు సాగు కాగా వాటిలో 37046 హెక్టార్లలో పంటనష్టం జరిగినట్లు ప్రాథమికంగా గుర్తించారు. మొత్తం 43 మండలాల్లో 37247 మంది రైతులకు నష్టం జరిగినట్లు నమోదు చేశారు. ప్రధాన పంటల్లో కంది 33716 హెక్టార్లు, పత్తి 2900 హెక్టార్లలో వివిధ పంటలు నష్టపోయినట్లు గుర్తించారు. రబీలో మొత్తం 45 మండలాల్లో 7869 మంది రైతులకు చెందిన 7035 హెక్టార్లలో పంటలకు నష్టం వాటిల్లినట్లు పరిశీలనలో తేలింది. వీటిలో ప్రధాన పంటలు శనగ 2741 హెక్టార్లు 5వేల హెక్టార్లలో ఇతర పంటలు దెబ్బతిన్నాయని తేల్చారు. పంట నష్టాన్ని అంచనా వేయడంలోనూ అధికారులు పక్షపాతం చూపారని రైతులు ఆరోపిస్తున్నారు.

రబీ సాగు వివరాలు

జిల్లా వ్యాప్తంగా రబీలో 2,97,101 హెక్టార్లు సాధారణ విస్తీర్ణం కాగా 2,18,189 హెక్టార్లలో పంటలు సాగయ్యాయి. వాటిలో వరి 15,686 హెక్టార్లు, జొన్న 10,600 హెక్టార్లు, మొక్కజొన్న 13,423 హెక్టార్లు, మినుము 14,139 హెక్టార్లు, శనగ 1,00,885 హెక్టార్లు, అలసంద 7999 హెక్టార్లు, పొగాకు 38,620 హెక్టార్లు, వేరుశనగా 879 హెక్టార్లు చొప్పున పంటలు సాగయ్యాయి.



విశాఖలో ఆత్మహత్య చేసుకున్న దంపతులు, మంచంపై మృతి చెందిన ఉన్న పిల్లలు

పిల్లలకు విషం ఇచ్చి.. దంపతుల ఆత్మహత్య

- కనిగిరికి చెందిన ఒకే కుటుంబంలోని నలుగురు బలవన్మరణం
- కుటుంబ సమస్యలే కారణమని లేఖలో వెల్లడి



రాజేష్ రెడ్డి, సౌమ్య

ప్రజాశక్తి - కనిగిరి టౌన్

ఆర్థిక సమస్యలను ఓ కుటుంబాన్ని బలిగొన్నాయి. రక్తంపంచుకు పుట్టిన బిడ్డలకు తమ చేతులతో విషమిచ్చి చంపేలా తల్లిదండ్రులను పురమాయించాయి. ఆపై వారూ ఆత్మహత్యకు పాల్పడేలా చీకట్లలోకి నెట్టేశాయి. మృతులంతా కనిగిరిక చెందినవారే. విశాఖపట్నంలోని ఆరిలోవ పోలేస్టేషన్ పరిధిలో ఆరిలోవ, ముస్తాఫా కాలనీ ఒకే కుటుంబానికి చెందిన నలుగురు గురువారం రాత్రి మృతి చెందారు.

పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కనిగిరి ప్రాంతానికి చెందిన దేవరెడ్డి రాజేష్ రెడ్డి(35), సౌమ్య భార్యాభర్తలు. వారి సంతానం విష్ణు(9) జాహ్నవి(5). గత ఎనిమిది నెలల నుండి విశాఖపట్నంలోని ఆరిలోవ, ముస్తాఫా కాలనీలో అద్దె ఇంట్లో నివాసం ఉంటున్నారు. వీరికి ఇరుగు పొరుగు వారితో పెద్దగా సంబంధాలుండేవి కావు. గురువారం సాయంత్రం తాము ఆత్మహత్య చేసుకుంటున్నామని చెన్నైలో ఉన్న బంధువులకు సెల్ మెసేజ్ పెట్టారు. చెన్నైలో ఉంటున్న బంధువులు ఆరిలోవ సిఐకు సమాచారం అందించారు. రాత్రి సుమారు 7 గంటల నుండి చెప్పిన అడ్రస్‌ను గుర్తించారు. ఇంటి తలుపులు తీసి చూసే సరికి భార్య, భర్త సీలింగ్ రాడ్డుకు ఎదురెదురుగా ఉరేసుకొని మృతి చెంది ఉన్నారు. మంచంపై ఇద్దరు పిల్లలు విగత జీవులుగా పడి ఉన్నారు. సమాచారం మేరకు ఎసిపి రామచంద్రరావు, క్లూస్ టీం ఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. మృతులు రాసిన ▶ 10లో

ప్రజాసంక్షేమమే ధ్యేయం

ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్

ప్రజాశక్తి - ఒంగోలు సబర్బన్

రాష్ట్రం లోటు బడ్జెట్‌లో ఉన్నప్పటికి ప్రజా సంక్షేమానికి తమ ప్రభుత్వం పెద్ద ఎత్తున ప్రాధాన్యత ఇస్తుందని స్థానిక ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ పేర్కొన్నారు. ఒంగోలు నగరంలో జన్మభూమి-మాఊరు కార్యక్రమం గురువారం 11,12,13, 14,15 డివిజన్‌లలో నిర్వహించారు. 12,14,15 డివిజన్‌లలో జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. గత మూడున్నరేళ్ల కాలంలో రాష్ట్రంలో, ఒంగోలులో జరిగిన అభివృద్ధిని ఆయన ప్రజలకు వివరించారు. ఈసందర్భంగా నూతనంగా మంజూరైనా రేషన్‌కార్డులు, చంద్రన్న బీమా కార్డులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే అందజేశారు. నగరపాలక సంస్థ కమిషనర్ సంక్రాంతి వెంకటకృష్ణ, మెప్మా పిడి అన్నపూర్ణ, కార్పొరేషన్ ఇంజనీర్ డి సుందరామిరెడ్డి, కె వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

నేడు మంత్రి పరిటాల సునీత రాక

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

రాష్ట్ర మహిళా సాధికారత శిశు సంక్షేమ శాఖ మంత్రి పరిటాల సునీత శుక్రవారం జిల్లాకు రానున్నారు. శుక్రవారం ఉదయం 8.30 గంటలకు మంత్రి నివాసమైన రెయిన్ ట్రీ పార్క్ విల్లాస్ నుంచి రోడ్డు మార్గంలో బయలుదేరి వేటపాలెం మండలం చల్లారెడ్డిపాలెం చేరుకొని ఉదయం 10.30 గంటలకు చల్లారెడ్డిపాలెంలో ఐదో జన్మభూమి - మాఊరు కార్యక్రమంలో పాల్గొన్నారు. మధ్యాహ్నం 1 గంటకు చల్లారెడ్డిపాలెంలో మంత్రి పరిటాల సునీత భోజనం చేస్తారు. మధ్యాహ్నం 2 గంటలకు చల్లారెడ్డిపాలెం నుండి బయలుదేరి పర్చూరు మండలం వీరన్నపాలెంలో ఐదో విడత జన్మభూమి మాఊరు కార్యక్రమంలో మంత్రి పాల్గొంటారు. సాయంత్రం 5.30 గంటలకు వీరన్నపాలెం నుండి మంత్రి నివాసమైన రెయిన్ ట్రీ పార్క్ విల్లాస్‌కి బయలుదేరతారు.

ఘనంగా బ్రెయిలీ జయంతి

ప్రజాశక్తి - ఒంగోలు ఎడ్యుకేషన్

స్థానిక గద్దలగుంటలోని మున్సిపల్ ఎలిమెంటరీ స్కూల్ ఆవరణలోని భవిత కేంద్రంలో ఎస్ఎస్ఎ ఆధ్వర్యంలో 4న ఘనంగా లూయిస్ బ్రెయిలీ 209వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిధిగా సహిత విద్య జిల్లా సమన్వయకర్త సుధామాధురి విచ్చేసి మాట్లాడుతూ మౌనానికి కూడా ఒక శబ్దం ఉందని, నిశ్శబ్దంగానే చాలా విషయాలు చెప్పే ప్రత్యేకమైన మౌనం ఉందన్నారు. వికాలంగుల పిల్లలకు భవిత, నాన్ భవిత కేంద్రాల ద్వారా ఉచిత ఫిజియోథెరిఫీ, ఆపరేషన్లు వంటి పలు సేవాకార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. జిల్లా సహాజసమన్వయ కర్త ఆర్‌జగన్నాధరావు బ్రెయిలీ మహనుభావుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఫిజియోథెరిఫీస్ట్ యువరాణి, సహిత విద్యా బోధకులు మాలిక్ మొహిద్దీన్, నాగేంద్రం, ఆయా లక్ష్మి, ఐఇ కో ఆర్డినేటర్ పాల్గొన్నారు.

నిత్యావసర సరుకులు పంపిణీ

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

లూయిబ్రెయిలీ జయంతి సందర్భంగా స్థానిక మంగమూరు రోడ్డులోని జెపి శాంతినికేతన్ అంధుల పాఠశాల విద్యార్థులకు నిత్యావసర సరుకులను ఎస్ఎస్ఎన్ డిగ్రీ కళాశాల విద్యార్థులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న కళాశాల ప్రిన్సిపాల్ ఈవూరి బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ లూయి బ్రెయిలీ అంధుల కోసం ప్రత్యేక లిపిని కనుగొని అందించటం అంధుల భవిష్యత్తుకు బంగారు. బాటల వేసిందన్నారు. విద్యార్థులకు పండ్లు, నిత్యావసర సరుకులు అందజేసి అభినందనలు తెలియజేశారు. స్టాటిస్టిక్ గ్రూపు విద్యార్థులు చొరవ తీసుకొని సమాజ సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు టి.రాజేంద్ర బాబు, డి.ధనగోపాల్ రెడ్డి, సిహెచ్ శివజ్యోతితో పాటు అంధుల పాఠశాల ప్రతినిధులు డాక్టర్ వై.ప్రసాద్, భువనేశ్వరి, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు, అధ్యాపకులు శిరీష, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారమేదీ?

ప్రజాశక్తి - ఒంగోలు సబర్బన్

ఒంగోలు నగరంలో జన్మభూమి-మా ఊరు కార్యక్రమం ప్రజా సమస్యల పరిష్కారం దిశగా జరగడం లేదని ప్రజా సంఘాల ఐక్యవేదిక నాయకులు ఎ శ్రీనివాసులు పేర్కొన్నారు. నగరంలో జరిగిన పలు జన్మభూమి సభలను ఆయన పలువురు ప్రతినిధులతో కలిసి గురువారం పరిశీలించారు. ఈసందర్భంగా శ్రీనివాసులు మాట్లాడుతూ గత జన్మభూమి అర్జీలమీద ఈ జన్మభూమిలో ప్రస్తావన లేకపోవడం శోచనీయమన్నారు. ఇళ్ల స్థలాలు సమస్యపై ప్రస్తావన ఉండటం లేదన్నారు. ప్రజల సొంతింటి కళ ఒంగోలులో నెరవేరడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం ప్రభుత్వ ప్రచార కార్యక్రమంలా జన్మభూమి సభలు ఉంటున్నాయని ఆయన విమర్శించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలుగా సభలు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎబినేజరు, టి మోజేష్ తదితరులు పాల్గొన్నారు.

పలు గ్రామాలలో ఒడిఎఫ్ ర్యాలీలు

ప్రజాశక్తి-వేటపాలెం

స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా గ్రామాన్ని బహిరంగ మలవిసర్జన లేని గ్రామంగా తీర్చిదిద్దాలని ప్రధానోపాధ్యాయులు పి జాకబ్ అన్నారు. స్థానిక మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఐదవ విడత జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో భాగంగా గురువారం దేశాయిపేటలో ఓడిఎఫ్ కార్యక్రమాన్ని విద్యార్థుల ర్యాలీ ద్వారా ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఇంటిలో మరుగుదొడ్డి ఉండాలి, లేదంటే పంచాయతీలో పేరు నమోదు చేసుకొని వారిచ్చే పారితోషకంతో మరుగుదొడ్డి కట్టించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సహోపాధ్యాయులు ఎస్‌విఐ ప్రసాద్, గుణశేఖర్, విల్సన్, నాగరాజు, ఆంజనేయులు, అశోక్‌కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

పర్చూరు : బహిరంగ ప్రదేశాల్లో మలవిసర్జన చేయరాదని పరిశుభ్రతను కాపాడుకుందాం అంటూ గురువారం విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. మండలంలోని ఉప్పుటూరు సమీపంలో ఉన్న గిరిజన సంక్షేమ బాలుర పాఠశాల నుంచి నినాదాలు చేసుకుంటూ బొమ్మలసెంటర్ వరకు ర్యాలీ కొనసాగింది. బహిరంగ ప్రదేశాల్లో మలవిసర్జన వలన ఏర్పడే అనర్థాలను వివరిస్తూ విద్యార్థులు నినాదాలు చేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ రమేష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

యద్దనపూడి : మరుగు దొడ్డిని వాడటం ప్రతి ఒక్కరు అలవాటు చేసుకోవాలని మండల తహ శీల్దార్ కె. శ్రీనివాసరావు అన్నారు. మండలం లోని యనమదల గ్రామం లో గురువారం ప్రాథమిక ప్రాథమి కోన్నత పాఠశాలల విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. మరుగుగుదొడ్డి యొక్క ఆవశ్యకతను తెలిపే నినాదాలు చేశారు. ఈర్యాలీలో పాల్గొని మాట్లాడుతూ మరుగు దొడ్డి వాడకం సామాజిక భాధ్యత అన్నారు. కార్యక్రమంలో కార్యదర్శి బాబురావు, ఎయస్‌ఒ ప్రసాదు, సర్వేయర్ సదా, అంగన్‌వాడి కార్యకర్తలు సౌభాగ్యం, సుబ్బలక్ష్మి, సుబాబయమ్మ, పాల్గొన్నారు.



యద్దనపూడిలో ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

చీరాల రూరల్ : జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో మూడవ రోజు స్థానిక వైఎ ప్రభుత్వ మహిళా కళాశాల విద్యార్థినులు, కస్తూరిబా బాలికల ఉన్నత పాఠశాలల విద్యార్థినులతో పట్టణంలో బహిరంగ మల విసర్జన రహిత సమాజం అనే అంశంపై ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధిగా హాజరైన మున్సిపల్ కమీషనర్ శ్రీనివాసులు ఆధ్వర్యంలో జరిగిన అవగాహన ర్యాలీ లో ఆయన మాట్లాడుతూ బహిరంగ మల విసర్జన వలన ఈగలు, దోమ ల వ్యాపించి ఆహార పదార్థాలపై చేరి రకరకాల వ్యాధులు కలుగచేస్తాయని తెలిపారు. అనంతరం కళాశాల విద్యార్థినులు అంబేద్కర్‌సెంటర్, గడియారస్తంభం, మార్కెట్ వీధుల మీదుగా ర్యాలీని నిర్వహించి పుర ప్రజలకు అవగాహన కల్పించారు. గడియారస్తంభం వద్ద మానవహారంగా ఏర్పడి పలు నినాధాలు చేశారు. కార్యక్రమంలో కళాశాల ఇన్‌ఛార్జీ ప్రిన్సిపల్ డి వెంకయ్య, ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్ పి శ్రీలత, అధ్యాపకులు, కస్తూరిబా పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వరబాబు, అధ్యాపకులు పవనిభానుచంద్రమూర్తి, పాలెం సురేష్, చంద్రశేఖర్, విద్యార్థినులు పాల్గొన్నారు.



చీరాలలో ర్యాలీ నిర్వహిస్తున్న కస్తూరిబీ పాఠశాల విద్యార్థులు

చీరాల : గ్రామాల్లో పారిశుధ్య నివారణ మరుగుదొడ్ల నిర్మానం వంటి విషయాల్లో ప్రజలను చైతన్యవంతుల్ని చేసేందుకు విద్యార్థులు ముందుకు రావాలని చీరాల విఆర్ఎస్అండ్‌వైఆర్ఎన్ కళాశాల కార్యదర్శి అడ్డగడ వేణుగోపాల్ పేర్కొన్నారు. జన్మభూమి కార్యక్రమంలో భాగంగా గురువారం కళాశాల అధ్యాపకులు విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ మన్నేపల్లి బ్రహ్మయ్య, జన్మభూమి కోఆర్డినేటర్ రావి రాజకుమార్, పలువురు అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

10 లోపు ఉచిత శిక్షణకు దరఖాస్తు చేసుకోవాలి

- గిరిజన సంక్షేమాధికారి రాజ్యలక్ష్మి

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

గిరిజన ప్రాంతాలలో భూ సంబంధిత హక్కుల విషయమై గిరిజన యువతకు నెల్లూరు సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించబోయే మూడ్రోజులు ఉచిత శిక్షణ ఉంటుందని, అర్హులైన గిరిజన యువత ఈనెల 10న సాయంత్రం 5 గంటల లోపు దరఖాస్తు చేసుకోవాలని గిరిజన సంక్షేమాధికారి కె.రాజ్యలక్ష్మి తెలిపారు. ఉచిత శిక్షణ కార్యక్రమానికి పదో తరగతి ఉత్తీర్ణులై ఉండాన్నారు. ఆసక్తి కలిగిన గిరిజన యువత బయో డేటాతో ఈనెల 10 వతేదిలోపు జిల్లా గిరిజన సంక్షేమాధికారి, ప్రగతి భవనం, ఒంగోలు, ప్రకాశం జిల్లా కార్యాలయంలో సంప్రదించా లన్నారు.

పనులు పరిశీలన

ప్రజాశక్తి - ఒంగోలు సబర్బన్

స్థానిక రాంనగర్ ఒకటోలైన్‌లో మరమ్మతులకు గురైనా తాగునీటి పైప్‌లైన్‌ను పనులను స్థానిక ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ గురువారం పరిశీలించారు. పనులు త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు .ఎమ్మెల్యే వెంట కమిషనర్ వెంకటకృష్ణ, ట్యాప్ ఇన్స్‌పెక్టర్ నరసింహారావు తదితరులు ఉన్నారు.

20 మంది విద్యార్థులకు గుజరాత్‌లో శిక్షణ

ప్రజాశక్తి-ఒంగోలు ఎడ్యుకేషన్

దేశభద్రత, దేశభక్తి, జాతీయ సమైక్యత వంటి అంశాలలో శిక్షణ పొందడానికి జిల్లా నుంచి 6నుంచి 9వ తరగతి చదివే 20మంది విద్యార్థులు గుజరాత్‌కు గురువారం వెళ్లారని డిఇఒ విఎస్ సుబ్బారావు తెలిపారు. శ్రీ వేదిక మిషన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జాతీయ స్థాయిలో 6నుంచి 13వ వరకూ గుజరాత్ రాష్ట్రంలోని రాజ్‌కోట జిల్లా ప్రనోస్లా గ్రామంలో జరుగనున్న 20వ రాష్ట్రీయ కధషివిరోలో సంస్కృతి, వ్యక్తిగత అభివృద్ధి, శక్తి వనరులు, మానవ హక్కులు, శాస్త్ర సాంకేతికత ఉపయోగాలు, ఉపద్రవాలు, ప్రథమ శిక్షణ వంటి అంశాల్లో శిక్షణకు 20మంది విద్యార్థులను ఎంపిక చేశారన్నారు.వీరికోసం ఇద్దరు ఉపాధ్యాయులు కె.అజయ్‌కుమార్(దర్శి ప్రభుత్వ హైస్కూల్), ఎం.జానమ్మ (వేటపాలెం బాలికల హైస్కూల్) గైడెన్స్‌లో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు పంపుతున్నట్లు డిఇఒ తదితరులు తెలిపారు.

పింఛన్లు సక్రమంగా పంపిణీ చేయాలి : పిఒ

ప్రజాశక్తి-మర్రిపూడి

వృద్ధాప్య, వితంతు పెన్షన్లు సక్రమంగా పంపిణీ చేయాలని డిఆర్‌డిఎ ప్రాజెక్టు అధికారి డివి.వరప్రసాద్ సూచించారు. మర్రిపూడిలో గురువారం ఆయన వేలి ముద్రలు సరిగా పడని పెన్షన్‌దారులను విచారించారు. గ్రామంలో 73 మందికి వేలి ముద్రలు పడకపోవడంతో కొంతకాలంగా పంచాయతీ కార్యదర్శి తన వేలిముద్ర ద్వారా పెన్షన్ అందిస్తున్నారు. ఈ విషయమై 52 మందిని విచారించిన ఆయన సక్రమంగానే అందిస్తున్నారని సంతృప్తి వ్యక్తం చేశారు. వేలిముద్ర పడని వారు మీసేవా కేంద్రం ద్వారా ఆధార్‌ను సరిచేసుకోవాలన్నారు. ఆయన వెంట సూపరింటెండెంట్ ఆర్‌హెచ్.సుబ్రమణ్యేశ్వరరావు ఉన్నారు.

ఉపవాస దీక్షలు

ప్రజాశక్తి-శింగరాయకొండ

శీతాకాల పార్లమెంట్ సమావేశాల్లో ఎస్‌సి వర్గీకరణకు చట్టబద్దత కల్పించాలని కోరుతూ కందు కూరు మండలం పలుకూరు గ్రామ పంచా యతీ కార్యాలయం ఎదుట గురువారం ఉపవాస దీక్షలు చేపట్టారు. తెలుగురాష్ట్రాల ముఖ్యమంత్రుల ఆధ్వర్యంలో అఖిల పక్షం ఢిల్లీకి తీసుకువెళ్ళాలని కోరుతూ కందు కూరు మండల అధ్యక్షులు ఉచ్చులూరి సుబ్బారావు ఆధ్వర్యంలో దీక్షలు ప్రారంభిం చారు. కార్యక్రమంలో అఖిల్, సురేష్, నిరంజన్, శ్రీధర్, విజయ్, యలమందమ్మ, నాగరాజు, మధు తదితరులు పాల్గొన్నారు.

చెత్త డబ్బాలు పంపిణీ

ప్రజాశక్తి-శింగరాయకొండ

శింగరాయకొండ గ్రామ పంచాయతీ వద్ద సర్పంచ్ డాక్టర్ కంభా నాగమణి ఆధ్వ ర్యంలో స్వచ్ఛభారత్‌లో భాగంగా అంగన్ వాడీ కార్యకర్తలు డస్ట్‌బిన్‌ల పంపిణీ కార్యక్ర మం నిర్వహించారు. ఇప్పటికే గ్రామ పంచా యతీలో ప్రతి షాపు వద్ద డస్ట్‌బిన్‌లు పంపిణీ చేశామని, అదే రీతిలో ప్రభుత్వ కార్యాల యాలు, పాఠశాలల్లో కూడా డస్ట్‌బిన్‌లు వాడాలని సూచించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి బ్రహ్మానందరెడ్డి, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

జన్మభూమి సభలో వాగ్వాదం

ప్రజాశక్తి-శింగరాయకొండ

మండలంలోని బింగినపల్లిలో గురువారం జరిగిన జన్మభూమి-మా ఊరు కార్యక్రమంలో రెండు గ్రూపులు వాగ్వివాదానికి దిగాయి. మత్స్యశాఖ అధికారి మాట్లాడుతున్న సమయంలో దళితవాడకు చెందిన రెండు గ్రూపుల వాళ్లు వాదనకు దిగారు. ఒక గ్రూపునకు చెందిన ఎస్‌సిలను సొసైటీలో చేర్చుకోవడం లేదని కొందరు అధికారులతో మాట్లాడుతుండగా మరో వ్యక్తి 'మేం చేర్పిస్తాం మాకు తెలుసు' అంటూ వ్యాఖ్యానించడంతో రెండు గ్రూపుల మధ్య వాగ్వివాదం చోటుచేసుకుంది. ఎండిఒ జోక్యం చేసుకుని పోలీసుల సహకారంతో వారిద్దరినీ బయటకు పంపించారు. అనంతరం జిల్లాపరిషత్ వైస్ చైర్మన్ నూకసాని బాలాజీ సభకు హాజరై జన్మభూమి ద్వారా ప్రజలు సమస్యలు పరిష్కరించుకోవాలని సూచించారు. కార్యక్రమానికి సర్పంచ్ మద్దెల వెంకటనాగమాలతి అధ్యక్షత వహించగా ప్రత్యేకాధికారి పి.జెన్నెమ్మ, ఎండిఒ ఎస్‌కె.జమీవుల్లా, తహశీల్దార్ ఎస్‌విఎస్.కామేశ్వరరావు, ఎంఇఒ బి.శివన్నారాయణ, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పులి వీరప్రసాద్ పాల్గొన్నారు. అనంతరం రైతులు నీటి సమస్య ఉందని తెలపడంతో పులి మాలకొండయ్య ఆధ్వర్యంలో అధికారుల బృందం బింగినపల్లి చెరువును సందర్శించారు.



వాదనకు దిగిన ఇద్దరు వ్యక్తులు

ప్రతి వ్యక్తికీ పథకాల లబ్ధి: పోతుల

ప్రజాశక్తి-కందుకూరు

ప్రతి వ్యక్తికీ ప్రభుత్వ పథకాల లబ్ధి చేకూరేలా అధికారులు కృషి చేయాలని ఎమ్మెల్యే పోతుల రామారావు సూచించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశపు హాలులో గురువారం రాత్రి ఎనిమిది గంటల వరకు ఆయన మున్సిపల్ కమిషనర్‌తో పాటు అన్ని శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుపై ప్రజలు ప్రస్తుతం 53 శాతం మాత్రమే సంతృప్తిగా ఉన్నారని, దీనిని 80 శాతం పెంచే దిశగా అధికారులు కృషి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే పోతుల రామారావు

'మలినేని' విద్యార్థికి బంగారు పతకం

ప్రజాశక్తి-శింగరాయకొండ

జాతీయ స్థాయి తైక్వాండో పోటీలు కేరళ రాష్ట్రంలో పయ్యానూరులో జరిగాయి. ఈ పోటీలలో మలినేని లక్ష్మయ్య ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థి ఎండి.రమీజ్ బంగారు పతకాన్ని సాధించారు. ఈ సందర్భంగా విద్యార్థిని చైర్మన్ మలినేని లక్ష్మయ్య, ప్రిన్సిపాల్ కె.వెంకటేశ్వర్లు, డైరెక్టర్ ఆర్.పూర్ణచంద్రరావు, వ్యాయామ ఉపాధ్యాయులు సుబ్బారావు, పోలయ్య అభినందించారు.



విద్యార్థిని అభినందిస్తున్న మలినేని లక్ష్మయ్య

సాధికార సర్వేలో నమోదు తప్పనిసరి

◆ మార్చి 1 నుంచి కొత్త పింఛన్లు పంపిణీ ◆ జన్మభూమి అర్జీలన్నీ ఆన్‌లైన్ చేస్తాం.. ◆ కలెక్టర్ వినయ్‌చంద్

ప్రజాశక్తి-కందుకూరు

ఇప్పటికీ ప్రజా సాధికార సర్వేలో నమోదు కాని వారు తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని, కొత్తగా మంజూరైన పెన్షన్లను మార్చి ఒకటి నుండి లబ్ధిదారులకు అందజేస్తామని కలెక్టర్ వి.వినయ్‌చంద్ తెలిపారు. గురువారం కందుకూరు మున్సిపాలిటీలోని తొమ్మిదో వార్డులో నిర్వహించిన జన్మభూమి-మా ఊరు కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా మాట్లాడారు. పట్టణ ప్రాంతాల్లో సిమెంట్ రోడ్లు, అంతర్గత రోడ్లు డ్రైనేజీ వ్యవస్థ మెరుగుపరచడం, మంచినీటి సదుపాయం, ఆరోగ్య ఉపకేంద్రాలు, పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు నిర్మించడంతో పాటు అహ్లాదకరమైన వాతావరణం కల్పించేందుకు ప్రణాళికాబద్దంగా చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. జన్మభూమి-మా ఊరు కార్యక్రమంలో అధికారులందరూ ప్రజల వద్దకు వచ్చి సమస్యలు తెలుసుకుని సత్వర పరిష్కారం చేస్తున్నారని చెప్పారు. తొమ్మిదో వార్డులో రూ.2.5 కోట్ల విలువైన మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. అర్హులైన వారికి కొత్త రేషన్‌కార్డులు, పెన్షన్లు, ఇళ్లు మంజూరు చేస్తున్నామని చెప్పారు. ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా ప్రతి ఒక్కరికీ ఏదో విధంగా లబ్ధి చెందేలా చూస్తోందన్నారు. పట్టణ ప్రాంతాల్లో డ్రైనేజి వ్యవస్థ చాలా ముఖ్యమని, అదే విధంగా వర్షపు నీటిని మళ్ళించుకోవలసిన అవసరం ఉందన్నారు. లేకపోతే గృహాలు ముంపునకు గురయ్యే అవకాశం ఉందన్నారు. మున్సిపల్ కమిషనర్ నిశితంగా పరిశీలించి పట్టణంలో డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచాలని ఆదేశించారు. గతంలో చేపట్టిన సిసి రోడ్ల విషయంలో నాణ్యతా ప్రమాణాలు పరిశీలించి సక్రమంగా లేని వాటి విషయంలో కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. అక్రమాలకు పాల్పడిన కాంట్రాక్టర్లను బ్లాక్ లిస్ట్‌లో పెట్టాలని ఆదేశించారు. జన్మభూమి కార్యక్రమంలో వచ్చిన అర్జీలు హేతుబద్ధంగా నమోదు చేసి ఆన్‌లైన్ చేస్తామని చెప్పారు. శాసనసభ్యులు పోతుల రామారావు మాట్లాడుతూ జన్మభూమిలో వచ్చిన అర్జీలన్నింటినీ పరిశీలించి అర్హులందరికీ పెన్షన్‌లు మంజూరు చేస్తామని చెప్పారు. కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు దివి శివరాం, కసుకుర్తి ఆదెన్న, ఆర్‌డిఓ జి.మల్లికార్జున, టిడిపి పట్టణ అధ్యక్షులు పిడికిటి వెంకటేశ్వర్లు, జన్మభూమి పట్టణ ప్రత్యేకాధికారి బ్రహ్మయ్య, మున్సిపల్ కమిషనర్ సిహెచ్.శ్రీనివాసన్, మాజీ కౌన్సిలర్ మహర్షి శ్రీను, కందుకూరు గృహ నిర్మాణ శాఖ డిఇ పాటిబండ్ల జయరావు, తెలుగుయువత జిల్లా ప్రధాన కార్యదర్శి తానికొండ ఆంజనేయులు, టిడిపి నాయకులు ఉన్నం వీరాస్వామి, ఉప్పుటూరి శ్రీనివాసరావు, మున్సిపల్ డిఇ ప్రసాద్, ఎఇ పద్మజ, సిపిఐ నాయకులు వలేటి రాఘవులు, కె.వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు పంపిణీ చేస్తున్న జిల్లా కలెక్టర్ వినయ్‌చంద్

విద్యుత్‌షాక్‌తో మహిళ మృతి

ప్రజాశక్తి-అద్దంకి

ఉతికిన చీర ఆరేసే సమయంలో విద్యుత్ వైర్ తగిలి మహిళ అక్కడికక్కడే మృతిచెందిన ఘటన మండ లంలోని బొమ్మనం పాడులో గురువారం జరిగింది. గ్రామా నికి చెందిన బోయ పాటి సుబ్బాయమ్మ(46) ఇంటి వద్ద బట్టలు ఉతికి వరండాలో ఆరేస్తోంది. అప్పటికే విద్యుత్ వైర్ తెగిఉన్న విషయం గమనించక చీర ఆరేసే సమయంలో విద్యుత్ షాక్ తగిలి అక్కడికక్కడే కుప్పకూలింది. స్థానికులు కిందపడి ఉన్న సుబ్బాయమ్మను గమనించి దగ్గరకు వెళ్లి పరిశీలించగా అప్పటికే మృతిచెందింది. ఎస్‌ఐ సుబ్బరాజు ఘటనాస్థలాన్ని పరిశీలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.



మృతదేహాన్ని పరిశీలిస్తున్న పోలీసులు

బావిలో పడి యువకుడు మృతి

ప్రజాశక్తి-మేదరమెట్ల

కాలు జారి బావిలో పడి యువకుడు మృతిచెందిన ఘటన మండలంలోని పమిడిపాడులో గురువారం వెలుగుచూసింది. గ్రామంలో పొలానికి నీరు కట్టడానికి వెళ్లిన పాలపర్తి అంజయ్య(27) పొలంలో నీరు పెట్టే సమయంలో బావి వద్ద కాలు జారి పడటంతో మృతి చెందాడు. కొరిశపాడు పోలీస్‌స్టేషన్ రైటర్ ఏడుకొండలు కేసు నమోదు చేశారు. మృతునికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం అద్దంకి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

14 నుంచి బీచ్ కబడ్డీ పోటీలు

ప్రజాశక్తి-టంగుటూరు

మండలంలోని ఆలకూరపాడులో సంక్రాంతి పండుగ సందర్భంగా ఈ నెల 14, 15, 16, 17 తేదీలలో రాష్ట్రస్థాయి బీచ్ కబడ్డీ పోటీలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ పోటీలలో విజేతలకు మొదటి బహుమతిగా రూ.25 వేలు అందజేస్తామన్నారు. ప్రతిరోజూ సాయంత్రం మూడు గంటల నుంచి తొమ్మిది గంటల వరకు ఈ పోటీలు జరుగుతాయని పేర్కొన్నారు.

బైక్ అదుపుతప్పి ఇద్దరికి గాయాలు

ప్రజాశక్తి-గుడ్లూరు

బైక్ అదుపుతప్పి కాలువలో పడటంతో ఇద్దరు అధికారులకు గాయాలైన ఘటన గుడ్లూరు-దారకానిపాడు మధ్యలో గురువారం చోటుచేసుకుంది. జన్మభూమి సభలకు హాజరై తిరిగి వస్తూ ఉండగా మోటారుసైకిల్ అదుప్ణుతప్పి రోడ్డు పక్కన పంటకాలువలో పడిపోయింది. దీంతో ఆర్‌డబ్ల్యూఎస్ జెఇ రమేష్, ఇరిగేషన్ ఎఇ మనోహర్‌కు గాయాలయ్యాయి.

కోడిపందెం జూదరులు అరెస్టు

ప్రజాశక్తి-శింగరాయకొండ

పాతశింగరాయకొండ పంచాయతీలోని అయ్యప్ప నగర్ పొలాల్లో కోడి పందెం ఆడుతున్న శిబిరంపై గురువారం ఎస్‌ఐ సిహెచ్.హజరత్తయ్య ఆధ్వర్యంలో దాడి చేశారు. ఆరుగురిని అదుపులోకి తీసుకున్నారు. రూ.5210 స్వాధీనం చేసుకున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థుల శ్రమదానం

ప్రజాశక్తి-శింగరాయకొండ

పిఎన్‌సిఎ డిగ్రీ కళాశాల విద్యార్థులు ఎన్‌ఎస్‌ఎస్ క్యాంపులో భాగంగా గురువారం సోమరాజుపల్లిలో ర్యాలీ నిర్వహించారు. స్వచ్ఛభారత్‌లో భాగంగా కళాశాల విద్యార్థులు శ్రమదానం నిర్వహించి గ్రామస్తులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ ఎస్‌డి.సుభానీ పాల్గొన్నారు.

రేషన్ షాపులు తనిఖీ

ప్రజాశక్తి-మర్రిపూడి

మండలంలోని గుండ్లసముద్రం, మర్రిపూడి గ్రామాలలోని రేషన్ షాపులను ఫుడ్ కమిటీ సభ్యురాలు డాక్టర్ స్వర్ణగీత గురువారం తనిఖీ చేశారు. ఆమె వెంట ఎన్‌ఫోర్సుమెంట్ డిటిలు బ్రహ్మయ్య, లక్ష్మీనారాయణ, ఎఫ్‌ఐ కె.రాఘవేంద్ర భూపతి ఉన్నారు.

పరిహారంపై బాధితుల కన్నెర్ర

- పరిహారం ధరల ప్రకటించిన అధికారులు
- అసంతృప్తి వ్యక్తం చేసిన రైతులు



సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా చేస్తున్న రైతులు



భూసేకరణ అధికారులతో మాట్లాడుతున్న తహశీల్దార్

ప్రజాశక్తి-పొదిలి

నడికుడి-శ్రీకాళహస్తి రైల్వేలైన్‌లో భూములు కోల్పోతున్న రైతులకు ప్రభుత్వం అన్యాయం చేస్తోందని సిపిఎం పొదిలి ప్రాంతీయ కమిటీ కార్యదర్శి ఎం రమేష్‌బాబు విమర్శించారు. గురువారం స్థానిక రెవిన్యూ కార్యాలయంలో భూములు కోల్పోతున్న రైతులతో ఆ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. బాధితులకు 2013 భూసేకరణ చట్టం ప్రకారం మార్కెట్ ధరకు నాలుగు రెట్లు నష్ట పరిహారం ఇవ్వాల్సి ఉండగా నామమాత్రపు ధర ఇస్తున్నారన్నారు. మార్కెట్ ధర ఎంత ఉంది, చట్టప్రకారం ఎంత పరిహారం వస్తుందనే వివరాలు రైతులకు తెలుపకుండా దాటవేస్తోందన్నారు. ఈ ప్రక్రియను రైతులు బహిష్కరించాలన్నారు. సెటిల్ మెంట్ భూములతో సమానంగా అసైన్‌మెంట్, పశువుల బీడు, వాగు పోరంబోకు భూములకు పరిహారం చెల్లించాలన్నారు. రైల్వేలైన్‌కు ఇరువైపుల 25 సెంట్లు లోపు భూములు కోల్పోతున్న వారికి కూడా పరిహారం ఇవ్వాలన్నారు. ఎకరానికి రూ.30లక్షలు తగ్గకుండా పరిహారం చెల్లించిన తరవాత భూసేకరణ చేయాలన్నారు. భూముల్లో కోల్పోతున్న చెట్లు, పండ్ల తోటలు, సుబాబులు, బావులు, బోర్లకు పరిహారం ఇవ్వాలన్నారు. ఒక కుటుంబంలో మూడువంతులు భూములు కోల్పోయిన వారికి రైల్వేలో ఉద్యోగం ఇవ్వకుంటే రైల్వేపనులు అడ్డుకుంటామన్నారు. మండల పరిషత్ అధ్యక్షులు కోవెలకుంట్ల నరసింహారావు మాట్లాడుతూ కరువు కాటకాలతో ఇబ్బందులు పడుతున్న ఈ ప్రాంతంలో రైల్వేలైన్ భూములు కోల్పోతున్న రైతులకు తగినంత పరిహారం ఇవ్వాలని కోరారు. అనంతరం తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి కె నాగరాజు, ఏపి ఎంఆర్‌పిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుడిపాటి సాల్మన్ మాదిగ, ప్రజా హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి సాయిదత్ రాజుపాలెం, కంభాలపాడు, పొదిలి, పోతవరం, పెదారికట్ల, చినారికట్ల, మల్లవరం రైతులు వెంకట నారాయణ, ఏడుకొండలు, యు శంకర్, బి ఏసోబు, టి వెంకట రావు, షేక్ మస్తాన్ వలి, ఇమాంసా, గ్రామాల రైతులు పాల్గొన్నారు.

- బేసిక్ వ్యాల్యూతో ధర నిర్ణయం

మండలంలో రైల్వేలైన్‌లో భూములు కోల్పోతున్న రైతులకు అసైన్‌మెంట్ భూములకు చెందిన పరిహారం వివరాలు ఇలా ఉన్నాయి. పొదిలి రెవెన్యూ పరిధిలో అసైన్‌మెంట్ భూములు కోల్పోతున్న రైతులకు ఎకరాకు రూ.6.35 లక్షలు ఇవ్వనున్నారు. అదేవిధంగా మల్లవరంలోని రైతులకు రూ.3.05 లక్షలు కంభాలపాడు గ్రామ రెవెన్యూ పరిధిలో ఎకరాకు రూ.3.81 లక్షలు ఇవ్వనున్నట్లు కందుకూరు డివిజన్ భూసేకరణ బృందం కెఆర్‌సి తహశీల్దార్ శివకుమార్, సభ్యులు సయ్యద్ ముజఫర్ రెహమాన్, డిటి షేక్ నాయబ్ రసూల్‌లు 'ప్రజాశక్తి'కి వివరించారు.

బేసిక్ విలువ ప్రకారం నిర్ణయం : తహశీల్దార్

అసైన్మెంట్ భూములకు పరిహారం చెల్లింపును ఆయా గ్రామాలలో ప్రాథమిక విలువ ప్రకారం నిర్ణయించినట్లు తహశీల్దార్ పి విద్యాసాగరుడు తెలిపారు. పొదిలి రెవిన్యూ పరిధిలో ప్రభుత్వం బేసిక్ విలువ రూ.2.50లక్షలు నిర్ణయించింది. మల్లవరంలో రూ.1.50లక్షలు, కంభాలపాడులో రూ.1.80లక్షలు ఉన్నాయని వాటి ధర ప్రకారం రెట్టింపు చేసి ఈ నాలుగు నెలల కాలానికి వడ్డీతో కలిపి ఇవ్వాలని నిర్ణయించినట్లు తెలిపారు. రైతులు ఇష్టపడితేనే వారితో అంగీకార పత్రంపైసంతకాలు తీసుకుంటున్నామన్నారు. ఎవరితోనూ బలవంతంగా సంతకాలు తీసుకోవడంలేదని వివరించారు.

రైతుల అసంతృప్తి

రైల్వేలైన్ భూములకు అసైన్మెంట్ విలువలు తగ్గించి ఇవ్వడంపై ఆయా గ్రామాల రైతులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. మార్కెట్ ధర రూ.10లక్షలు ఉన్న పొలాలకు కూడా కేవలం రూ. 3.80లక్షలు ఇవ్వడం ఏమిటని కంభాలపాడు ప్రజలు ప్రశ్నిస్తున్నారు. పొదిలి పట్టణానికి చేరువలో ఉన్న మల్లవరంలో బేసిక్‌విలువ తగ్గడంపై ఆయా గ్రామాల రైతులుకూడా తీవ్ర నిరసన వ్యక్తం చేశారు.

నీరు లేకుండా మరుగుదొడ్లు వాడేదెట్టా సారూ!

- అదనంగా ట్యాంకర్ నీటికి హామీ
- అధికారుల ఆధ్వర్యంలో చెంబుకు శవయాత్ర



పొదిలిలో చంద్రన్న కానుకలు అందజేస్తున్న అధికారులు

ప్రజాశక్తి-పొదిలి

స్వచ్ఛభారత్ పేరుతో ప్రభుత్వం చేస్తున్న ప్రచారర్భాటాలు ఎలా ఉన్నా... వాస్తవం మరోలా ఉంది అనేదానికి పొదిలి మండలం మాదాలవారిపాలెం గ్రామంలో 'జన్మభూమి- మా ఊరు' కార్యక్రమానికి వెళ్లిన అధికారులకు వింత పరిస్థితి ఎదురైంది. మరుగుదొడ్లు నిర్మించినా నీళ్లు లేకపోవడంతో ఉపయోగించలేకపోతున్నామని స్థానికులు చెప్పడంతో అధికారులు అవాక్కయ్యారు.

మండలంలోని మాదాలవారిపాలెం, ఓబులక్కపల్లి గ్రామాలలో తహశీల్దార్ పి విద్యాసాగరుడు, ఎంపిడిఒ రత్నజ్యోతిల ఆధ్వర్యంలో గురువారం గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ.. మాదిరెడ్డిపాలెం గ్రామంలో ప్రభుత్వం నిర్మించిన మరుగుదొడ్లను ఉపయోగించి స్వచ్ఛభారత్‌ను పాటించాలని పదేపదే కోరారు. మరుగుదొడ్లు ఉపయోగించేవారు చేతులెత్తాలని ఇఒఆర్‌డి పదేపదే లౌడ్ స్పీకర్‌లో కోరారు. దీంతో స్థానికులు తమ గ్రామంలో నీరు సక్రమంగా లేకపోవడంతో మరుగుదొడ్లను వినియోగించలేక పోతున్నామని స్థానికులు తెలిపారు. వారినికి ఒకసారి వచ్చే ట్యాంకర్లతో నీరు సరిపోక ఆరు బయటకు వెళ్తున్నామని సభకు హజరైన మహిళలు కుండబద్ధలు కొట్టారు. దీంతో అధికారులు ఒక్కసారిగా అవాక్కయారు. దీంతో నాలిక కరుచుకున్న ఇఒఆర్‌డి ఏవి రంగనాయకులు మరోసారి కలగజేసుకొని ట్యాంకర్ల సంఖ్యను పెంచుతామని తెలిపారు. గోడౌన్‌లగా ఉపయోగించిన మరుగుదొడ్లను ఇకనుంచైనా వినియోగించుకోవాలన్నారు.

మండల ప్రత్యేక అధికారి రమేష్‌బాబు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో తహశీల్దార్ పి విద్యాసాగరుడు మాట్లాడుతూ ఈ సంక్రాంతి లోగా రైతులు తమ పాత పాస్ పుస్తకాలను మార్చుకుని కొత్తవి తీసుకోవాలన్నారు. మీ సేవా కేంద్రాలలో కొత్త పాస్ పుస్తకాలకు రూ.25లు చెల్లించి పొందవచ్చన్నారు. పండుగ తరువాత ఈ ధర పెరుగుతున్నందున రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కొత్తగా కుటుంబాలు ఏర్పడిన వారు మాత్రమే నూతన రేషన్ కార్డులకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. పాత కుటుంబాలలో విడిపోయి కార్డులు కావలసిన వారు మీ సేవా కేంద్రాల ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. విద్యుత్ ఏఇ ప్రసాద్ మాట్లాడుతూ 200ల అడుగుల లోపు వ్యవసాయ బోర్లు వేసుకున్న రైతులకు రూ.55వేలకు సోలార్ పంపు సెట్లు అమరుస్తున్నట్లు తెలిపారు. ఎస్‌సి, ఎస్‌టి, బిసిలకు కుల ధృవీకరణ పత్రం ఇస్తే వారికి ఉచిత విద్యుత్ అందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఓబులక్కపల్లి గ్రామసభను మార్కాపురం నియోజకవర్గ ప్రత్యేక అధికారి కొండయ్య సందర్శించి పరిశీలించారు. అనంతరం అంగన్‌వాడీలు ఏర్పాటు చేసిన గ్రామీణ వంటకాలను రుచి చూశారు. తదనంతరం పాఠశాల విద్యార్థులతో కలిసి మరుగుదొడ్ల వినియోగంపై చెంబు శవయాత్ర ర్యాలీలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో ఆయా గ్రామ సర్పంచ్‌లు దొరిశల లక్ష్మి కుమారి, వీరంరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, అధికారులు, గ్రామ నాయకులు, లబ్దిదారులు పాల్గొన్నారు.

అర్హులందరికీ పక్కా ఇళ్లు : కందుల

ఏడాది లోపే గృహ ప్రవేశాలు

ప్రజాశక్తి-మార్కాపురం

మున్సిపాలిటీలో అర్హులైన పేదలందరికీ పక్కా గృహాలు మంజూరు చేయించినట్లు టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి చెప్పారు. తొలి విడతలో 1020 గృహాలు, మలి విడతలో 3,600 గృహాలు మంజూరైనట్లు చెప్పారు. గురువారం మున్సిపాలిటీలోని 8, 9, 10, 11వ వార్డుల్లో జన్మభూమి-మాఊరు గ్రామ సభలు నిర్వహించారు. ఆయా వార్డు కౌన్సిలర్లు షేక్ బషీరున్నీషాబేగం, దొడ్డా పార్వతి, నిశనం నాగలక్ష్మిల అధ్యక్షతన జరిగాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ ఒక్కో గృహం రూ. 4.50లక్షల ఖర్చుతో అపార్ట్‌మెంటు మోడల్‌గా నిర్మిస్తున్నట్లు చెప్పారు. స్థల ఎంపిక జరిగిందని, ఈ ఏడాది ఆసాంతం లేదా 2019లో గృహ ప్రవేశాలు ఉంటాయన్నారు. వివిధ కార్పొరేషన్‌ల ద్వారా బలహీనవర్గాల వారికి నియోజకవర్గ వ్యాప్తంగా 3వేల మందికి సబ్సిడి రుణాలు ఇవ్వడం జరిగిందన్నారు.. కొత్తగా మంజూరైన రేషన్ కార్డులను, ఉపకార వేతనాలను మున్సిపల్ చైర్‌పర్సన్ వక్కలగడ్డ రాధిక మల్లికార్జున పంపిణీ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ షేక్ ఫజలుల్లా, ప్రత్యేక అధికారి లక్ష్మిసుధా, ఐసిడిఎస్ అర్బన్ సిడిపిఒ జి.లక్ష్మిదేవి, మున్సిపల్ డిఇ షేక్ సుభానీ, విఆర్‌ఓలు చింతగుంట్ల సుబ్బరామిరెడ్డి, దండా వెంకటరమణారెడ్డి, వి.రామకోటేశ్వరరావు, డి.గాలీబ్ తదితరులు పాల్గొన్నారు.



చంద్రన్న బీమా పత్రాన్ని అందజేస్తున్న కందుల

మరుగుదొడ్లకు బిల్లులు ఎన్నడో....!

ప్రజాశక్తి-తర్లుపాడు

మండలంలోని చెన్నారెడ్డిపల్లె గ్రామంలో జరుగుతున్న 'జన్మభూమి-మా ఊరు' గ్రామసభలో గ్రామానికి చెందిన ఎస్.యూసుఫ్ అనే వ్యక్తి 2014లో మరుగుదొడ్డిని నిర్మించుకున్నా నేటికీ బిల్లులు రాలేదని వాపోయారు. బిల్లుల మంజూరు కొరకు కలెక్టర్ నుండి కింది స్థాయి అధికారులందరికీ, 1100 టోల్‌ఫ్రీ నెంబర్‌కు సమాచారం ఇచ్చినా ఫలితం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సమస్యలు పరిష్కారం కాని గ్రామసభలెందుకని అధికారులను నిలదీశారు. సమస్యను త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేస్తానని అధికారులు హామీ ఇచ్చారు.



స్టడీ మెటీరియల్ అందజేస్తున్న డాక్టర్ దర్శి రామకృష్ణ

స్టడీ మెటీరియల్ పంపిణీ

ప్రజాశక్తి-తర్లుపాడు

మండలంలోని తుమ్మలచెరువు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని 60 మంది 10వ తరగతి విద్యార్థులకు పాఠశాల పూర్వపు విద్యార్థి రామకృష్ణమల్టీ స్పెషాలిటీ వైద్యశాల అధినేత డాక్టర్ దర్శి రామకృష్ణ ఆర్థిక సహకారంతో స్టడీ మెటీరియల్‌ను గురువారం అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిఎస్.మల్లికార్జున్‌రావు, పాఠశాల అభివృద్ధి కమిటి అధ్యక్షులు కెవి.రమణారెడ్డి, ఉపాధ్యాయులు డి.వెంకటేశ్వరరెడ్డి, డి.శ్రీనివాసులు, ఎంవి.రమణ, కె.కిరణ్‌కుమార్, కె.రాజయ్య, కె.రాంబాబు, సిహెచ్.రాజశేఖర్, పివి.సుజాత, జి.రాజగోపాల్, పి.అబ్దుల్లాఖాన్, బి.నాగమణి, అస్రఫున్నీషా, సిఆర్‌పి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



చీరలు పంపిణీ చేస్తున్న జడ్జి

చట్టాలపై మహిళలకు అవగాహన

ప్రజాశక్తి-పొదిలి

భర్తల నిరాధరణతో దూరం అయిన మహిళలు భరణం పొందేందుకు చట్టం అవకాశం కలిగిస్తుందని పొదిలి జూనియర్ సివిల్ జడ్జి ఎస్‌సి రాఘవేంద్ర అన్నారు. గురవారం స్థానిక రథం రోడ్డులోని ఎస్.ఎస్. శిక్షణా కేంద్రంలో ఏర్పాటు చేసిన న్యాయ విజ్ఞాన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. భరణం పొందే మహిళ న్యాయవాదిని నియమించుకోలేని పరిస్థితిలో ఉంటే కోర్టే వారికి న్యాయవాదిని నియమిస్తుందన్నారు. బాధిత మహిళ కోర్టును ఆశ్రయించే ముందు ఒక అర్జీని మండల న్యాయ సేవాసాధికారిత సంస్థకు అందచేయాలన్నారు. ప్రతివాదులకు నోటీసులు పంపి లోక్ అదాలత్‌లో ఇరువర్గాల సమక్షంలో సమస్య పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. అనంతరం శిక్షణ పొందుతున్న మహిళలకు ప్రభుత్వం అందజేసిన టీషర్టు, బ్యాగ్, ఐడి కార్డులను ఆయన అందజేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షురాలు ఆదిలక్ష్మి, ఉపాధ్యక్షులు ఎంవి రమణ కిషోర్, న్యాయవాదులు జెవి సుబ్బారావు, ఎస్‌ఎం బాషా, వి నాగరాజు, పెద్దయ్య, నాయబ్ రసూల్ నిర్వాహకులు పాల్గొన్నారు.

సమాచారం ఇవ్వలేదని ఆరోపణ

పొదిలిటౌన్: పొదిలి మేజర్ పంచాయతీ సర్పంచిగా ఉన్న తనకు 'జన్మభూమి-మాఊరు' కార్యక్రమానికి సంబంధించిన సమాచారం నేటికి ఇవ్వలేదని గంగవరపు దీప ఆరోపించారు. ఎంపిడిఒ, ప్రత్యేకాధికారిలను ఫోన్‌లో సంప్రదించినప్పటికీ సమాధానం చెప్పలేదన్నారు.

దళిత సందర్శకులపై హిందూత్వ దాడి హేయం

దళిత మహాసభ రాష్ట్ర అధ్యక్షులు జూలియన్

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

మహారాష్ట్ర కోర్‌గావ్ మహర్ అమరవీరుల స్థూపాన్ని సందర్శించేందుకు వెళ్లిన దళితులపై కాషాయి మూకల దాడి హేయమని దళిత మహాసభ రాష్ట్ర అధ్యక్షులు మాచవరపు జూలియన్ తెలిపారు. ఈనెల 1న దళితులు, అంబేద్కర్‌వాదులు కోరేగావ్ సందర్శనకు వెళ్లగా ఆర్‌ఎస్‌ఎస్ కార్యకర్తల రాళ్లదాడిలో తీవ్రంగా గాయపడిన రాహుల్ బాబాజీ ఫతంగలేకి నివాళిగా దళిత మహాసభ, దళిత హక్కుల పరిరక్షణ సమితి సంయుక్త ఆధ్వర్యంలో గురువారం ర్యాలీ జరిగింది. దళిత మహాసభ కార్యాలయం నుండి మొదలైన ర్యాలీ హెచ్‌సిఎం కళాశాల కూడలి వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహం మీదుగా కలెక్టరేట్ వద్ద ఉన్న కాంస్య విగ్రహం వరకు కొనసాగింది. ఈ సందర్భంగా మాచవరపు జూలియన్ మాట్లాడుతూ యుద్ధంలో అమరులైన 21 మంది మహర్‌ల జ్ఞాపకార్థం కోర్‌గావ్ వద్ద అమరవీరుల స్థూపాన్ని నిర్మించారన్నారు. దళిత హక్కుల పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షులు నీలం నాగేంద్రరావు మాట్లాడుతూ దళితుల పోరాటాలు, త్యాగాల చరిత్రను బ్రాహ్మణ చరిత్రకారులు వెలుగులోకి రాకుండా చేయబంతో అస్పృశ్యత వీరుల అరివీర భీకర పోరాటం భావితరాలకు తెలియకుండా పోయిందన్నారు. యుద్ధవీరుల స్ఫూర్తితో మహారాష్ట్ర దళితులు వీధులలోకి వచ్చి పోరాటం చేయటం అభినందనీయమన్నారు. రజక రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు పొటికలపూడి జయరాం మాట్లాడుతూ కోర్‌గావ్ స్థూపం దళితుల ఆత్మగౌరవ ప్రతిఘటనోద్యమానికి చిహ్నమన్నారు. కార్యక్రమంలో దళిత నాయకులు దారా అంజయ్య, దేవరపల్లి రమణయ్య, పిన్ని దేవప్రసాద్, ఏలూరి శ్రీను, కొండమూరి ప్రకాష్, రోజ్‌మేర్సి, గల్లా శాంతకుమారి, అక్కమ్మ, దొడ్డా శ్రీను, దుడ్డు విజయ సుందర్, బుజ్జి, సువర్ణలత పాల్గొన్నారు.



ర్యాలీలో పాల్గొన్న దళిత నాయకులు

23న స్కీమ్ వర్కర్ల సమ్మెను జయప్రదం చేయాలి

ప్రజాశక్తి-ఒంగోలుటౌన్

ఈనెల 23న జరగనున్న స్కీమ్ వర్కర్ల సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి చీకటి శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. సిఐటియు జిల్లా విస్తృత సమావేశం గురువారం ఎల్‌బిజి భవన్‌లో జరిగింది. సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్ మజుందర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో చీకటి శ్రీనివాసరావు మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక, ప్రజావ్యతిరేక విధానాలకు నిరసనగా నవంబర్‌లో ఢిల్లీలో మూడు రోజులు పాటు లక్షలాది మందితో మహాపడావ్ నిర్వహించామన్నారు. కేంద్ర ప్రభుత్వం దున్నపోతు మీద వర్షం పడిన చందంగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని విమర్శించారు. ప్రజావ్యతిరేక విధానాలను వేగంగా అమలు చేసేందుకు పూనుకుందన్నారు. ఇటీవల హైదరాబాద్‌లో జరిగిన పారిశ్రామికవేత్తల సదస్సులో పెట్టుబడిదారులకు అటంకంగా ఉన్న 87 నిబంధనలను చెత్త బుట్టలో వేశామని, 1200 చట్టాలను రద్దు చేశామని నిసిగ్గుగా ప్రకటించారని విమర్శించారు. ఐసిడిఎస్‌లో 300 జిల్లాలో టేక్ హోమ్ రేషన్‌కు బదులుగా నగదుబదిలీని అమలు చేయాలని, అంగన్‌వాడీ సెంటర్లలో వండిపెట్టే వేడి బోజనం స్థానంలో మిక్స్‌డ్ ప్యాకెట్ ఫుడ్ అమలు చేయాలని నిర్ణయించారన్నారు. ఆశావర్కర్లకు పారితోషకాలు కాకుండా వేతనాలు ఇవ్వాలని కోరుతున్న పట్టించుకోవడంలేదని విమర్శించారు. స్కీమ్ వర్కర్లందరిని కార్మికులుగా గుర్తించాలని, కనీసవేతనం రూ.18 వేలు ఇవ్వాలని, కనీస పింఛన్ రూ.3 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. 2018 బడ్జెట్‌లో స్కీమ్ పథకాలకు నిధులు పెంచాలని, సమాన పనికి సమానవేతనం ఇవ్వాలనే డిమాండ్స్ సాధన కోసం స్కీమ్ వర్కర్ల సమ్మె నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సమ్మెలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో సిఐటియు జిల్లా నాయకులు గంటెనపల్లి శ్రీనివాసులు, కాలం సుబ్బారావు, దామా శ్రీనివాసులు, వందనం, సిహెచ్ గంగయ్య, మహేష్, జివి రాగయ్య, ఇ.అన్నపూర్ణ, చిరంజీవి, ఆశా, మధ్యాహ్నభోజన సంఘాల నాయకులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న చీకటి శ్రీనివాసులు

నాలుగో రోజుకు ఉపవాస దీక్షలు


ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

పార్లమెంట్ సమావేశాలలో ఎస్‌సి వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టాలని కోరుతూ ఎంఆర్‌పిఎస్ నాయకులు ఒంగోలులో చేపట్టిన ఉపవాస దీక్షలు గురువారం నాల్గో రోజుకి చేరుకున్నాయి. దీక్షలను ప్రారంభించిన ఎంఆర్‌పిఎస్ జిల్లా అధికార ప్రతినిధి తొారటి ఆనంద్ మాదిగ మాట్లాడుతూ ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంట్ సమావేశాలలో ఎస్‌సి వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టాలని డిమాండ్ చేస్తూ మంద కృష్ణమాదిగ ఉపవాస దీక్ష చేపట్టారన్నారు. తెలంగాణ ప్రభుత్వం మంద కృష్ణ మాదిగను అకారణంగా అరెస్టు చేసి జైలుకి పంపటాన్ని తాము ఖండిస్తున్నామన్నారు. తెలంగాణ సాధన కోసం ఆమరణ దీక్ష చేసిన కెసిఆర్‌కి అండగా నిలబడి నిమ్మరసం ఇచ్చి ప్రాణాలు కాపాడిన కృష్ణమాదిగను అరెస్టు చేసి తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ నీచబుద్ధిని బయటపెట్టారన్నారు. ఆయనను బేషరతుగా విడుదల చేయాలన్నారు. ఆపై జరిగే పరిణామాలకు సిఎం కెసిఆర్ బాధ్యత వహించాల్సి ఉంటుందని ఆనంద్ హెచ్చరించారు. రెండు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు అఖిల పక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లి కేంద్రంపై ఒత్తిడి తేవాలని డిమాండ్ చేశారు. దీక్షలో పి.పురుషోత్తం, టి.ఇశ్రాయేలు, టి.కృపారావు, పి.శ్రీను, వర్మ, పి.వినోద్, జె.శ్రావణ్ కుమార్ పాల్గొన్నారు.

కెమెరాలు ఏర్పాటు చేయని వారికి నోటీసులు

ప్రజాశక్తి - ఒంగోలు క్రైం

ఎపి.పబ్లిక్ సెఫ్టీ యాక్ట్ 2013 ప్రకారం, జిల్లా ఎస్‌పి బి.సత్యఏసుబాబు ఉత్తర్వుల మేరకు సిసి కెమెరాలు ఏర్పాటు చేయని యాజమాన్యాలపై తాలూకా ఎస్ఐ డి.రాజారావు గురువారం నోటీసులు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒంగోలు తాలూకా పోలీస్‌స్టేషన్ పరిధిలోని వైన్స్‌షాపులు, హస్టళ్ల, పాఠశాలల యాజానామాన్యాలు సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. పార్కింగ్ ప్రదేశాలలో కూడా కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. నెలరోజుల పాటు సిసి టివి ఫుటేజ్ స్టోరేజ్ ఉండేలా చూసుకోవాలని పేర్కొన్నారు. లేకపోతే రూ.5 వేల నుండి రూ.10 వేల వరకు ఫైన్ కట్టాల్సి ఉంటుందన్నారు. తక్షణమే సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని కోరారు.



నోటీసులు అందజేస్తున్న పోలీసులు

రోడ్డు భద్రతా బిల్లును నిరసిస్తూ నేడు కలెక్టరేట్ వద్ద ధర్నా

ప్రజాశక్తి-ఒంగోలుటౌన్

రోడ్డు భద్రతా బిల్లును నిరసిస్తూ ఈనెల 5న జిల్లా కలెక్టరేట్, మండల కేంద్రాలలో జరిగే ధర్నాలను జయప్రదం చేయాలని ఆల్ ఇండియా రోడ్డు ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ (సిఐటియు) జిల్లా నాయకులు గంటెనపల్లి శ్రీనివాసులు, తంబి శ్రీనివాసులు, పి.రమణారెడ్డి ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. రోడ్డు భద్రతా బిల్లును ఈనెల 5న పార్లమెంట్ సమావేశాలలో ప్రభుత్వం ప్రవేశపెడుతుందన్నారు. బిల్లు ఆమోదం పొందితే దేశవ్యాప్తంగా రవాణా రంగ కార్మికులకు జీవనోపాధి కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. నష్టదాయకమైన బిల్లును వ్యతిరేకిస్తూ జరిగే ధర్నాలలో పాల్గొని జయప్రదం చేయాలన్నారు.

చేనేతల సమస్యలపై కేంద్ర మంత్రికి ఎంపీ వినతి

ప్రజాశక్తి - ఒంగోలు సబర్బన్

జిల్లాలో చేనేతలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని కేంద్ర టెక్స్‌టైల్స్, సమాచార, ప్రసారశాఖ మంత్రి స్మృతి ఇరానికి ఒంగోలు ఎంపీ వైవి సుబ్బారెడ్డి విజ్ఞప్తి చేశారు. ఢిల్లీలో ఆమెను గురువారం కలిసి చేనేతల సమస్యలు, ఎఫ్‌ఎం సిగ్నల్స్ గురించి చర్చించారు. జిల్లాలో రేడియో సిగ్నల్స్ మెరుగురపరచాలని కోరారు. జిల్లాలో 110 కిలోమీటర్లమేర ఉన్న తీర ప్రాంతంలో మృత్స్యకారులు రేడియో సమాచారం మీదనే ఆధారపడి ఉన్నారని తెలిపారు. విజయవాడ, హైదరాబాద్ స్టేషన్ల నుంచి ప్రసారాలు సక్రమంగా అందక వారు ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. స్మార్ట్ ఫోన్‌లలో ఎఫ్‌ఎం సిగ్నల్స్ కొద్దిమేర అందుతున్నప్పటికీ మీడియం వేవ్ సిగ్నల్స్ అందడం లేదన్నారు. జిల్లా అంతటా నాణ్యమైన సిగ్నల్స్ వచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరారు. జిల్లా కేంద్రమైన ఒంగోలులో ఎన్‌హెచ్‌డిసి ద్వారా చేనేతలకు సంబంధించి నూలుడిపో ఏర్పాటు చేయాలని కోరారు. 30 శాతం సబ్సిడీతో నూలు, పట్టు సరఫరా ఇవ్వాలన్నారు. చేనేత కార్మికులకు ఆరోగ్య బీమా కింద ఇఎస్ఐ కార్డులు ఇచ్చి ఉచిత వైద్యం అందించాలన్నారు. చేనేత పరిశ్రమ మీద జిఎస్‌టి లేకుండా చూడాలని, బ్యాంకు రుణాలు ఇప్పించాలని కోరారు. ఎంపీ విజ్ఞాపన పట్ల కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించారు.

బహుజన రాజ్యాధికారమే అంబేద్కర్ ఆశయం

ప్రజాశక్తి-ఒంగోలుటౌన్

అంబేద్కర్ ఆశయం చంద్రన్న సంక్షేమ పథకాలు కాదని, దళిత బహుజనుల రాజ్యాధికారమే ఆయన ఆశయం అనే విషయాన్ని జూపూడి ప్రభాకర్ తెలుసుకోవాలని దళిత సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు చప్పిడి వెంగళరావు ఒక ప్రకటనలో సూచన చేశారు. ఈనెల 26 నుండి ఏప్రిల్ 20 వరకు జూపూడి ప్రభాకర్ తలపెట్టిన దళితవాడల పర్యటన నినాదాన్ని అంబేద్కర్ ఆశయం – చంద్రన్న ఆచరణగా కాకుండా టిడిపి ఆశయం – చంద్రన్న ఆచరణగా మార్పుచేసుకోవాలన్నారు. కులాన్ని అడ్డంపెట్టుకొని ఎంగిలి పదవులకు ఆశపడి చంద్రన్న భజన చేస్తున్న ఏ ఒక్కరికి అంబేద్కర్ వాదాన్ని స్మరించే అర్హత లేదన్నారు. అంబేద్కర్ వాదాన్ని తాకట్టు పెట్టొద్దనిజూపూడిని కోరారు.

గామాల్లో పర్యటించిన విద్యార్థినులు

ప్రజాశక్తి - కొత్తపట్నం

తఈతముక్కల ఎస్‌విఆర్ అండ్ ఎస్‌ఆర్ మహిళా పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థినులు మోటుమాల పాదర్తి, ఆలూరు, గాజుపాలెంలో, రంగాయపాలెం, కారుంచి గ్రామల్లో గురువారం పర్యటించి ఒడిఎఫ్ సర్వేను తయారు చేశారు. సర్వే నివేదికను సాంకేతిక విద్యాశాఖ కమిషనర్‌కు పంపినట్లు కళాశాల ప్రిన్సిపల్ ఎ.సుశీల్‌కుమార్ ప్రియా తెలిపారు. విద్యార్థులతోపాటు కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

వాల్‌పోస్టర్ ఆవిష్కరణ


ప్రజాశక్తి-ఒంగోలుటౌన్

ఈనెల 31న జరిగే దళిత బహుజన రాజకీయ ఐక్యవేదిక జిల్లా సదస్సు వాల్‌పోస్టర్‌ను స్థానిక ఐఎల్‌పి జిల్లా కార్యాలయంలో ఐఎల్‌పి వ్యవస్థాపక అధ్యక్షులు డి.సుందరం గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డి.సుందరం మాట్లాడుతూ ఈ సదస్సు అంబేద్కర్ భవన్‌లో జరుగుతుందన్నారు. వాల్‌పోస్టర్ ఆవిష్కరణలో ఐఎల్‌పి నాయకులు ఎం.శ్రీనివాసరావు, సిహెచ్ నారాయణ, కె.వరప్రసాద్, బ్రహ్మాజి ఉన్నారు.

బ్రెయిలీ జయంతి వేడుకలు

ప్రజాశక్తి-ఒంగోలుటౌన్

భవిత, నాన్ భవిత కేంద్రాల ద్వారా దివ్యాంగుల పిల్లల కోసం అనేక కార్యక్రమాలు చేపడుతున్నామని సర్వశిక్షా అభియాన్ సహిత విద్య జిల్లా సమన్వయకర్త సుధామాధురి పేర్కొన్నారు. లూయీస్ బ్రెయిలి 200వ జయంతిని గద్దలగుంటలోని మున్సిపల్ ఎలిమెంటరీ స్కూల్ ఆవరణలోని భవిత కేంద్రంలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో సుధామాధురి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. సర్వశిక్షా అభియాన్ సహిత విద్య జిల్లా సహాయ సమన్వయకర్త ఆర్ జగన్నాథారావు మాట్లాడుతూ దివ్యాగుంలలో ప్రతిభకు కొదవలేదన్నారు. వారి సామర్థ్యాలు గుర్తించి వారిని ప్రోత్సహిస్తే ఎన్నో మంచి ఫలితాలు సాధిస్తారన్నారు. కార్యక్రమంలో ఫిజియోథెరపిస్ట్ పి.యువరాణి, సహిత విద్యాబోధకులు మాలిక్ మొహిద్దీన్, నాగేంద్రం, లక్ష్మీ పాల్గొన్నారు.



గొరంట్ల - 1	-	ఒక్కక్షణం
గొరంట్ల - 2	-	అమేజాన్
గొరంట్ల - 3	-	జుమాంజీ
గొరంట్ల - 4	-	ఇంటీరియర్
రత్నమహల్	-	ఒక్కక్షణం
గోపి	-	ఎంసిఎ
తులసీరాం	-	పాజెక్ట్ జడ్
సత్యం	-	హలో
జయరాం	-	గరుడవేగ
సాయిసరోజ్	-	టు కంట్రీస్



టమోట	10	మునక్కాయలు	120
వంకాయలు	20- 24	బంగాళాదుంప	16
దోసకాయలు	18	బీట్‌రూట్	30
బెండకాయలు	32	పొట్లకాయ	24
దొండకాయలు	15	పెద్దచిక్కుడు	38
కాకర	25 - 34	గోరుచిక్కుడు	24
బీరకాయలు	30	చామదుంప	34
క్యాబేజీ	20	క్యారెట్	48
బీన్స్	34	సొరకాయ	16
పచ్చిమిర్చి	22	అరటికాయ	6

రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

సంతనూతలపాడు : మండలలోని బొడ్డువారిపాలెంలో రూ.2 లక్షల నిధులతో మట్టిరోడ్డు ఏర్పాటు చేస్తున్నట్లు ఎంపిపి మాదాల అనిత తెలిపారు. గంగవరం నుంచి బొడ్డు వారిపాలెం వరకు మట్టిరోడ్డు నిర్మాణానికి ఆమె గురు వారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మట్టిరోడ్డు లేక స్థానికులు ఇబ్బందులు పడుతున్నారని టిడిపి నాయ కుడు పాతూరి రాంబాబు విజ్ఞప్తి మేరకు నిధులు మంజూరు చేశామన్నారు. అన్ని గ్రామాలలో మౌలిక సదు పాయాలు ఏర్పాటుకు కృషి చేస్తున్నట్లు వివరించారు. మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు ఆమె పేర్కొన్నారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు.

దుస్తులు పంపిణీ

నాగులుప్పలపాడు : ప్రభుత్వ పాఠశాలను ప్రోత్సహించడం అభినం దనీయమని మండలంలోని నిడమనూరు గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్ఎం దేవసేన పేర్కొన్నారు. స్థానిక పాఠశాల పూర్వ విద్యార్థి వెంకట కృష్ణారెడ్డి 30 మంది క్రీడా కారులకు దుస్తులు, 15 మందికి గురువారం లోయర్లు పంపిణీ చేశారు. అదే విధంగా రూ.27 వేల క్రీడా వస్తు వులను పాఠశాలకు అందజేశారు. కార్యక్రమంలో రిటైర్డ్ పీడీ మెగిలిచెర్ల సుబ్బారావు, ప్రస్తుత వ్యాయమ ఉపాధ్యాయులు జి.వెంకటరావు పాల్గొన్నారు.

జిపిఎస్ మోటార్లు ఉపయోగకరం

చీమకుర్తి : జిపిఎస్ సిస్టం మోటర్లు రైతులకు ఎంతో ఉపయోగకరమని విద్యుత్ డీఈ వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. రైతులు రావిపాటి సుబ్బారావు, గోగినేని వెంకటేశ్వర్లులకు ఇఇఎస్ఎల్ ఫైవ్‌స్టార్ మోటార్లను గురువారం ఉచితంగా బిగించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడారు.

అయ్యోర్లకు తప్పని అగచాట్లు...!

- ఐదేళ్లుగా నిలిచిన తగతి గదుల నిర్మాణాలు
- ఎంఆర్‌సి భవనం మార్పునకు ప్రతిపాదనలు
- భవనం మార్పు వద్దంటున్న ఉపాధ్యాయులు

ప్రజాశక్తి - నాగులుప్పలపాడు

ఐదేళ్ల క్రితం ప్రారంభమైన పాఠశాల తరగతి గదుల నిర్మాణం నేటికి పూర్తికాలేదు. ఆ గదులు పూర్తి కాకపోగా పాఠశాలకు మరో నాలుగు అదనపు తరగతి గదులు మంజూరయ్యాయి. వీటి కోసం ఎంఆర్‌సి భవనాన్ని పడగొట్టాలనే ప్రతిపాదన మండల కేంద్రం నాగులుప్పలపాడులో నడుస్తోంది. వివరాల్లోకెళ్తే...

మండల కేంద్రం నాగులుప్పలపాడులో ఒకే సముదాయంలో ఉన్నత, ప్రాథమిక, ఎంఆర్‌సి భవనాలు ఉన్నాయి. వాస్తవంగా ప్రాథమిక పాఠశాల భవనానికి చెందిన 1.2 ఎకరాల భూమిలో కొంత భాగంలో ఎంఆర్‌సి భవనాన్ని నిర్మించారు. ఆ సమయంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఊరికి దూరంగా మండల సముదాయం వెంబడి ఉండేది. అయితే అది గ్రామానికి దూరంగా ఉండడం, అక్కడ నుంచి విద్యార్థులు వచ్చే క్రమంలో ప్రమాదాలు జరగడం వంటి కారణాలతో అత్యవసరంగా ఈ ప్రాథమిక పాఠశాల ప్రాంగణంలోనికే ఉన్నత పాఠశాలను మార్చారు. ఇది జరిగి ఇంచుమించు పదేళ్లు గడిచిపోయాయి. ఇప్పుడు ఈ ఉన్నత పాఠశాలకు అదనపు తరగతి గదులు అవసరమయ్యాయి. దీంతో పాఠశాల సముదాయంలో ఉన్న ఎంఆర్‌సి భవనాన్ని ఖాళీ చేయించి ఆ భవనాన్ని కూల్చి నూతన భవనాలు కట్టాలనే ప్రతిపాదన ఉంది. ఇక ఎంఆర్‌సికి మండల సముదాయంలోనికి మరో పాత భవనానికి మార్చాలని రాజకీయ నాయకులు



ఎంఆర్‌సి భవనం

ప్రతిపాదిస్తున్నారు. ఇప్పటికే నిర్మాణంలో ఉన్న తరగతి గదులను పూర్తి చేస్తే ఏ సమస్య ఉండదు. వాటిపైన మరో రెండు గదులు ఏర్పాటు చేస్తే ఉన్నత పాఠశాల అవసరాలకు సరిపోతాయని ఉపాధ్యాయులు పేర్కొంటున్నారు.

ఆ రెండు గదుల నిర్మాణం పూర్తయ్యేది ఎప్పుడో

స్థానిక అవసరాల దృష్ట్యా 2011-12లో ఒక్కో తరగతి గదికి రూ.5.3 లక్షలతో రెండు తరగతి గదుల నిర్మాణాలు ప్రారంభించారు. నిర్మాణాన్ని ప్రారంభించినప్పుడు అప్పటి సర్పంచి మృతిచెందడంతో పనులు మధ్యలోనే నిలిచిపోయాయి. నాటి సర్పంచికి అన్ని తామై ముందుకు నడిపించిన నేతలు అప్పటి నుంచి కాడి కిందేశారు. చేపట్టిన పనులకు ఇప్పటికే రూ.3 లక్షలు చొప్పున నిధులు డ్రా చేశారు. నిబంధనల ప్రకారం ఇంజినీరింగ్ అధికారులు జరిగిన పనులను అంచనా వేసి ఎంత మేరకు నిధులు విడుదల చేయాలో సూచిస్తారు. అయితే ఇక్కడ అలా జరగలేదు. పనులు జరుగుతున్నాయి కథా... అన్న ధీమాతో ఒకింత ఎక్కువ మొత్తంలో నిధులు డ్రా చేశారు. వాటి నిర్మాణాలు మధ్యలోనే నిలిచిపోయాయి. నిధులు డ్రా అయినప్పటికీ పనులు పూర్తికాలేదు. దీంతో డ్రాయింగ్ అధికారిగా ఉన్న హెచ్ఎంకు శరాఘాతంగా మారింది. మరో ఆరు మాసాల్లో ఆయన రిటైర్ కానున్న నేపథ్యంలో ఈ భవనాల పరిస్థితి ఏమిటన్నదే ప్రశ్నార్థకంగా మారింది.

అదనపు తరగతి గదులకు నిధుల మంజూరు

నాగులుప్పలపాడులో పాఠశాల అవసరాల దృష్ట్యా ఎస్ఎస్ఎ ద్వారా మరో నాలుగు గదులకు నిధులు మంజూరయ్యాయి. ఎంఆర్‌సి భవనం పడగొడితే ఆ స్థలంలో ఆ గదులు నిర్మించాలనే ప్రతిపాదన ఉంది. ఉపాధ్యాయులు మాత్రం ఉన్న గదులు పూర్తి చేసి దానిపై మరో రెండు గదులు నిర్మిస్తే పాఠశాల అవసరాలు తీరతాయని పేర్కొంటున్నారు. దీని కోసం ఎంఆర్‌సిని కూల్చాల్సిన అవసరం లేదని చెప్తున్నారు.

మరో నెలలో పనులు ప్రారంభం

" పూర్తయిన నిర్మాణాలకు ఇప్పటి వరకు రూ.3 లక్షలు నిధులు డ్రా అయ్యాయి. మిగిలిన పనులకు నిధులు రావాల్సి ఉంది. పనులు చేస్తే నిధులు ఇస్తాం. నాటి సర్పంచి అమ్మన్న మృతిచెందడంతో సమస్య తలెత్తింది. ప్రస్తుత సర్పంచి ఈ పనులు పూర్తిచేయడానికి అంగీకరించారు. ఈ మేరకు ఎస్ఇకి లేఖ సమర్పించాం. మరో నెలలో పనులు ప్రారంభించి పూర్తి చేస్తాం. ఇక ఎంఆర్‌సి భవనం మార్పు అనేది ప్రతిపాదన మాత్రమే సాంకేతికంగా పలు ఇబ్బందులున్నాయి. ఇప్పుడే దాని గురించి ఆలోచించాల్సిన అవసరం లేదు."

జి.శేషయ్య, ఎంఇఒ, నాటి హెచ్ఎం

కొనసాగిన జన్మభూమి-మా ఊరు

ప్రజాశక్తి - నాగులుప్పలపాడు

ప్రభుత్వ ప్రవేశపెట్టిన సంక్షేమపథకాలు ప్రతి ఒక్కరికీ అందేవిధంగా కృషి చేయాలని ఎమ్మెల్సీ కరణం బలరాం కృష్ణమూర్తి పేర్కొన్నారు. గురువారం నాగులుప్పపాడు మండలంలో జరిగిన జన్మభూమి కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మండలంలోని 15 వేల మంది రైతులకు రూ.63 కోట్ల రుణమాఫీ జరిగిందన్నారు. అనంతరం సంతనూతలపాడు ఇన్‌చార్జి బిఎస్ విజయకుమార్ మాట్లాడుతూ మండలంలో రూ.27 కోట్లతో రోడ్డు అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. పోగాకు ఉత్పత్తి సమైక్య రాష్ట్ర అధ్యక్షులు వెంకటశేషయ్య మాట్లాడారు. నాగులుప్పలపాడు సమస్యలు కోకోల్లులుగా ఉన్నాయని పేర్కొన్నారు. అనంతరం ఒబన్నపాలెంలో జరిగిన జన్మభూమి మాఊరి సభను గ్రామస్తులు రెండు గంటలపాటు నిలిపేశారు. కార్యక్రమంలో తహశీల్దార్ జి.సుజాత, ఓబన్నపాలెం సర్పంచి వి. శ్రీవాసరావు, ఎంపిడిఒ కవితా చౌదరి, మండల ప్రత్యేకాధికారి లక్ష్మీదుర్గ, నియోజకవర్గ ప్రత్యేకాధికారి హౌసింగ్ పీడీ శ్రీనివాసరావు, ఎంపిపి వీరయ్య చౌదరి, ఎంపిటిసి జి.వరమ్మ, ఇఒఆర్‌డి సుబ్బారావు, ఎంఇఒ శేషయ్య వివిధ శాఖాల అధికారులు పాల్గొన్నారు.

పింఛన్లు ఆపొద్దని సూచన : జన్మభూమి అనంతరం ఎమ్మెల్సీ కరణం బలరాం కృష్ణమూర్తి టిడిపి నియోజకవర్గం ఇన్‌చార్జి బిఎన్ విజయ్‌కుమార్‌లు ఎంపిడిఒ కవితా చౌదరిని పింఛన్ల మంజూరుపై వివరాలు అడిగారు. రాజకీయాలకు అతీతంగా అర్హులందరికీ పింఛన్లు అందేలా చూడాలన్నారు. ఏ నేత ఒత్తిళ్లకు తలొగ్గాల్సిన అవసరం లేదని అన్నట్లు సమాచారం.

సంతనూతలపాడు : మండలంలోని రుద్రవరం, ఎండ్లూరు గ్రామాల్లో గురువారం జన్మభూమి కార్యక్రమం జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న టిడిపి సంతనూతలపాడు నియోజకవర్గం ఇన్‌చార్జి బిఎన్ విజయకుమార్ చంద్రన్న కానుకలు అందజేశారు. సర్పంచి కూకట్ల విజయలక్ష్మి కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. ఎండ్లూరులో జరిగిన జన్మభూమి కార్యక్రమానికి ఆక్కడి సర్పంచి బొమ్మినేని సుబ్బారావు అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో జడ్‌పిటిసి సభ్యులు తన్నీరు శ్రీనివాసరావు, ఎంపిపి మాదాల అనిత, స్థానిక నాయకులు, తహశీల్దారు నీలకంఠేశ్వరరావు, మండల అధికారులు పాల్గొన్నారు.

చీమకుర్తి : మండలంలోని బండ్లమూడిలో గురువారం జరిగిన జన్మభూమి - మా ఊరు కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి సుబ్బారావు పాల్గొన్నారు. విద్యార్థులు చేపట్టిన ర్యాలీలో ఆయన పాల్గొన్నారు. అనంతరం బండ్లమూడిలో జరిగిన జన్మభూమి కార్యక్రమంలో ఎంపిడిఒ కుసుమకుమారి, ఎంఇఒ తిరుపతికిషోర్‌బాబు, మండల వ్యవసాయాధికారి గోపిచంద్, సర్పంచి వై.శేషిరెడ్డి, కార్యదర్శి వెంకటేశ్వర్లు, పశువైద్యాధికారి ప్రశాంతి, ఎఇ కృష్ణమోహనరావు పాల్గొన్నారు.


సాల్స్‌ను పరిశీలిస్తున్న ఎమ్మెల్సీ కరణం బలరాం

మద్దిపాడు : మండలంలోని అన్నంగి, గార్లపాడు గ్రామాల్లో గురువారం జన్మభూమి - మాఊరు క్రార్యక్రమాన్ని నిర్వహించారు. గార్లపాడులో జరిగిన కార్యక్రమంలో ఎస్ఎన్‌పాడు ఇన్‌చార్జి బిఎన్ విజయ్‌కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. చంద్రన్న కానులకు అందజేశారు. కార్యక్రమంలో తహశీల్దార్ లక్ష్మీనారాయణ, జెడ్‌పిటిసి ఎం.చిన్నవీరంజమ్మ, అన్నంగి గ్రామంలో ఎంపిడిఒ సిహెచ్ కృష్ణ సర్వేయర్ నాలం వెంకటేశ్వర్లు, ఆర్ఐ సుజాత పాల్గొన్నారు.

సామాజిక పరిశుభ్రత అవసరం

కొత్తపట్నం : వ్యక్తిగత పరిశుభ్రతతోపాటు సామాజిక పరిశుభ్రతకు కూడా తగు ప్రాధాన్యత ఇవ్వాలని సీనియర్ సర్వేల్యాండ్ సెటిలిమెంట్ కమిషనర్ సిహెచ్ విజయమోహన్ అన్నారు. పాదర్తి గ్రామంలో గురువారం నిర్వహించిన ఐదో విడుత జన్మభూమి - మాఊరి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇఒఆర్‌డి పి.అజిత మాట్లాడారు. రంగాయపాలెం గ్రామంలో జరిగిన జన్మభూమి సభలో మెప్మా పీడీ అన్నపూర్ణ పాల్గొని ప్రసంగించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి ఫిషరిస్ ఏడీ చంద్రశేఖర్, ఆర్‌డబ్ల్యూఎస్ ఇఈ కాలేషా, పిఆర్ ఎఇ కె.శివరామకృష్ణ పశువైద్యాధికారి పాల్గొన్నారు.

దరఖాస్తులకు ఆహ్వానం

ఒంగోలు క్రైం : ఎపి స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ నిర్వహిస్తున్న ట్రైనర్స్ ఆఫ్ ట్రైనింగ్ వ్యవస్థాపకాభివృద్ధి శిక్షణ పొందడానికి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామని జిల్లా మేనేజర్ షేక్.మీరావలి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి కలిగిన వారు ఈ నెల 25లోగా తమ వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలని తెలిపారు.

నష్టాల ఊబిలో పొగాకు రైతులు

వారిని ఆదుకోవాలని
కేంద్ర మంత్రికి ఎంపీ సుబ్బారెడ్డి వినతి

ఒంగోలు సబర్బన్ : జిల్లాలోని పొగాకు రైతులు ప్రతి ఏడాదీ నష్టపోతున్నారని, ఆదుకోవాలని ఒంగోలు ఎంపీ వైవి సుబ్బారెడ్డి గురువారం కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి సురేష్ ప్రభుకు విన్నవించారు. సుబ్బారెడ్డి గురువారం ఢిల్లీలో సురేష్ ప్రభును కలిసి పలు విషయాలు ఆయన దృష్టికి తీసుకు వెళ్లారు. పొగాకు పంట సాగుచేస్తున్న రైతులు ప్రతి ఏడాదీ నష్టాల ఊబిలో కూరుకుపోతున్నారని వివరించారు. పొగాకు పంటను స్వచ్ఛందంగా సాగుచేయని రైతులకు కనీసం రూ.10 లక్షలు నష్టపరిహారం ఇచ్చేలా ఆదేశాలు జారీ చేయాలన్నారు. ఈపాటికే అప్పులో ఊబిలో కూరుకొని పలువురు రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని వివరించారు. పొగాకు ఆలస్యంగా కొనడం వల్ల రైతులకు సుమారు రూ.300 కోట్లు నష్టం వాటిల్లిందన్నారు.

ఇప్పటికైనా ఆరుతడిపంటలు వేసుకోవడానికి రైతులకు ప్రోత్సాహకాలు ఇచ్చి ఆదుకోవాలని కోరారు. బ్యార్ క్యూరింగ్‌కు అవస రమయ్యే వెంచూరి పొయ్యి, గ్రేడింగ్‌కు టార్పాలిన్ పట్టలు, తెగుళ్ల నివారణకు లింగాకార్షణ బుట్టలు, జిగు రు అట్టలను, నీటి సరఫరాకు సంబంధించి పివిసి పైపు లు లాంటి వాటిని 25 నుంచి 50 శాతం రాయితీతో గతంలో ఇచ్చేవారని గుర్తు చేశారు. ఇప్పుడు వాటిని నిలి పివేయడం బాధకరమన్నారు. తక్షణమే వాటిని రాయి తీపై ఇప్పించాలని కోరారు. ఈ సమస్యలపై మంత్రి సానుకూలంగా స్పందించినట్లు ఎంపీ పేర్కొన్నారు.

ఆటో డ్రైవర్లకు అవగాహన

ఒంగోలు క్రైం : ప్రతి ఆటో డ్రైవరూ లైసెన్స్, వాహనానికి సంబంధించిన అన్ని పత్రాలను విధిగా ఉంచుకోవాలని ట్రాఫిక్ డిఎస్‌పి కె.వేణుగోపాల్ తెలిపారు. స్థానిక రైల్వేస్టేషన్ దగ్గరలోని పోలీస్ ఔట్‌పోస్టు వద్ద ఆటో డ్రైవర్లకు గురువారం అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడపొద్దని, నిబం ధలను అతిక్రమిస్తే జైలుకు వెళ్లాల్సి వస్తుందని అన్నారు. నిబం ధనలు ఉల్లంఘిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటా మని అన్నారు. కార్యక్రమంలో ఎస్ఐలు, ఎఎస్ఐలు, పాల్గొన్నారు.

విద్యుత్ ఒసి క్యాలెండర్ ఆవిష్కరణ

ఒంగోలుటౌన్ : విద్యుత్ ఒ.సి ఉద్యోగుల సంక్షేమ సంఘం నూతన సంవత్సరం డైరీ, క్యాలెండర్, టేబుల్ క్యాలెండర్‌ను జిల్లా విద్యుత్ శాఖ ఎస్ఇ ఎన్‌విఎస్ సుబ్బరాజు గురువారం ఎస్ఇ కార్యాలయంలో ఆవిష్కరించారు. సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు జి.వినయ్‌కుమారరెడ్డి, జిల్లా కార్యదర్శి టివిఎస్ శర్మ, అద్దంకి డివిజన్ అధ్యక్షులు ఎస్‌కె.హజీజ్, జి.సురేష్, ఎం.సుధాకర్, మార్కాపురం డివిజన్ అధ్యక్షులు రమేష్ ఉన్నారు.

'సమస్యల పరిష్కారానికే జన్మభూమి'


నూతలపాడులో చంద్రన్న కానుకలు పంపిణీ చేస్తున్న దృశ్యం

పర్చూరు : పేదలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు ప్రభుత్వం అమలుచేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపిడిఒ బి ప్రమీలాదేవి కోరారు. మండలంలోని నూతలపాడులో జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో భాగంగా గురువారం గ్రామసభ నిర్వహించారు. అంగన్‌వాడీ కార్యకర్తలు తక్కువ ఖర్చుతో తయారు చేసిన అధికపోషకాలు కలిగిన వంటలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. గ్రామానికి చెందిన 215 మందిని విద్యార్థులకు ఉపకారవేతనాలను, పేదలకు రేషన్‌కార్డులను, చంద్రకానుకను పంపిణీ చేశారు. అనంతరం చింతగుంటపాలెంలో జన్మభూమి సభ నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు సుమలత వి బ్రహ్మాచారి, అధికారులు ఎపిఎం రామకృష్ణ, ఉద్యానశాఖ ఎఒ శ్రీలక్ష్మి పాల్గొన్నారు.

యద్దనపూడి : చంద్రన బీమా పాలసీ ఉన్న తల్లితండ్రులు పిల్లలకు దాని ద్వారా లభించే ఉపకార వేతనాలు వల్ల కొంత ఆర్థిక స్వాలంబన దొరుకుతుందని మండల విధ్యాశాఖాధికారి పుల్లెల. సుబ్రమణేశ్వరరావు అన్నారు. మండలంలోని యనమదల గ్రామ కళ్యాణ మండపంలో గురువారం జన్మభూమి - మాఊరు కార్యక్రమం గ్రామ ఉపసర్పంచి డాక్టరు మక్కెన. రాంబాబు అధ్యక్షతన నిర్వహించారు. జెడ్‌పిటిసి సభ్యురాలు ఇంటూరి సౌజన్య మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతి ఒక్కరి అభివృద్ధి కోసం కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలొ చింతపల్లిపాడు హిందు స్మశాన వాటిక అభివృద్ధికి నాలుగు లక్షలు విరాళం ఇచ్చిన జంపని లక్ష్మీనారాయణ దంపతులకు సన్మానం చేశారు. కార్యక్రమంలో ఎంపిపి వేల్పుల దేవమ్మ, వైస్ ఎంపిపి జంపాని రాధాకృష్ణమూర్తి, తహశీల్దారు శ్రీనివాసరావు, ఎండిఒ రాంబాబు, హౌసింగ్ డిఇ జి.శేషుబాబు, ఎఇ సుబ్రమణ్యాం, ఎఒ సుమతి, సిడిపిఒ విజయలక్ష్మి, అంగన్‌వాడి సూపర్ వైజర్ ప్రమీల, మండల వైధ్యాధికారి డాక్టరు స్వాతి, పశువైధ్యాధికారి కరిముల్ల, జన్మభూమి కమిటి సభ్యులు సీతయ్య, మురళి, గ్రామీణ నీటి సరఫరా శాఖ వర్కుంగ్ ఇన్‌స్పెక్టర్ సోమయ్య, పంచాయతీ కార్యదర్శి బాబురావు తదితరులు పాల్గొన్నారు.

కారంచేడు : మండలంలోని ప్రజలందరూ ప్రభుత్వ ప్రవేశపెట్టిన సంక్షేమపథకాలను సద్వినియోగం చేసుకొవాలని ఆర్‌సిఎం ప్రధానోపాధ్యాయురాలు విజయమ్మ తెలిపారు. స్థానిక మండలంలో గురువారం ఐదవవిడత జన్మభూమి-మాఊరు కార్యక్రమం నిర్వహించారు. స్థానిక ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు గ్రామంలోని ప్రదాన వీధుల్లో జైజన్మభూమి అంటూ నినాదాలు చేస్తూ కృష్ణకాలువ సెంటర్ వరకు ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు.కార్యక్రమంలో విద్యార్థులచే ఆమె జన్మభూమి ప్రతిజ్ఞ చేయించారు.. అలాగే చంద్రన్న భీమా పథకంలోని ప్రత్యేకతలను గ్రామస్తులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీమతి ఉషారాణి, తారాజ్యోతి, కుమారి, మల్లేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు..

వేటపాలెం : మహిళల అభివృద్ధికి ప్రభుత్వం పెద్ద ఎత్తున కృషి చేస్తుందని డిఆర్‌డిఎ పిడి మురళీ అన్నారు. వేటపాలెం మండలంలోని పందిళ్లపల్లి గ్రామంలో గురువారం జన్మభూమి మాఊరు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం ప్రవేశపెడుతున్న అనేక రకాల సంక్షేమ పథకాలను అర్హులకు అందించేందుకు యావత్తు అధికార యంత్రాంగం చిత్తశుద్ధితో కృషి చేస్తున్నదన్నారు. 25 రేషన్‌కార్డులు, 218స్కాలర్‌షిప్‌లు, రూ.19.60లక్షలును 111గ్రూపులకు వడ్డీ లేని రుణాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రత్యేకాధికారి ఎడి రంగనాధబాబు, ఎంపిపి బండ్ల తిరుమలదేవి, తహశీల్ధారు లింగమహేశ్వరరావు,తదితరులుపాల్గొన్నారు.

ఇంకొల్లు : ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని మండల ప్రత్యేకాధికారి షేక్ అబ్దుల్ సత్తార్ పేర్కొన్నారు. మండలంలోని గంగవరం గ్రామంలో గురువారం జరిగిన జన్మభూమి గ్రామసభలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. గ్రామసభకు ఆడె విజయకుమారి అధ్యక్షత వహించారు. తొలుత విద్యార్థుల ప్రార్ధనా గీతాలను ఆలపించారు. పశువైద్యులు లేక పశు పోషకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో తహశీల్ధారు సిహెచ్ లక్ష్మీకుమారి, ఇన్‌ఛార్జీ ఎంపిడిఒ కె స్వరూపారాణి, ఎంఇఒ కెజె జయరాజు, జడ్‌పిటిసి సభ్యులు గుంజి వెంకట్రావు, ఎపిఎం ఎం శ్రీనివాసరావు, ఎపిఒ మహాలక్ష్మీ, ఎఒ వి కిరణ్‌కుమార్ పాల్గొన్నారు.

పర్చూరు : ఈపాస్ పుస్తకాలు మీసేవా కేంద్రాల ద్వారా తీసుకోవచ్చని రెవెన్యూ కార్యాలయం చుట్టూ తిరగవలసిన పనిలేదని తహశీల్దారు బిట్రా శ్రీనివాసరావు తెలిపారు. జన్మభూమి కార్యక్రమం మండలంలోని నాగులపాలెంలో సర్పంచ్ కొల్లా గంగాభవాని అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. భూములు వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు చేసి ఆధార్ సెల్‌నెంబర్ అనుసంధానం చేసినందున మీ సేవా కేంద్రాల ద్వారా తీసుకోవచ్చని ఇందుకోసం రూ.25లు ఫీజు చెల్లిస్తే సరిపోతుందన్నారు. అనంతరం రేషన్‌కార్డులు, చంద్రన్న సంక్రాంతి కానుకలను సర్పంచ్ గంగాభవాని, తహశీల్ధారు శ్రీనివాసరావు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఎ శివన్నారాయణ,తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలకు అమెరికా నివాసి అర్థిక సాయం


మాట్లాడుతున్న ప్రధానోపాధ్యాయురాలు రమణ

ప్రజాశక్తి-చీరాల రూరల్

స్థానిక ఆదినారాయణపురంలోని ఎఆర్ ఉన్నత పాఠశాలకుప్రధానో పాధ్యాయులు వి.రమణ పేస్‌బుక్ నేస్తం అమెరికా నివాసి గోరంట్ల వాసుబాబు డిజిటల్ తరగతుల నిర్వహణలో భాగంగా అవసరమైన ప్రొజెక్టర్, కంప్యూటర్, రూ.50వేలు నగదు ఆర్థిక సాయం అందచేశారు. గురువారం ఈ కార్యక్రమానికి పర్చూరు ఉపవిద్యాశాఖాధికారి ఎం సుజాత ముఖ్యఅతిధిగా పాల్గొని తరగతి గదిని ప్రారంభించారు. అనంతరం దాత గోరంట్ల వాసుబాబు కుటుంబీకులు, వీరన్నపాలెం మాజీ కరస్పాండెంట్ గోరంట్ల శేషగిరిరావు ప్రొజెక్టర్ స్విచ్ ఆన్‌చేసి డిజిటల్ తరగతులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు వి రమణ మాట్లాడుతూ త్వరలో కంప్యూటర్ శిక్షణా తరగతుల నిర్వహణకు తగు ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. అనంతరం ఉపవిద్యాశాఖాధికారి ఎం సుజాత మాట్లాడుతూ డిజిటల్ పరికరాలను సక్రమంగా వినియోగించాలని, ఉపాధ్యాయులు వాటికి తగిన విధంగా అప్‌డేట్ అవ్వాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో విశ్రాంత ప్రిన్సిపల్ బత్తుల బ్రహ్మారెడ్డి, రత్నకుమారి, శ్రీనివాసరావు, రాజశేఖర్, వీరాంజనేయులు, దేవేంద్రనాదం, డిజికె కాలనీ ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు

జన్మభూమి పేరుతో ప్రజాధనం దుర్వినియోగం

వైసిపి నాయకులు చిమటా సాంబు


మాట్లాడుతున్న చిమటా సాంబు

ప్రజాశక్తి-చీరాల

జన్మభూమి కమిటిల పేరుతో ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారని వైసిపి నాయకులు చిమటా సాంబు అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమాల వలన ప్రజలకు ఒరిగింది ఏమి లేదని, గతంలో పెట్టుకున్న అర్జీలే లక్షల్లో పేరుకుపోయి ఉన్నాయని, వాటిని పరిష్క రించకుండా మరల జన్మభూమి కార్యక్రమాల్లో ప్రజల నుండి అర్జీలు తీసుకోవడం ఎవరిని మభ్య పెట్టాడానికి అని ఆయన ఆరోపించారు. నిరుపేదలు రేషన్‌కార్డులు, పింఛన్లుకు నమోదు చేసుకున్న ఇప్పటికీ రాని పరిస్థితి గ్రామాల్లో ఉందన్నారు. కావున ఇప్పటికైనా సమస్యలను పరిష్కరించే కార్యక్రమాలను చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు బొనిగల జైసన్‌బాబు, డి బాబూరావు, సుభాని, ప్రసాద్‌రెడ్డి, కర్ణా శ్రీనివాసరావు, అమృతరావు, సలాం పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ అధ్వర్యంలో అన్నదానం



కార్యక్రమంలో పాల్గొన్న క్లబ్ సభ్యులు

ప్రజాశక్తి-చీరాల రూరల్

లయన్స్‌క్లబ్ ఆఫ్ చీరాల వారి ఆధ్వర్యంలో గురువారం లయన్స్‌క్లబ్ వ్యవస్థాపకుడు మెల్విన్ జాన్స్, ప్రస్తుత ఇంటర్నేషనల్ అధ్యక్షుడు నరేష్‌అగర్వాల్ జన్మదినాన్ని పురస్కరించుకొని స్థానిక చైతన్య మనోవికాస కేంద్రంలో క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు రాఘవేంద్ర, రాజేశ్వరరావులు అన్నధాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో వెంకట సుబ్బారావు, భరత్‌కుమార్, చైతన్య మనోవికాస సెంటర్ డైరెక్టర్ వెంకన్నబాబు, ప్రిన్సిపల్ మాధురి పాల్గొన్నారు.

ఎస్ఎస్‌సి మోడల్ పేపర్లు అందజేత


విద్యార్థులకు మోడల్ పేపర్లు ఇస్తున్న యుటిఎఫ్

ప్రజాశక్తి-చీరాల రూరల్

యుటిఎఫ్ సీనియర్ నాయకులు గవిని నాగేశ్వరరావు వారి తండ్రి గవిని వీరాస్వామి జ్ఞాపకార్థం గురువారం యుటిఎఫ్ వారు ఎస్ఎస్‌సి మోడల్ టెస్ట్ పేపర్లను విఠల్‌నగర్‌లోని ఎస్ఎ ఆర్ఆర్ఎం ఎయిడెడ్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు ఉచితంగా అంద చేశారు. ఈసందర్భంగా గవిని నాగేశ్వరరావు మాట్లాడుతూ 1984నుండి విషయ నిపుణులచే ఈ టెస్ట్ పేపర్లను రూపొంది స్తున్నారని, వీటి నుండి 80శాతం ప్రశ్నలు రావడం జరుగుతుందని, దీనిని విద్యార్థులందరు వినియోగించుకోవాలని తెలిపారు. ప్రధానోపాధ్యాయులు కె వీరాంజనేయులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం దాతలచేత ఈ పుస్తకాల వితరణ చేయిస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో యుటిఎఫ్ పట్టణ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పి సురేష్, ఎస్‌కె జానీభాషా, యుటిఎఫ్ కుటుంబ సంక్షేమ పథక జిల్లా సహాయకార్యదర్శి కుర్రా శ్రీనివాసరావు, పట్టణ అధ్యక్షులు బి పిచ్చయ్య, పాఠశాల ఉపాధ్యాయులు టి నాగేశ్వరరావు, అనూష, శ్రీనివాసరావు, సుధారాణి పాల్గొన్నారు.


టాయిలెట్ క్లీనింగ్ కిట్లును అందచేస్తున్న క్లబ్ సభ్యులు

మరుగుదొడ్ల నిర్వాహణకు ఫినాయిల్, కలరా ఉండలు అందజేత

ప్రజాశక్తి-ఇంకొల్లు

రోటరీక్లబ్ ఇంకొల్లు సెంట్రల్ వారు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఇంకొల్లులో నిర్మించిన మరుగుదొడ్ల నిర్వహణకు అవసరమైన ఫినాయిల్, కలరా ఉండలను క్లబ్ అధ్యక్షులు మస్తాన్‌బాబా ప్రధానోపాధ్యాయులు పట్టాభి ధానయ్యకు అందచేశారు. ఈ సందర్భంగా మస్తాన్‌బాబా మాట్లాడుతూ మన మండలంలోనే ప్రప్రథమంగా ఇంకొల్లు జడ్‌పిహెచ్‌లో దాదాపు రూ.9లక్షల వ్యయంతో 21 యూరినల్స్, 7 లెట్రిన్‌లు, 10 హ్యాండ్‌వాష్‌లును నిర్మించామన్నారు. కార్యక్రమంలో క్లబ్ సభ్యులు మద్దినేని హనుమంతరావు, జెట్టి వెంకటేశ్వర్లు, చుండి సాంబశివరావు, బొర్రా రామకృష్ణ, మేడూరి సత్యనారాయణ పాల్గొన్నారు.

ఒంగోలు రూట్‌లో కిలోమీటర్లు తగ్గించడంపై హర్షం

ప్రజాశక్తి-చీరాల రూరల్

ఒంగోలు రూట్‌లో హైయర్ బస్సులు మినహా మిగిలిన అన్ని బస్సులకు 2 కిలో మీటర్లు తగ్గించడం పట్ల ఆర్‌టిసి అధికారు ఎన్ఎంయు వారు హర్షం వ్యక్తం చేశారు. స్థానిక ఆర్‌టిసి బస్టాండు ఆవరణలో ఎన్ఎంయు ఆధ్వర్యంలో నినాదాలతో గురువారం సంఘీభావం తెలిపారు. గతంలో కిలోమీటర్లను పెంచారని అయితే ఎన్ఎంయు ఆధ్వర్యంలో డిపోలవారిగా పలు నిరసన కార్యక్రమాలను చేపట్టడం జరిగిందన్నారు. అందుకు స్పందించిన ఆర్‌టిసి అధికారులు ఒంగోలు రూట్ పెంచిన కిలోమీటర్లను తగ్గించటం జరిగినట్లు తెలపడంతో వారు ఆర్‌టిసి అధికారులకు కృతజ్ఞతలు తెలియచేశారు. కార్యక్రమంలో దయాబాబు, రవి, ప్రవీణ్, సాంబయ్య పాల్గొన్నారు.

పుష్పావతికి మాజీ మంత్రి దగ్గుబాటి పరామర్శ

ప్రజాశక్తి-ఇంకొల్లు


పరామర్శిస్తున్న దగ్గుబాటి

మాజీ సర్పంచ్ దివంగత బండ్ల శ్రీమన్నారాయణ సతీమణి బండ్ల పుష్పావతి మృతి చెందగా వారి కుటుంభాన్ని మాజీ మంత్రి దగ్గుబాటి వెంకటేశ్వ రరావు గురువారం పరామర్శించారు. ఆయన కుమారుడు బండ్ల సుబ్బా రావును ఆమె మృతి పట్ల విషయాలను అడిగి తెలుసుకు న్నారు. ఆయన వెంట మాజీ సర్పంచ్ డాక్టర్ బోడాల శ్యాంసుందర్, కరి రామయ్య, కరి బాంగారు, నార్నె వెంకటేశ్వర్లు, రావి పేరయ్య, వి ధనుజంయరాజు, రాంబాబు, హనుమంతరావు, షఫీ ఉన్నారు.

నేడు వీరన్నపాలెం పరిటాల సునీత రాక

ప్రజాశక్తి-పర్చూరు

స్థానిక మండలంలోని వీరన్నపాలెంలో శుక్రవారం జరిగే జన్మభూమి కార్యక్రమంలో రాష్ట్ర శిశుసంక్షేమ శాఖామంత్రి పరిటాల సునీత పాల్గొంటారని సర్పంచ్ మక్కెన శేఖర్‌బాబు తెలిపారు. మధ్యాహ్నం 2గంటలకు ఎంఎల్ఎ ఏలూరి సాంబశివరావు ఆధ్వర్యంలో సభ జరుగుతుందని చెప్పారు.

ప్రజాశక్తి
www.prajasakti.com
ప్రకాశం
శుక్రవారం 5 జనవరి 2018

ఎన్ఎంసిపై భిన్న స్వరాలు

- కార్పొరేట్లకే ప్రయోజనమంటున్న కొందరు వైద్యులు
- ప్రభుత్వాసుపత్రులకు మేలంటున్న మరికొందరు..
- ఆందోళన బాటలో ఐఎంఎ ప్రతినిధులు



ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా(ఎంసిఐ) స్థానంలో కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేయనున్న నేషనల్ మెడికల్ కమిషన్ (ఎన్ఎంసి)పై భిన్నస్వరాలు వినిపిస్తున్నాయి. ఎన్ఎన్సితో వైద్య విద్య చదవాలనుకునే విద్యార్థుల జీవితాలు ఆగమ్యగోచరమవుతాయని కొందరు వైద్యులు ఆందోళన చెందుతున్నారు. కొందరు ప్రభుత్వ వైద్యులు మాత్రం నేషనల్ మెడికల్ కమిషన్ ఏర్పాటుతో ప్రభుత్వ హాస్పిటల్స్‌లో మౌలిక వసతులు, వైద్యుల వేతనాలు, పదోన్నతులు సక్రమంగా సాగుతాయనే ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

ఎంసిఐ స్థానంలో కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేయనున్న నేషనల్ మెడికల్ కమిషన్(ఎన్ఎంసి) పట్ల కొందరు వైద్యులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా(ఎంసిఐ) కొత్త వైద్య కళాశాలలకు అనుమతులు ఇవ్వటం, వైద్య విద్యార్థుల విద్యా కార్యక్రమాలు, కోర్సులు, సబ్జెక్టులు తదితర విషయాలను పర్యవేక్షిస్తుంది. ఎంసిఐ పరిధిలో దేశంలోని 29 రాష్ట్రాలలో మెడికల్ కౌన్సిల్ బ్రాంచ్‌లు ఉన్నాయి. ఎంబిబిఎస్ కోర్సు పూర్తయిన అభ్యర్థులు, పీజీ కోర్సు పూర్తయిన అభ్యర్థులు ఇందులో రిజిస్టర్ కావాలి. మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాకు ఎన్నికల ప్రాతిపదికన టాప్ మోస్ట్ వైద్యులు, ప్రొఫెసర్లు ఎంసిఐకు ఎన్నిక అవుతారు. వైద్య విద్యార్థులకు విద్యాపరమైన నిర్ణయాలు వీరు తీసుకుంటారు. గతంలో ఎంసిఐ పరిధిలో 90 శాతం ఎన్నిక, 10 శాతం నామినేటెడ్ పదవులు ఉండేవి. ఎంసిఐలో గతంలో 120 మందితో కమిటీ ఉండేది. ప్రస్తుతం ఈ సంఖ్యను 25కి కుదించారు. అదేవిధంగా ఎథిక్స్ కమిటీలో గతంలో 10 మంది ఉంటే ప్రస్తుతం ముగ్గురుకి కుదించారు. ఏ వైద్యుడైనా అనైతిక చర్యలకు పాల్పడితే విచారించి వారిపై చర్యలు తీసుకునే అవకాశం ఎథిక్స్ కమిటీకి ఉంది. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేయాలనుకుంటున్న నేషనల్ మెడికల్ కమిషన్(ఎన్ఎన్సి)లో 90 శాతం నామినేటెడ్ పదవులు, 10 శాతం ఎన్నికలు జరిపి వైద్యులను ఎంపిక చేయటం పట్ల నిరసన వ్యక్తమవుతోంది. ఎన్ఎంసిలో ఆయుష్ పరిధిలోని యునానీ, ఆయుర్వేదం, హోమియోపతి వంటి వారికి ఎంబిబిఎస్ చేసిన వారితో సమానంగా అవకాశం కల్పిస్తోంది. దీనిని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ వ్యతిరేకిస్తోంది. ఇటువంటి పోకడలతో వైద్య విద్యార్థుల జీవితాలు అగమ్యగోచరంగా తయారవుతాయని, పేదలకు వైద్యం విషయంలో అన్యాయం జరుగుతుందని చెబుతున్నారు. మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాను యథాతథంగా కొనసాగించాలని కోరుతున్నారు. ఎన్ఎంసి ఏర్పాటుపై పలువురు వైద్యుల అభిప్రాయాలివీ..

ఎన్ఎన్సి ఏర్పాటును ఉపసంహరించుకోవాలి

డాక్టర్ ఆర్.జయశేఖర్, ఐఎంఎ రాష్ట్ర అధ్యక్షులు



మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా స్థానంలో నేషనల్ మెడికల్ కమిషన్ ఏర్పాటు చేయాలనే ఆలోచనను కేంద్రం ఉపసంహరించుకోవాలి. ఎన్ఎంసి ద్వారా క్రాస్‌పతికి ప్రభుత్వం అవకాశం కల్పిస్తోంది. ఇది సరి కాదు. రష్యాలో వైద్యునిగా పనిచేసిన వారికి దేశంలో ఎటువంటి నాణ్యతా పరీక్షలు లేకుండా వైద్యునిగా అవకాశం కల్పిస్తున్నారు. దేశంలోని వైద్యులకు మాత్రం ఎగ్జిట్ వంటి పరీక్షలు నిర్వహించటం సరైంది కాదు. రాజకీయ నాయకుల పలుకుబడి ఉన్న కార్పొరేట్ శక్తులకు వైద్య రంగాన్ని అప్పగించే ప్రయత్నం చేస్తున్నారు. ఎన్ఎన్సి ప్రతిపాదనను ఉపసంహరించుకోవాలని ఐఎంఎ డిమాండ్ చేస్తోంది.

వైద్యరంగం దెబ్బతింటుంది..

డాక్టర్ చాపల వంశీకృష్ణ, శ్రీరామ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్



నేషనల్ మెడికల్ కమిషన్ ఏర్పాటుతో వైద్య రంగం దెబ్బతింటుంది. ఎన్ఎన్సిలో కార్పొరేట్ శక్తులు ఉండటంతో వారు లాభాల దిశగా ఆలోచిస్తారు. దేశంలోని ప్రజలకు విద్య, వైద్యం అందించాలనే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మౌలిక సూత్రానికి విఘాతం ఏర్పడుతుంది. క్రాస్ పతిలో భాగంగా ఆయుష్ పరిధిలో యునాని, ఆయుర్వేదం, హోమియోపతి చేసిన వారికి ఇందులో అవకాశం కల్పించటం కరెక్టు కాదు. మెడికల్ సీట్లు కన్వీనర్ కోటాలో ఎక్కువ ఉంటాయి. డాక్టర్ కావాలనుకునే పేదవారికి నిరాశే ఎదురవుతుంది. సమాజానికి హాని కలిగించే ఇటువంటి చర్యలను కేంద్ర ప్రభుత్వం మానుకోవాలి.

హాస్పిటల్స్‌లో మౌలిక వసతులు పెరుగుతాయి

డాక్టర్ వెంకయ్య, రిమ్స్ అసిస్టెంట్ ప్రొఫెసర్



నేషనల్ మెడికల్ కమిషన్‌తో ప్రభుత్వ ఆసుపత్రులలో మౌలిక వసతులు పెరుగుతాయి. దీంతో పాటు వైద్యుల పదోన్నతులు, బదిలీలు సక్రమంగా జరుగుతాయి. దీంతో పాటు వైద్యుల వేతనాలు పెరిగే అవకాశం ఉంది. ఇండియన్ మెడికల్ సర్వీసు ద్వారా ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించే అవకాశాలు ఉన్నాయి. కేంద్రం పరిధిలో వైద్య విద్యాసంస్థలు పెరుగుతాయి. ప్రయివేట్ వైద్యుల నుండి కొంత వ్యతిరేకత వస్తోంది. భవిష్యత్తు అవసరాల దృష్ట్యా ఎన్ఎన్సి మంచిదని భావిస్తున్నా.

పేదింటి అమ్మాయి 'పవర్'

- జాతీయస్థాయి పోటీలలో ద్వితీయ స్థానం
- పవర్ లిప్టింగ్‌లో 'పూజిత' ప్రతిభ

ప్రజాశక్తి-సంతమాగులూరు

నిరుపేద కుటుంబంలో జన్మించిన బాలిక పవర్ లిప్టింగ్‌లో ప్రతిభ కనబరిచింది. జాతీయస్థాయిలో నిర్వహించిన పోటీలలో ద్వితీయస్థానం సాధించింది. పట్టుదల, కృషి ఉంటే పేదరికం అడ్డుకాదని నిరూపించింది. గ్రామస్థాయి నుంచి జాతీయస్థాయి వరకూ ప్రతిభ చాటిన కస్తూరిబా పాఠశాల విద్యార్థిని పూజితపై ప్రత్యేక కథనం..

బల్లికురవ మండలం, జమ్ముల మడక గ్రామానికి చెందిన పరిమి సుబ్బారావు, సీతమ్మ దంపతులకు ముగ్గురు సంతానం. భార్యాభర్తలిద్దరూ వ్యవసాయ కూలీలు. వీరి మొదటి కుమార్తె మల్లీశ్వరి డిగ్రీ చదువుతోంది. రెండో కుమారుడు ఇంటర్ చదువుతున్నాడు. మూడో కుమార్తె పూజిత ఏల్చూరు కెజిబివి విద్యాలయంలో తొమ్మిదో తరగతి చదువుతోంది. పూజిత మొదటి నుండీ విద్యతో పాటు ఆటలలో కూడా రాణించేది. ఆమె ప్రతిభను మొదటగా కస్తూరిబా పిఈటి ఉపాధ్యాయిని ఫెర్నాస్ గుర్తించింది. పూజితకు ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. దీంతో పూజిత మొదటి ప్రయత్నంలోనే జిల్లాస్థాయిలో రాణించింది. ఈ నేపథ్యంలో జరుగుమల్లి మండలం, బిట్రగుంటలో ఉన్న కెజిబివి పిఈటి హెప్సిలా సలహా మేరకు పిఈటి పెర్నాస్ ఒంగోలులో ఉన్న కోచర్ భక్తద్రుడు వద్ద పూజితకు శిక్షణ ఇప్పించారు. పూజిత అక్కడ పవర్ లిఫ్టింగ్‌లో మెళకువలు నేర్చుకుంది. కృష్ణాజిల్లా జగ్గయ్యపేటలో గత నెల 15న జరిగిన రాష్ట్రస్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలో పూజిత ప్రథమస్థానం సాధించింది. దీంతో జాతీయస్థాయి పోటీలకు ఎంపికైంది. గత నెల 25న హైదరాబాద్‌లో జరిగిన జాతీయస్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలలో అద్భుతమైన ప్రతిభ చూపి ద్వితీయ స్థానంలో నిలిచి సిల్వర్ మెడల్ సాధించింది. ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తే అంతర్జాతీయ పోటీలకు శిక్షణ పొందుతానని పూజిత కోరుతోంది. దాతలు ముందుకొచ్చి కస్తూరి బాలో జిమ్ ఏర్పాటు చేయగలిగితే మరికొంతమంది విద్యార్థినులను తీర్చిదిద్దుతానని పిఈటి పెర్నాస్ తెలిపారు.



పిఇటి పెర్నాస్‌తో పూజిత

సైకిల్ ర్యాలీ



సైకిల్ ర్యాలీలో పాల్గొన్న సిపిఎం నాయకులు


పర్చూరు: కనిగిరిలో జరిగే సిపిఎం మహాసభలను జయప్రదం చేయాలని ఆ పార్టీ ఆధ్వర్యంలో గురువారం పర్చూరులో సైకిల్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో పర్చూరు ప్రాంతీయ కన్వీనర్ జి.ప్రతాప్, నాయకులు బి. ఉదయభాస్కరరావు, కె.ప్రభుదాస్, శంకరయ్య, రోశయ్య, డేవిడ్, శ్రీనివాసరావు, యోహాను పాల్గొన్నారు.

బ్రిటీష్ వారు అరెస్టు చేసిన

తొలి ఆంధ్రుడు దర్శి చెంచయ్య

- ఆత్మగౌరవమే ఆయనకు ఆభరణం
- తండ్రి నేర్పిన నిజాయతీ బాటలో పయనం

ప్రజాశక్తి-పిసిపల్లి



ఆదర్శ నేత బాట

మొదటిసారిగా బ్రిటీష్ వారి చేతుల్లో అరెస్టయిన తొలి ఆంధ్రుడు కామ్రేడ్ దర్శి చెంచయ్య. తండ్రి నుంచే నీతినిజాయతీలను అలవర్చుకున్నాడు. తాను నమ్మిన సిద్ధాంతం కోసం ఎన్ని అటంకాలు ఎదురైనా అధిగమించాడు. మూఢనమ్మకాలను తీవ్రంగా వ్యతిరేకించారు. తహశీల్దార్ అవుదామని భావించిన ఆయన కమ్యూనిస్టు అయ్యి ప్రజల కోసం ఉద్యమించారు.

దర్శి చెంచయ్య 1890లో కనిగిరిలో జన్మించాడు. ఏడోతరగతి వరకూ కనిగిరిలోనే చదివాడు. 1899లో కనిగిరిలో నీటి కష్టాలు ఎక్కువయ్యాయి. ఉన్న ఏకైక మార్గమైన దరువు తాగునీటి కోసం ప్రజలు 24 గంటల నుంచి 36 గంటల వరకూ వంతుల వారీగా పడిగాపులు కాసి దరువు నుంచి నీరు తెచ్చుకునేవారు అప్పటి కనిగిరి తహశీల్దార్ రంగారావు తమ నౌకర్లతో ఎద్దుల బండిపై గంగాలాలతో నీళ్లు తెప్పించ్చేవారు. ఇది సహించలేని కొందరు యువత అందరికీ నీరు కావాలని, వంతు వచ్చినప్పుడే పట్టుకోవాలని అడ్డం తిరిగారు. విషయం తెసుకున్న తహశీల్దార్ అడ్డం తిరిగిన అందరినీ జైల్లో పెట్టించారు. అందులో దర్శి చెంచయ్య తండ్రి కూడా ఉన్నాడు. చెంచయ్యకు అప్పుడు తొమ్మిది సంవత్సరాలు. ఆనాడే చెంచయ్య తహశీల్దార్ కావాలని కలలు కన్నాడు. నిజాయతీగా ఉండాలని, సమ న్యాయంతో పాలన చేయాలనే పట్టుదల బలంగా ఉండేది. తాను చేసే వ్యాపారంలో ఒక అణా అదనంగా తీసుకున్నాడని తండ్రి మందలించడంతో తిరిగి వినియోగదారుడికి అణా ఇచ్చేశాడు. తండ్రి నుంచే నీతినిజాయతీలు నేర్చుకున్నాడు. ఒంగోలులో చదివే రోజుల్లో స్వాతంత్ర్య ఉద్యమం కోసం బిపిన్ చంద్రపాల్ ఉపాన్యాసాలు పత్రికల్లో చదివాడు. విదేశీ వస్తువులు బహిష్కరించాలని పిలుపునివ్వడంతో చెంచయ్యతో పాటు ఆయన రూంలో ఉండే ఇతర విద్యార్థులు కూడా బట్టలన్నీ వదిలేసి నూలు దుస్తులు దరించారు. ఈ విధంగా విద్యార్థి దశలోనే స్వాతంత్ర్య పోరాటం వైపు మళ్లాడు. ఆయన మెట్రిక్యులేషన్ చదివే రోజుల్లో తెలుగు అధ్యాపకులు గోపాలక్రిష్ణయ్య పూజ చేసిన కుంకుమ పెట్టుకోవాలని, కుంకుమ పెట్టుకుంటే పాస్ అవ్వగలరని తరగతి విద్యార్థులందరికీ చెప్పారు. తరగతిలో ఉన్న 66 మంది విద్యార్థులకు గానూ చెంచయ్య ఒక్కరే కుంకుమ పెట్టుకోలేదు. ఈ విధంగా మూఢనమ్మకాలను వ్యతిరేకించారు. కందుకూరు వీరేశలింగం రాసిన పుస్తకాలు చదివి బ్రహ్మసమాజంలో చేరి మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా పనిచేశారు. అమెరికా వెళ్లి ఇంజినీరింగ్ చదవాలనుకున్న ఆయనకు అనేకమంది అడ్డుతగిలారు. 1911లో సీమకక్ష్య అనే ఒక వర్గం విదేశాలకు వెళ్లెందుకు వైష్యులను ప్రోత్సహించే విధంగా కొంత నిధిని ఏర్పాటు చేసింది. బోడగిరి చిన్నశెట్టి నెలకు రూ.50 చొప్పున వడ్డీ లేకుండా రూ.రెండు వేలు అప్పుగా ఇచ్చేందుకు సిద్ధపడటంతో 1913లో చెంచయ్య అమెరికా వెళ్లాడు. ఇంజినీరింగ్ చదవాలనుకున్న ఆయనకు సీటు రాకపోవడంతో వ్యవసాయ క్షేత్రంలో చేరాడు. అక్కడ భారతీయులు గద్దర్ పార్టీని స్థాపించారు. అందులో పంజాబీ, బెంగాళీ అధికంగా ఉన్నారు. దానికి హరిదయాలాల్ నాయకత్వం వహించారు. సాయుధ విప్లవం ద్వారానే స్వాతంత్ర్యం వస్తుందని గద్దర్ పార్టీ చెప్పడంతో ఆ పార్టీలో చేరారు. మొదటి ప్రపంచ యుద్ధం తర్వాత రష్యాలో లెనిన్ నాయకత్వంలో కమ్యూనిస్టు పార్టీ అధికారంలోకి రావటంతో భారతదేశంలో సోషలిజం అవసరమని చెంచయ్య నిర్ణయించుకున్నారు. 1915లో ఇండియాకు తిరిగి వస్తుండగా విప్లవ వాదిగా ఉన్న చెంచయ్యను అరెస్టు చేశారు. ఈ విధంగా తొలిసారిగా అరెస్టయిన ఆంధ్రుడు చెంచయ్య అయ్యారు. అనంతరం లాహోర్ కుట్ర కేసును ఈయనపై బనాయించారు. హిందూ కోడ్ బిల్లును వ్యతిరేకించిన వారిలో ఈయన ముఖ్యులు. 1919లో జైలు నుంచి విడుదలయ్యాడు. 1920 నుంచి 1940 వరకూ 15 సంవత్సరాల పాటు అనేక రకాల ఉద్యోగాలు చేశారు. కానీ ఏ ఉద్యోగమూ సంతృప్తినివ్వకపోవడంతో చివరకు కమ్యూనిస్టుగా నిలిచాడు. 1936లో కాంగ్రెస్ సోషలిస్టు పార్టీలో చేరిన ఆయన 1940లో కమ్యూనిస్టుగా మారాడు. బ్రిటిష్ వారు ఈయనను కార్మిక నాయకుడిగా గుర్తించి అరెస్టు చేశారు. 1940-46వరకూ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం పోరాడారు. ఈ సందర్భంగా కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య లాంటి నాయకులతో చెంచయ్యకు సన్నిహిత సంబంధాలు ఏర్పడ్డాయి. కడ వరకూ కమ్యూనిస్టుగా ఉన్న చెంచయ్య 1964లో కన్నుమూశారు.

భూసేకరణలో వేగం..

ప్యాకేజీ కల్పనలో నిదానం

- సిపిఎం అండతో ఊపందుకున్న ఉద్యమం
- పోరాట బాటలో 'వెలుగొండ' నిర్వాసితులు



వెలుగొండ ప్రాజెక్టును పరిశీలిస్తున్న సిపిఎం కేంద్ర నాయకులు వి.శ్రీనివాసరావు (ఫైల్)

ప్రజాశక్తి-మార్కాపురం

కరువు పీడిత ప్రాంతమైన పశ్చిమ ప్రకాశం వెలుగొండతో సస్యశ్యామలమని భావించి.. కమ్యూనిస్టులు గతంలో చేపట్టిన ఉద్యమ ఫలితమే నేడు పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టు నిర్మాణం. వెలుగొండ ప్రాజెక్టు నిర్మాణం కోసం అవసరమైన విస్తీర్ణంలో గ్రామాలతో కలిపి భూమిని ప్రభుత్వం వేగంగా సేకరించింది. పరిహారం, పునరావాసం, ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజి కల్పన మాత్రం నత్తనడకన సాగుతోంది.

పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టు కోసం త్యాగం చేసిన ముంపు గ్రామాల నిర్వాసితుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తూ వచ్చింది. ఈ ప్రాజెక్టు పనులు ప్రారంభమై రెండు దశాబ్దాలు దాటినా నేటికీ ఒక్కరికి కూడా పక్కా గృహం నిర్మించలేదు. సుదీర్ఘకాలం తరువాత గొట్టిపడియ, అక్కచెరువు తండా గ్రామాలకు మినహా మిగిలిన తొమ్మిది ముంపు గ్రామాలకు పునరావాస కాలనీల కోసం స్థల సేకరణ చేపట్టారు. ఇప్పుడిప్పుడే పునరావాస కాలనీల్లో రహదారులు, మురుగు కాలువలు, కమ్యూనిటీ భవనాలు, వాటర్ ట్యాంకులు నిర్మిస్తున్నారు. వెలుగొండ నిర్వాసితులకు అప్పట్లో పరిహారం చెల్లించినది తక్కువనే చెప్పాలి. అప్పట్లో ఇచ్చిన పరిహారానికి... ప్రస్తుతం నిర్మిస్తున్న పునరావాస ప్రదేశాల్లో ఎకరం భూమి కొనలేని స్థితిలో ధరలు పెరిగిపోయాయి. వెలుగొండ పూర్తి కాగానే పునరావాసంలో తలదాచుకోవడం సరే... భుక్తి సంగతి ఏమిటనేది ప్రశ్నార్థకంగా మిగిలింది. ఎకరం భూమి లేక.. ఉపాధి పనులు లేక... ఉద్యోగ అవకాశాలు లేక 7200 నిర్వాసిత కుటుంబాలు ఆందోళన చెందుతున్నాయి. వారికి మిగిలింది ఒక్కటే ఆధారం. గ్రామాలు ఖాళీ చేసే ముందు ఇచ్చే ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీపై ఆశలు పెట్టుకున్నారు. 2006లో సామాజిక ఆర్థిక ప్రభావిత సర్వే జరిగింది. అప్పట్లో గుర్తించిన 7200 కుటుంబాల్లో 18 సంవత్సరాల లోపు వయసు కలిగిన వారందరినీ మైనర్లుగా భావించిన ప్రభుత్వం ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ జాబితాలో చేర్చలేదు. సర్వేకు ముందు 18 సంవత్సరాలు కలిగిన వారంతా నేటికి 28 ఏళ్ల వయసు పూర్తి చేసుకున్నారు. అలాంటి వారు రెండు వేల మందికి పైగా ఉన్నారు. వారందరికీ వివాహాలు జరిగిపోయాయి. కుటుంబ పెద్దలయ్యారు. వేరు కాపురాలు ఉంటున్నారు. అప్పట్లో సర్వే ప్రామాణికంగా తీసుకుంటామని అధికారులు చెప్పడం జరిగింది. అదే నిర్ణయమైతే ముంపు గ్రామాల్లో ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజి జాబితాలో గతంలో లేని వారంతా ప్యాకేజితో పాటు పునరావాస కాలనీలో చోటు కూడా దక్కని పరిస్థితిలో ఉన్నారు. వెలుగొండలో ప్యాకేజి ఎంత ఇస్తారనే విషయంలో 18 సంవత్సరాల యువతీ, యువకుల సమస్యే కీలకంగా మారింది. అప్పట్లో ఒక్కో కుటుంబానికి రూ.2.30 లక్షల ప్యాకేజితో పంపాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. 2006 సర్వే తరువాత 18 సంవత్సరాలు పూర్తి చేసుకున్న వారందరికీ ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజిలో అవకాశం లేదని తేలింది. కుటుంబసభ్యుల సంఖ్య పెరగడంతో పాత గృహాలు సరిపోక.. కొన్ని పడిపోవడం జరిగింది. వాటి స్థానంలో కొత్తగా గృహాలు నిర్మించుకున్నారు. 2006 సర్వే తరువాత నిర్మించుకున్న గృహాలను నష్టపరిహారం ఇవ్వడం లేదని అధికారులు ప్రకటించారు. దీంతో ఒక్కసారిగా నిర్వాసిత కుటుంబాల్లో అలజడి మొదలైంది. ప్రధాన రాజకీయ పార్టీలు నిర్వాసితుల విషయంలో పెద్దగా చొరవ చూపలేదు. అధికారుల పర్యటనల సమయంలో కంటితుడుపు వినతులు తప్ప నిర్వాసితులతో పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టింది లేదు. దీంతో ప్రభుత్వంపై ఒత్తిడి లేకపోవడంతో వెలుగొండ నిర్వాసితులకు సాయం ఎంత చేసినా ఇబ్బంది లేదనే ఆలోచనలో ప్రభుత్వం ఉంది.



ఆర్‌డిఒ కార్యాలయ ముట్టడిలో నిర్వాసితులు (ఫైల్)

సిపిఎం అండతో..

సిపిఎం అండతో పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టు నిర్వాసిత కమిటీ 2016 ఫిబ్రవరి ఆరున ఏర్పాటైంది. పార్టీలకతీతంగా నిర్వాసితులు ఉద్యమంలోకి కదిలివచ్చారు. గత ఏడాది ఫిబ్రవరి 29, మార్చి 1వ తేదీల్లో మార్కాపురం ఆర్‌డిఒ కార్యాలయం ఎదుట భారీగా రిలే నిరాహార దీక్షలను ప్రారంభించారు. అదే రోజు కొందరు నిర్వాసిత కమిటీ ఆధ్వర్యంలో అప్పటి కలెక్టర్ సుజాతశర్మను కలిసి సమస్యను వివరించారు. ఉద్యమం ఊపందుకుంది. 2016 ఆగస్టు ఎనిమిదిన మార్కాపురం ఆర్‌డిఒ కార్యాలయాన్ని వేలాది మంది నిర్వాసితులతో దిగ్బంధించారు. అదే రోజు రాత్రి కూడా వందలాది మంది నిర్వాసితులు ఆర్డీఒ కార్యాలయంలో వంటా వార్పుతో అక్కడే బస చేశారు. ప్రభుత్వం దిగిరావాలని, తమకు న్యాయం చేయాలని నిర్వాసిత కమిటీ గట్టిగా పట్టుబట్టింది. అప్పటికే ఉద్యమ తీవ్రతను అధికారులు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. ప్రభుత్వం ఓ మెట్టు దిగివచ్చింది. ఆ హామీలు కాదు... ఆచరణలో చూపాలని వెలుగొండ నిర్వాసిత కమిటి ఉద్యమాన్ని ఆపలేదు. 2017 మార్చి 21న మార్కాపురం పట్టణ బంద్‌కు పిలుపునివ్వగా నిర్వాసితులు అధికసంఖ్యలో బంద్‌లో పాల్గొన్నారు. పట్టణంలో వ్యాపారస్తులు, విద్యాసంస్థలు, హోటళ్లు, సినిమా హాళ్లు, ప్రభుత్వ కార్యాలయాలు మూతపడ్డాయి. బంద్ సక్సెస్ అయ్యింది. నిర్వాసితుల న్యాయమైన డిమాండ్ నెరవేరాలని మార్కాపురం పట్టణ వాసులంతా సహకరించారు.

చిగురించిన ఆశలు..

వెలుగొండ నిర్వాసిత కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన ఉద్యమ ఫలితంగా నిర్వాసితుల్లో ఆశలు చిగురిస్తున్నాయి. ముఖ్యమంత్రి చంద్రబాబుతో పాటు భారీ నీటిపారుదల శాఖ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావుతో పలు దఫాలు చర్చలు జరిగాయి. నిర్వాసితుల ఆందోళనలతో ప్యాకేజి విషయంలో పున్ససమీక్షించాలని అధికారులకు ఆదేశాలు అందాయి. వెలుగొండ భూ సేకరణ అధికారులు కూడా రూ.7.30 లక్షల ప్యాకేజి ఇవ్వాలని ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారు. 2017 డిసెంబర్ 31 నాటికి 18 సంవత్సరాలు నిండిన యువతీయువకులను ప్యాకేజిలో చేర్చాలనే నిర్ణయానికి ప్రభుత్వం వచ్చింది. నిర్వాసిత కమిటీ మాత్రం పోలవం ప్రాజెక్టు తరహాలో ప్యాకేజి రూ.16.25 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేస్తోంది. పోలవం ప్యాకేజిని సిఎం చంద్రబాబు ఇటీవలే ప్రకటించడం జరిగింది. దానికి సంబంధించిన జీవో విడులైన తరువాత అదే ప్యాకేజి కోసం ఇక్కడ కూడా మరోమారు ఉద్యమించనున్నారు. 2013 భూ సేకరణ చట్టం అమలు చేయాలనే డిమాండ్ వినిపిస్తోంది. గ్రామాలు ఖాళీ చేసే నాటికి 18 సంవత్సరాలు పూర్తయ్యే వారందరూ ప్యాకేజిలో ఉండాలనేది నిర్వాసితులు డిమాండ్ చేస్తున్నారు. మొత్తానికి నిర్వాసితులు ఉద్యమిస్తే గానీ ఫలితం ఉండదనేది గ్రహించడం గమనార్హం.




ఆర్‌డిఒ కార్యాలయం ముట్టడిలో భాగంగా అర్ధరాత్రి అక్కడే నిద్రపోతున్న నిర్వాసితులు (ఫైల్)

రేషన్ కార్డు అందేనా ?

- దంపతుకు మూగ, చెవుడు
- పదేళ్ల నుంచి రేషన్ కార్డు కోసం ఎదురు చూపు
- పింఛన్ ఎండమావే
- సర్పంచి ఇచ్చిన దరఖాస్తు బుట్టదాఖలు

ప్రజాశక్తి-జరుగుమల్లి

నిరుపేదలకు రేషన్‌కార్డు, వికలాంగుల పింఛన్లు అందని ద్రాక్షేనా.. జన్మభూమి గ్రామసభలలో చెప్పేవన్ని ఉత్తర ప్రగల్భాలేనా.. నిరుపేదలకు కార్డులు, పింఛన్లు అన్ని కాగితాలకే పరిమితమేనా... బీరాలు పలికే అధికారులు ఈ పేద, మూగ, చెవుడు ఎస్‌టి దంపతులకు జన్మభూమిలో అధికారులు, ప్రజా ప్రతినిధులు నేడు ఏమి చెబుతారో చూడాలి. మండలంలోని దావగూడూరు గ్రామానికి చెందిన కట్టా పెదమస్తాన్ పుట్టికతోమూగ, చెవుడు. ఇతని భార్యకు ఏసురత్నమ్మ పూర్తిగా మూగ. ఈ దంపతులిద్దరు వికలాంగులే. వీరికి 2006లో అప్పటి తహశీల్దార్ రేషన్‌కార్డు మంజూరు చేశారు. సంవత్సర కాలం తిరగకముందే రేషన్‌కార్డు రద్దయింది. అప్పటి నుంచి నేటి వరకు పది సంవత్సరాల కాలంగా రేషన్‌కార్డు లేదు. కార్డు లేకపోవడంతో మూగ, చెవుడు అయిన దంపతులకు ప్రభుత్వ పథకాలైన పింఛన్ దక్కడం లేదు. తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన మొదలు ప్రతి జన్మభూమిలో రేషన్ కార్డు కోసం అధికారులకు సర్పంచి సహకారంతో దరఖాస్తులు ఇస్తున్నారు. ఆ దరఖాస్తులు ఏమయ్యాయో నేటికి తెలియదు. స్థానిక సర్పంచి చదలవాడ బ్రహ్మేంద్రం ఈ వికలాంగుల దంపతులచే ప్రతి జన్మభూమిలో రేషన్‌కార్డు కోసం దరఖాస్తులు ఇప్పించారు. కార్డు రాకపోవడంతో విసుగుచెందిన సర్పంచి తహశీల్దార్ కార్యాలయంలో వారి పేరు అనేక పర్యాయాలు నమోదు చేయించారు. గతంలో ఇచ్చిన కార్డును పునరుద్ధరించాలని సర్పంచి డిఎస్‌ఒని కోరారు. డిఎస్‌ఒ కార్డు లిస్టులో ఈ పేరు లేదని తెలిపారు. సర్పంచ్ తహశీల్దార్‌ని కొత్త కార్డునైనా ఇవ్వండి లేదా కార్డును పునరుద్దరించాలని కోరితే వీరి కార్డు ఇన్‌యాక్టివ్‌లో ఉందని సెలవిచ్చారు.వీరు అనేక పర్యాయాలు దాఖలు చేసిన రేషన్‌కార్డు బుట్టదాఖలు అయ్యిందా అనిగ్రామస్తులంటున్నారు. ఉన్నతాధికారులైన స్పందించి మూగ, చెవుడు దంపతులకు రేషన్ కార్డులు ఇవ్వాలని గ్రామస్తులు కోరుతున్నారు.



2006లో ఇచ్చిన రేషన్‌కార్డు

ఎన్నిసార్లు అడిగిన ఫలితం లేదు

- కట్టా పెదమస్తాన్



చంద్రన్న కానుక గత మూడు సంవత్సరాల నుంచి లేదు. పింఛన్ గత పది సంవత్సరాల నుంచి ఇరువురికి రావడం లేదు. రేషన్ సరుకలు తీసుకుని పది సంవత్సరాలు అయ్యింది. అధికారులను రేషన్‌కార్డు ఇవ్వాలని ఎన్నిసార్లు అడిగిన ఫలితం లేదు. ఇరువురుని ముసలివారం అవుతున్నాము. మాటలు రాక, చెవుడు అవ్వడంతో కూలి పనులకు వెళ్ళలేకపోతున్నాము. రేషన్‌కార్డు, పింఛన్ పంపిణీ చేయని ఈ జన్మభూమి పథకం ఎందుకు అని ప్రశ్నిస్తున్నారు. మూగచెవుడు కావడంతో ప్రజాశక్తికి సైగలతో కట్టా మస్తాన్ వివరించారు.


విద్యార్థిని అభినందిస్తున్న కళాశాల చైర్మన్, అధ్యాపకులు

పేస్ విద్యార్థికి సిక్స్ సికం సర్టిఫికెట్

ప్రజాశక్తి-టంగుటూరు

స్థానిక పేస్ కళాశాల ఇసిఇ విభాగానికి చెందిన గుర్రం వెంకటసాయిపవన్ లక్ష్మణ్‌కుమార్ అనే విద్యార్థికి ప్రముఖ పరిశోధన సంస్థ కెసిఎంజి నిర్వహించిన పరీక్షల్లో సిక్స్‌సికం సర్టిఫికేట్ లభించింది. ఈ సందర్భంగా విద్యార్థికి కళాశాలలో గురువారం అభినందన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ బి శ్రీధర్ మాట్లాడుతూ గత నెల నవంబర్ 30 నుండి డిసెంబర్ 3 వరకు దేశంలోనే వివిధ ప్రముఖ విద్యాసంస్థలు, కంపెనీలకు చెందిన విద్యార్థులకు శిక్షణ ఇచ్చిన కెసిఎంజి సంస్థ హైదరాబాద్‌లో పరీక్ష నిర్వహించిందన్నారు. ఈ పరీక్షలో పేస్ విద్యార్థికి సిక్స్‌సికం సర్టిఫికేట్ లభించిందన్నారు. దీంతో త్వరగా ఉద్యోగాలు సంపాదించుకోవచ్చున్నారు. ఈ విద్యా సంవత్సరంలో తమ కళాశాల విద్యార్థులకు 50 మందికి ఉద్యోగాలు లభించాయన్నారు. కార్యక్రమంలో ఇసిసి విభాగాధిపతి కె సందీప్, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ముసికి నీరు ఇవ్వాలని వినతి

ప్రజాశక్తి-టంగుటూరు

ముసికి ఒక టిఎంసి సాగర్ నీరు ఇవ్వాలని అఖిల పక్ష రైతులు ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌ను కలిసి వినతి పత్రం ఇచ్చారు. ఒంగోలులోని అన్నవరప్పాడులో ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌ను గురువారం అఖిలపక్ష కలిశారు. ఈ సందర్భంగా అఖిలపక్ష రైతులు కొండపి, టంగుటూరు మండలాల్లో 40 గ్రామాల ప్రజలు సాగు, తాగు నీటికి తీవ్ర ఇబ్బంది పడుతున్నారని, ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ముసి పరివాహక ప్రాంతంలో వరి పంట పూర్తిగా ఎండిపోయి ఎకరాకు రూ.50 వేలు నష్టపోయారని తెలిపారు. స్పందించిన దామచర్ల ఇరిగేషన్ ఎస్ఇతో అఖిల పక్ష రైతుల సమక్షంలోనే మాట్లాడి ముసికి వారం రోజుల్లో ఒక టిఎంసి నీరు సాగర్ జలాలు విడుదల చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. స్పందించి ఎస్ఇ వారం రోజుల్లో సాగర్ జలాలు విడుదల చేసేలా చర్యలు తీసుకుంటామని దామచర్లకు హామీ ఇచ్చారు.

రూ.7.10 లక్షలకు వేలంపాట

ప్రజాశక్తి-లింగసముద్రం

మొగిలిచర్ల దత్తాత్రేయ స్వామి దేవాలయం వద్ద కొబ్బరిచిప్పల కోసం, టెంకాయలు అమ్ముకునేందుకు గురువారం వేలంపాటు నిర్వహించారు. రూ.7.10 లక్షలకు వేలంపాట దక్కించుకున్నట్లు ఆలయ ధర్మకర్త పవని నాగేంద్ర ప్రసాద్ తెలిపారు. గత సంవత్సరం రూ.6.50లక్షలకు పాడగా ఈ ఏడాది రూ.60వేలు పెరిగినట్లు పేర్కొన్నారు. ఈ వేలంపాటకు మార్కాపురం ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ హాజరైనట్లు తెలిపారు.

'సమస్యల పరిష్కారానికే ప్రజల వద్దకే పాలన'

ప్రజాశక్తి-కందుకూరు

ప్రజలు అధికారుల వద్దకు వెళ్ళకుండా అధికారులే ప్రజల వద్దకు వెళ్ళి సమస్యలు పరిష్కరించే విధంగా ప్రజల వద్దకే పాలన కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిన ఘనత తెలుగుదేశం ప్రభుత్వానికే చెందుతుందని జెడ్పిటిసి సభ్యుల సంఘం జిల్లా చైర్మన్ కంచర్ల శ్రీకాంత్ చౌదరి అన్నారు. గురువారం కందుకూరు మండలం మోపాడు గ్రామంలో జరిగిన కార్యక్రమానికీ ముఖ్యఅతిథిగా పాల్గొన్న శ్రీకాంత్ మాట్లాడుతూ 1995లో ముఖ్యమంత్రి పదవి చేపట్టిన తరువాత చంద్రబాబు నాయుడు ప్రజల వద్దకేపాలన అనే పథకాన్ని రూపొందించారన్నారు. 2014లో చేపట్టిన తరువాత జన్మభూమి- మా ఊరు కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. స్పెషల్ ఆఫీసర్ రామచంద్రరావు, ఎండిఓ జి.హనుమంతరావు, ఎంపిపి గుళ్ళా అనూరాధ, నాయకులు సురేష్, రవి, నారాయణ పాల్గొన్నారు.

కరువు కాటు!

(మొదటిపేజీ తరువాయి)

సగటు వర్షపాతం ఉండగా, ఈ ఏడాది 433 మిమీ నమోదైంది. రైతులు ఆశతో అక్టోబర్‌లో విపరీతంగా నాట్లు వేశారు. ఏటా అక్టోబర్ నుంచి డిసెంబర్ మధ్య 393 మిమీ వర్షపాతం నమోదవ్వాల్సింది. ఈ ఏడాది కేవలం 111 మిమీ అంటే 70 శాతం లోటు ఉంది. ఈ ప్రభావం పంటలపై తీవ్రంగానే పడింది. భూగర్భజలాలు ఆవిరై, నేలలు నెర్రలిచ్చి రైతులకు నష్టాన్ని మిగిల్చాయి.

జిల్లాలో ఈ ఏడాది మొదట్లో వర్షాలు కురవడంతో అదే ఆశతో రైతులు సాగు ఆరంభించారు.సాగు చేసిన పంటలన్నీ వాడుముఖం పట్టి ఎండిపోతున్నాయి. ముఖ్యంగా పశ్చిమ ప్రకాశంలోని గిద్దలూరు, యర్రగొండపాలెం, మార్కాపురం నియోజకవర్గాల్లో పరిస్థితులు అత్యంత దారుణంగా ఉన్నాయి. 700 నుండి 1000 అడుగులు లోతుకు తవ్వుతున్నా వ్యవసాయ బోర్లలో నీళ్ళు లేకపోవడంతో రైతులు పంటలను బతికించుకునేందుకు ట్యాంకర్లు కొంటున్నారు. ఒక్కో ట్యాంకర్ రూ. 500 చొప్పున రోజూ సుమారు నాలుగు వేల ట్యాంకర్లు వరకు ఇక్కడ చలామణిలో ఉన్నాయి. యర్రగొండపాలెం, మార్కాపురంలోనూ పత్తి పంటలు పూర్తిగా ఎండిపోయాయి. ఎండిన పంటలను చేలల్లోనే వదిలేశారు. జిల్లాలో రోజూ ట్యాంకర్ల నీటి కోసం రైతులు రూ. 15 లక్షలు వ్యయం చేస్తున్నారు. సాగర్ పరిధిలోను వర్షాధారమైన పశ్చిమాన కూడా ఇదే పరిస్థితి ఉంది. మరోవైపు భూగర్భ జలాలనే నమ్ముకున్న పశ్చిమ ప్రాంతంలోనూ కరువుతో పరిస్థితులు పూర్తిగా మారిపోయాయి. భూగర్భ జలాలు ఈ రెండు నెలలు వ్యవధిలో 3 మీటర్ల కిందకు చేరాయి. గిద్దలూరు, మార్కాపురం, యర్రగొండపాలెం నియోజకవర్గాల పరిధిలో దాదాపు 70 శాతం బోర్లకు నీళ్లు అందడం లేదు. ఈ పంటలకు ట్యాంకర్లే ఆధారమవుతున్నాయి. గత రెండేళ్లలో కూడా కరువు కారణంగా రైతులకు నష్టాలే వచ్చాయి. గత ఏడాది కరువు నేపథ్యంలో ఇప్పటికీ చాలాచోట్ల పెట్టుబడి రాయితీ అందలేదు. తాజాగా అప్పులు చేసి సాగు చేస్తున్న రైతులకు భారీగా నష్టాలు ఎదురవుతున్నాయి.

మిర్చి తోట నిలువునా ఎండింది

'రెండెకరాల్లో మిర్చి తోటను సాగు చేశా. మొదట్లో బోరులో నీరు వచ్చింది. క్రమంగా నీటి మట్టం తగ్గింది. ఎకరాకు రూ. 75 వేలు దాకా రెండెకరాలకు కలుపుకొని రూ. 1.50 లక్షలు పెట్టుబడి పెట్టా. తొలికాపుగా అరకొరగా కాపు వచ్చింది, కాపు కోయక ముందే తోటంతా ఎండుముఖం పట్టింది, పూత, పిందె రాలుతుంది. క్రమంగా తోట నిలువునా ఎండిపోతుంది. ఆరుగాలం కష్టించినా చివరకు అప్పే మిగిలింది'

- తాళ్ళ బుడ్డయ్య, రైతు, తమ్మడపల్లి, యర్రగొండపాలెం మండలం

పత్తి పంట సాగు చేసి నష్టపోయా

'ఈ ఏడాది మూడెకరాల్లో పత్తి పంటను సాగు చేశాను. రూ. లక్ష మేరకు పెట్టుబడి పెట్టాను. బోర్లు ఎండిపోవడం, సకాలంలో వర్షాలు కురవక పోవడంతో తోటంతా బెట్టకు వచ్చింది. గూడ, పిందె రాలిపోతుంది. క్రమక్రమంగా నీటి సౌకర్యం లేకపోవడంతో తోటే ఎండుముఖం పట్టింది. ఎకరాకు రెండు క్వింటాళ్ల దిగుబడి కూడా రాలేదు. దీంతో తీవ్రంగా నష్టపోయాను'

-వెంకటేశ్వర్లు, రైతు, కవలకుంట్ల, పుల్లలచెరువు మండలం

పిల్లలకు విషమిచ్చి.. దంపతుల ఆత్మహత్య

(మొదటిపేజీ తరువాయి)

సూసైడ్ ఉత్తరం కూడా లభించింది. కుటుంబ సమస్యలు కారణంగా ఆత్మహత్యకు పాల్పడుతున్నట్టు, తమ చావుకు ఎవ్వరూ బాధ్యులు కారని రాసి ఉందని పోలీసులు వెల్లడించారు. గత కొన్ని నెలలుగా ఇరుగు పొరుగు వారితో సంబంధం లేకుండా నివాసం ఉండడం బట్టి ఆత్మహత్యకు గల కారణాలను తెలుసుకునేందుకు పోలీసులు విచారణ చేస్తున్నారు. సిఐ షణ్ముఖరావు ఆధ్వర్యంలో కేసు నమోదు చేసి మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం కెజిహెచ్‌కు తరలించారు.


ప్రధాన సెంటర్‌లో మానవహారం నిర్వహిస్తున్న విద్యార్థులు

మరుగుదొడ్లు నిర్మించుకోవాలని ర్యాలీ

ప్రజాశక్తి-వలేటివారిపాలెం

ప్రతి ఒక్కరు మరుగుదొడ్లు నిర్మించుకోవాలని మండల ప్రత్యేకాధికారి నాగమల్లేశ్వరరావు అన్నారు. మండలంలోని పోకూరు గ్రామంలో చెంబుకు శవయాత్ర పేరుతో విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ గ్రామంలోని బ్యాంక్ సెంటర్ నుంచి బస్టాండ్ వరకు జరిగింది. అనంతరం బస్టాండ్‌లో విద్యార్థులతో కలిసి మానవహారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మరుగుదొడ్డి నిర్మించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఘట్టమనేని వెంకటేశ్వర్లు, మండల జన్మభూమి కమిటీ సభ్యులు ఘట్టమనేని సుబ్బారావు, ఎండిఓ విజయశేఖర్, వెలుగు ఎపిఎం వంకాయలపాటి లాజర్, విద్యుత్ ఎఇ రామ్మోహన్‌రావు, పోకూరు జెడ్పి హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు సిహెచ్.పద్మజతో పాటు ఆక్స్‌ఫర్డ్ పాఠశాల, హైస్కూల్, ప్రాథమిక పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

రోడ్డుపై గొయ్యి

పజాశక్తి-లింగసముద్రం

సత్యనారాయణపురం గ్రామం సమీపంలో రాళ్ళపాడు నీటి కోసం రోడ్డును పగలగొట్టి పైపులను నిర్మించారు. వాహనాలు రాకపోకలు జరిగే సమయంలో పైప్ పగిలిపోవడంతో రోడ్డు మీద పెద్దగొయ్యి ఏర్పడింది. దీంతో అన్నెబోయినపల్లి, అంగిరేకులపాడు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో కావలి, కందుకూరు నుండి వచ్చే ఆర్‌టిసి బస్సులు కూడా గ్రామంలోకి రావడం లేదు. రాత్రి వేళల్లో ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నప్పటికీ ఎవరూ స్పందించలేదని విమర్శలు వ్యక్తమవుతున్నాయి.


రోడ్డుమీద ఏర్పడిన గొయ్యి

రూ.1800 కోట్లతో నియోజకవర్గ అభివృద్ధి

- మంత్రి శిద్దా రాఘవరావు
- పలు మండలాల్లో కొనసాగిన జన్మభూమి - మాఊరు

ప్రజాశక్తి-తాళ్లూరు

దర్శి నియోజకవర్గాన్ని మూడున్నరేళ్ల కాలంలో రూ.1800 కోట్లు నిధులు తెచ్చి అన్ని విధాల అభివృద్ధి చేశామని రాష్ట్ర అటవీ పర్యావరణ, శాస్త్ర సాంకేతిక మంత్రి శిద్దా రాఘవరావు అన్నారు. మండంలలోని మన్నేపల్లి గ్రామంలో జన్మభూమి మాఊరు కార్యక్రమం గురువారం జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న మంత్రి మాట్లాడుతూ నియోజకవర్గంలో అంతర్జాతీయ డ్రైవింగ్ స్కూల్, దొనకొండలో పారిశ్రామిక కారిడార్ తీసుకొచ్చామన్నారు. కురిచేడులో రూ.30 కోట్లతో ఎస్‌సి బాలుర కోసం ఆదర్శ పాఠశాల ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ ప్రాంత ప్రజల చిరకాల కళగా మిగిలిన దర్శి మండలంలోని బొట్లపాలెం వద్ద దోర్నపువాగు బ్రిడ్జి, దొనకొండ మండలం చందవరం వద్ద గుండ్లకమ్మపై వెల్లంపల్లి బ్రిడ్జిలను నిర్మించామన్నారు. ఫైర్ స్టేషన్‌కు రూ.22 కోట్లు నిధులు మంజూరయ్యాయని, త్వరలోనే నిర్మాణాల పనులు చేపడతామని అన్నారు. ముండ్లమూరు మండలంలో రూ.125 కోట్లు లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్‌లు పూర్తి అయి ముఖ్యమంత్రితో ప్రారంభోత్సవం జరిపించామన్నారు. మరో రూ.70 కోట్లు లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్‌లు మంజూరయ్యాయని త్వరలో పనులు ప్రారంభమవుతాయని అన్నారు. తన సొంత నిధులతో నియోజకవర్గంలో 75 ఆర్‌ఒ ప్లాంట్‌లు నిర్మించి ప్రజల దాహార్తి తీరుస్తున్నామన్నారు. శివరాంపురం మొగళిగుండాల చెరువుకు రూ.2.60 కోట్ల నిధులు తెచ్చి భూమి ప్రణాళికలు సిద్ధం చేశామని పేర్కొన్నారు. రూ.25 కోట్లు త్వరలో మంజూరవుతాయన్నారు. చెరువు పూర్తయితే అన్ని గ్రామాల్లో తాగునీటి అవసరాలు తీరుతాయన్నారు. దర్శిలో మినీ స్టేడియం నిర్మాణానికి రూ.2 కోట్లు, పార్కుకు ఏర్పాటుకు రూ.2 కోట్లు మంజూరయ్యాయని అన్నారు. ఎస్‌సి, ఎస్‌టి సబ్‌ప్లాన్ నిధులతో పంచాయతీలో 70 కిలోమీటర్ల రోడ్లు వేశామన్నారు. కార్యక్రమంలో నోడల్ అధికారి, ఎఎంసి చైర్మన్ సూరే చిన సుబ్బారావు, ఎంపిపి గోళ్లపాటి మోషే, ఎంపిడిఒ రాజేష్‌బాబు, ఎంఇఒ సుబ్బయ్య, సింగిల్ విండో అధ్యక్షులు ఓబుల్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి పులి బ్రహ్మారెడ్డి, నిర్వాహక కార్యదర్శి రమేష్‌బాబు, పార్టీ మండల అధ్యక్షులు చాగం కొండారెడ్డి, మాజీ మండల అధ్యక్షులు పెద కాలేషావలి, పార్టీ నాయకులు రమణారెడ్డి (సమర), తహశీల్దార్ కృష్ణారావు, ఎపిఒ సుధాకర్, జన్మభూమి కమిటీ సభ్యులు రమణమ్మ, సుబ్బులు పాల్గొన్నారు.

ముండ్లమూరు : గ్రామాలను అందంగా తీర్చిదిద్దడమే టిడిపి ప్రభుత్వం అహర్నిశలు కృషిచేస్తుందని రాష్ట్ర పర్యావరణ అటవీ, శాస్త్ర సాంకేతిక మంత్రి శిద్దా రాఘవరావు అన్నారు. మండలంలోని పసుపుగల్లు, కెల్లంపల్లి గ్రామాలలో ఐదో విడత జన్మభూమి – మాఊరు కార్యక్రమం జరిగింది. పసుపుగల్లు గ్రామంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న మంత్రి శిద్దా రాఘవరావు మాట్లాడారు. ముండ్లమూరు మండలంలో



కుట్టుమిషన్లు పంపిణీ చేస్తున్న మంత్రి శిద్దా రాఘవరావు

రూ.300 కోట్లతో వివిధ అభివృద్ధి కార్యక్రమాలు పూర్తిచేశామన్నారు. కార్యక్రమంలో జన్మభూమి జిల్లా ప్రత్యేక అధికారి ఎస్‌కె.జైన్, నియోజకవర్గ ప్రత్యేకాధికారి బి.రవి, మండల ప్రత్యేకాధికారి మాలకొండారెడ్డి, ఎంపిపి మందలపు వెంకటరావు, జెడ్‌పిటిసి కె.నాగరాజు, మండల అధ్యక్షులు ఎస్.శ్రీనివాసరావు, తహశీల్దార్ బి.గంగాధరరావు పాల్గొన్నారు.

అద్దంకి : ప్రజా సమస్యలను పరిష్కరించడానికి జన్మభూమి – మాఊరు కార్యక్రమం మంచి వేదికని చైర్‌పర్సన్ పి.దయామణి అన్నారు. పట్టణంలోని 5, 6 వార్డుల్లో గురువారం జన్మభూమి కార్యక్రమం జరిగింది. కార్యక్రమానికి చైర్‌పర్సన్ పి.దయామణి అధ్యక్షత వహించారు. అర్హులకు తెల్లరేషన్ కార్డులు, పింఛన్లు అందజేశారు. కార్యక్రమంలో కమిషనర్ డివిఎస్ నారాయణరావు, 5, 6 వార్డుల కౌన్సిలర్లు సంధ్యారాణి, హనుమంతరావు, టౌన్ ప్లానింగ్ అధికారి సాంబశివరావు, ప్రత్యేక అధికారి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

అద్దంకి రూరల్ : మండలంలోని బొమ్మనంపాడు, వెంపరాల గ్రామాల్లో గురువారం జన్మభూమి–మాఊరు కార్యక్రమం నిర్వహించారు. బొమ్మనంపాడు సభలో 19 అర్జీలు వచ్చాయని తహశీల్దార్ పి.బ్రహ్మయ్య తెలి పారు. అలాగే వెంపరాల గ్రామంలో 36 అర్జీలు వచ్చాయని ఎంపిడిఒ హేమాద్రినాయుడు తెలిపారు. కార్యక్రమంలో జయచంద్రరావు, ఎపిఎం వెంక టేశ్వర్లు, ఎపిఒ కోటేశ్వరమ్మ, ఎఒ.రమేష్, పంచాయతీరాజ్ ఎఇ రమేష్‌బాబు, వెంపరాల సర్పంచి రాగమ్మ, బొమ్మనంపాడు సర్పంచి కోటేశ్వరమ్మ పాల్గొన్నారు.

మేదరమెట్ల : గ్రామంలో గురువారం నిర్వహించిన జన్మభూమి – మాఊరు కార్యక్రమంలో ప్రజలు 279 అర్జీలు సమర్పించారు. వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు వివరణ ఇచ్చారు. మండల తహశీల్దార్ ఎస్.శివనాగిరెడ్డి, ఇఒఆర్‌డి జె.లక్ష్మీకాంత్, ఉన్నత పాఠశాల హెచ్‌ఎం రావి ఝాన్సీలక్ష్మీబాయి, ఎఒ బి.ప్రసాదరావు, ఎపిఎం పి.దేవరాజ్, ఎపిఒ గాయత్రి, వైద్య శాఖ, ఐసిడిఎస్ వారి ఆధ్వర్యంలో సామూహిక సీమంతాలు జరిపారు. సూపర్‌వైజర్ కె.ఇందిరా, కె.దేవసేన, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే ముందు వేడుకోలు

బల్లికురవ: తాము సాగుచేసుకుంటున్న భూములను ఆన్‌లైన్ చేయాలని కూకట్లపల్లి గ్రామానికి చెందిన దళితులు గురువారం జరిగిన జన్మభూమి కార్యక్రమంలో ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్‌కు మొరపెట్టుకున్నారు. ఈ విషయమై స్పందించిన రవికుమార్ కలెక్టర్‌తో మాట్లాడి సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అనంతరం 35 మందికి రేషన్‌కార్డులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో తహశీల్దార్ ఎస్‌వి సుధాకరరావు, ఎంపిడిఒ ప్రద్యుమ్నకుమార్, ఎఇ మాధవరెడ్డి, ఇఒఆర్‌డి వెంకటస్వామి పాల్గొన్నారు.

పంగలూరు, సంతమాగలూరు మండలాల్లో అధికారుల నిలదీత

పంగులూరు : గత జన్మభూమిలో ఇచ్చిన సమస్యలను పరిష్కరించాలని ముప్పవరం గ్రామ ప్రజలు అధికారులను నిలదీశారు. ఆ గ్రామంలో గురువారం జన్మభూమి – మాఊరు కార్యక్రమం గురువారం జరిగింది. ఈ సంరద్భంగా పలువురు గ్రామస్తులు మాట్లాడుతూ నాలుగు జన్మభూముల నుండి పేదలకు ఇళ్ల స్థలాలు కావాలని మొరపెట్టుకుంటున్నా సమస్య పరిష్కారం గురించి అధికారులు ఆలోచించలేదని విమర్శించారు. 2007లో నిర్మించిన రక్షిత మంచినీటి ట్యాంక్ నుండి ఇంత వరకు ఒక్క చుక్క నీరు రాలేదని, పైపు లైన్లు వేయకపోవడం వల్ల ఆ పథకం మరుగున పడిపోతుందని ఎద్దేవా చేశారు. అధికారుల మాట విని మరుగుదొడ్లు నిర్మించుకున్న తమకు ఇంత వరకు బిల్లులు రాలేదని ఫిర్యాదు చేశారు. అనంతరం గ్రామంలోని విద్యార్థులకు ఉపకార వేతనాలు, రేషన్ కార్డులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచి పసుమర్తి వెంకాయమ్మ, ప్రత్యేక అధికారి శింగయ్య, ఎంపిడిఒ శ్యాంప్రసాద్, ఎంపిటిసి వలపర్ల భాస్కరరావు, పంచాయితీరాజ్ జెఇ రామ్‌కుమార్, పలు శాఖల ఉద్యోగులు పాల్గొన్నారు.

సంతమాగులూరు : ఫసల్‌బీమా పరిహారం ఇప్పించడంలో పూర్తిగా విఫలమయ్యారని మండలంలోని పరిటాలవారిపాలెం గ్రామ రైతులు అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పంచాయతీ కార్యాలయ ఆవరణలో జన్మభూమి – మాఊరు కార్యక్రమం గురువారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల ప్రత్యేక అధికారి ఎం.వెంకటేశ్వరరావు పాల్గొని రైతులతో చర్చించారు. డిక్లేర్ చేయడం వల్ల నష్టపరిహారం అందలేదని వ్యవసాయ అధికారి వరప్రసాద్ తెలిపారు. గ్రామాన్ని ఒక యూనిట్‌గా చేసి ఫసల్‌బీమాను అమలు చేయాలని రైతులు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సర్పంచి యాకోబు, ఎంపిపి ఎస్ ఏడుకొండలు, ఎంపిటిసి పేరయ్య, ఎంఇఒ కోటేశ్వరరావు, ఏపిఎం హనుమంతరావు, డిప్యూటీ తహశీల్దార్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

మన ఊర్లో సినిమాలు

అదంకి సినిమాలు

సత్యనారాయణ కళామందిర్	- ఎంసిఎ
శ్రీరామా టాకీస్	- టూ కంట్రీస్
విఎన్‌ఎస్	- హలో
మినీ విఎన్‌ఎస్ ఏ/సి	- ఒక్కక్షణం

దర్శి సినిమాలు

వెంకటేశ్వరులో	- హలో
శివశంకర్‌లో	- ఎంసిఎ
శ్రీనివాస్‌లో	- ఆక్సిజన్
భాస్కర్‌లో	- ఒక క్షణం

కార్మికుల హక్కుల కోసం ఐక్యపోరాటాలు

అద్దంకి : కార్మిక హకుల కోసం ఐక్య పోరాటాలు తప్పవని, ఈనెల 8, 9, 10 తేదీలలో కనిగిరిలో జరిగే సిపిఎం జిల్లా మహాసభలు జయప్రదం చేయాలని సిపిఎం నాయకులు సిహెచ్ గంగయ్య అన్నారు. పట్టణంలోని ఆర్‌టిసి బస్టాండ్ సమీపంలో అద్దంకి ఫ్రూట్స్ అండ్ మర్చంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కార్మికులతో గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గంగయ్య మాట్లాడుతూ ఈ నెల 8న కనిగిరిలో గొప్ప ప్రదర్శన, బహిరంగ సభ జరుగుతాయన్నారు. కార్యక్రమంలో వెంకటేశ్వర్లు, శ్రీనివాసరావు పాల్గొన్నారు.



నినాదాలు చేస్తున్న సిపిఎం నాయకులు

పంగులూరు : మండలం ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను కనిగిరిలో జరుగునున్న సిపిఎం జిల్లా మహాసభలలో చర్చించి వాటి పరిష్కారానికి పోరాటాలు చేయాలని సిపిఎం ఆధ్వర్యంలోని రౌండ్ టేబుల్ సమావేశం నిర్ణయించింది. స్థానిక సిపిఎం కార్యాలయంలో గురువారం జరిగిన ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో పలువురు వక్తలు ప్రసంగించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి రాయని వినోద్‌బాబు మాట్లాడుతూ సుబాబుల్ కర్రకు గిట్టుబాటు ధర కల్పించాలని, పోలిరెడ్డి ఎత్తిపోతల పథకం నిర్మాణాన్ని త్వరతిగతిన పూర్తిచేయాలని డిమాండ్ చేశారు. సిపిఐ నాయకుడు గొల్లపూడి వెంకటేశ్వర్లు మాట్లాడారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు మల్లారెడ్డి, రామారావు, సుబ్బారావు పాల్గొన్నారు.

దర్శి

మరుగుదొడ్డి వాడకం తప్పనిసరి

దర్శి : తప్రతి ఒక్కరూ మరుగుదొడ్డి వాడి తమ ఆత్మ గౌరవాన్ని కాపాడుకోవాలని మాజీ ఎంపిపి వెంకటరామయ్య అన్నారు. మండలంలోని రాజంపల్లి, చందలూరు, తూర్పువీరాయపాలెం గ్రామాలలో జన్మభూమి – మాఊరు కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా పలువురు ప్రజా ప్రతినిధులు, నాయకులు మాట్లాడారు. రాజంపల్లెలో విద్యార్థులతో చెంబు శవయాత్ర ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా నోడల్ అధికారి ఏఒ సంగమేశ్వరరెడ్డి మాట్లాడారు. చందలూరులో తహశీల్దార్ బి.సత్యనారాయణ మాట్లాడారు. కార్యక్రమాలలో ఎంపిడిఒ శ్రీనివాసరావు, ఎఇఒలు ప్రసాద్‌రావు, వేణుగోపాల్, శ్రీనివాసరావు, ఎపిఒ వెంకటరావు, ఎపిఎం మస్తాన్‌రావు, ఆయా గ్రామాల నాయకులు, పంచాయతీ కార్యదర్శులు, విఆర్‌ఒలు పాల్గొన్నారు.

కురిచేడు : 5వ విడత జన్మభూమి సందర్భంగా మండలంలోని ఆవులమంద గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద పి.అంకమ్మ అధ్యక్షతన గురువారం గ్రామసభ జరిగింది. స్వచ్ఛభారత్ ఆధ్వర్యంలో అధికారులు శవయాత్ర చేశారు. అనంతరం జరిగిన గ్రామసభలో ఎంఇఒ వస్త్రంనాయక్ మాట్లాడారు. కార్యక్రమంలో ఆయనతోపాటు ఆర్ఐ అరుణ, హౌసింగ్ ఎఇ నరసింహారావు, ఎపిఎం గోపాలకృష్ణ, ఎపిఒ వెంకటేశ్వర్లు, టిడిపి నాయకులు కిలారి కొండయ్య, గొట్టిపాటి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

మంత్రి శిద్దా ప్రత్యేక పూజలు

కురిచేడు : మండలంలోని పొట్లపాడు గ్రామంలో ఉన్న రామయోగి తాత దేవాలయం తిరునాళ్లలో భాగంగా మంత్రి శిద్దా రాఘవరావు గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కాకతీయ కమ్మ అన్నదాన సత్రం సందర్శించి, అక్కడి నిర్వాహకులను అభినందించారు. ఆయన వెంట దర్శి మార్కెట్ యార్డ్ చైర్మన్ సుబ్బారావు, వైస్‌చైర్మన్ ఎం.మస్తాన్‌వలీ, మండల టిడిపి అధ్యక్షులు కె.నాగరాజు, మాజీ అధ్యక్షులు కొండయ్య, నాయకులు బాలయ్య, వెంకటేశ్వర్లు, ఎన్.పెద్దిరెడ్డి, సునీల్ ఉన్నారు.

మహా పాదయాత్ర వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-అద్దంకి : పోలవరం ప్రాజెక్టును త్వరితిగతిన పూర్తిచేయాలని కోరుతూ ఈ నెల 7, 8, 9, 10 తేదీల్లో కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో మహా పాదయాత్ర చేపడుతున్నామని ఆ పార్టీ అద్దంకి నియోజకవర్గ ఇన్‌చార్జి ఎన్.సీతారామాంజనేయులు అన్నారు. పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మహాపాదయాత్ర వాల్‌పోస్టర్‌ను గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీతారామాంజనేయులు మాట్లాడారు. పిసిసి అధ్యక్షులు రఘువీరారెడ్డి ధవళేశ్వరం నుండి పోలవరం ప్రాజెక్టు వరకు పాదయాత్ర చేయనున్నారన్నారు. కార్యక్రమంలో పిసిసి మెంబర్ కె.సురేంద్రబాబు, కొరిశపాడు మండల అధ్యక్షులు డి.బసవయ్య, నాయకులు వెంకటరెడ్డి, సుబ్రమణ్యం, ఎన్.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

పలువురికి సన్మానం

అద్దంకి : పట్టణంలోని యుటిఎఫ్ కార్యాలయంలో సావిత్రిబాయి పూలే శతజయంతి ఉత్సావాల్లో భాగంగా రోటరీ క్లబ్ ఆఫ్ శింగరకొండ అధ్యక్షులు నర్రా శ్రీలక్ష్మి, సైన్స్ ఉపాధ్యాయురాలు, గురుకాయపాలెం పాఠశాల చెందిన సిహెచ్ హైమావతిని ఉపాధ్యాయలు గురువారం ఘనంగా సన్మానించారు. కార్యక్రమానికి యుటిఎఫ్ నాయకులు గోరంట్ల సుధారాణి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ జిల్లా నాయకులు సర్వేశ్వరరావు, బాబురావులు మాట్లాడారు. కార్యక్రమంలో చంద్రశేఖర్, కుమార్, యుటిఎఫ్ నాయుకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కూకట్లపల్లిలో ఇంటింటికీ టిడిపి

బల్లికురవ :మండలంలోని కూకట్లపల్లిలో స్థానిక శాసనసభ్యులు రవికుమార్ ఇంటింటికీ టిడిపి కార్యక్రమాన్ని చేపట్టారు. గ్రామ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు అంజిరెడ్డి, పి.సత్యనారాయణ, గోవిందరావు, నాయకులు పాల్గొన్నారు.

పచ్చ చొక్కాలకే సంక్షేమ పథకాలు

జన్మభూమి మా ఊరు సభల్లో ఊరురా నిలదీతలు

ప్రజాశక్తి-కనిగిరి టౌన్

సంక్షేమ పథకాలన్నీ అధికార పార్టీ వారికే అందుతున్నాయని, సామాన్యులకు ఎటువంటి ఫలాలు అందడం లేదని జన్మభూమిలో అధికారులను ప్రజలు నిలదీశారు. గురువారం నగర పంచాయతీ పరిధిలోని ఒకటో వార్డులో మూడో రోజు జన్మభూమి కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆ వార్డు ప్రజలు సామాజిక పెన్షన్లు, తాగునీటి సమస్యలపై అధికారులను, ప్రజాప్రతినిధులను నిలదీశారు. అధికారంలోకి వచ్చిన తరువాత నాలుగు విడతలుగా జన్మభూమి కార్యక్రమాలు నిర్వహించి ప్రజలకు చేసిందేమి లేదని, మళ్లీ ఐదో విడత జన్మభూమికి ఎలా వస్తారని ప్రజాప్రతినిధులను అధికార పక్షంలోని ద్వితీయ శ్రేణి నాయకులు ప్రజలతో కలిసి నిలదీశారు. అర్హత లేని సామాజిక పెన్షన్‌లను ఎలా మంజూరు చేశారని స్థానికులు ఎం. కొండారెడ్డి, తిరుపతమ్మలు అధికారులను నిలదీశారు. ఈ విషయమై నగర పంచాయతీ చైర్మన్ ఎస్.కె.చినమస్తాన్ మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా అర్హత గల వారిని గుర్తించి ప్రభుత్వ పథకాలను అందజేస్తున్నామని, దీనిలో వివక్షత చూపేదేమి లేదని, సమస్యలు ఉంటే వినతి పత్రాల ద్వారా ఆయా గ్రామ సభలలో తెలియజేయాలని పేర్కొన్నారు. నగర పంచాయతీ పరిధిలో ఇప్పటి వరకు జరిగిన మూడు రోజుల గ్రామ సభలో అత్యధికంగా ప్రజలు నీటి సమస్యపైనే నిలదీయటం పరిపాటిగా మారిపోయింది. ఈ కార్యక్రమంలో కమిషనర్ కెవి.పద్మావతి, కౌన్సిలర్, పి.దిల్షాద్ బేగం, వైస్ చైర్మన్ మనోహర్‌రావు, టిడిపి నాయకులు రహీంబాషా, పీర్ల మస్తాన్ వలితో పాటు వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

వెలిగండ్ల : మండలంలోని వెదుళ్ళచెరువు, పి.రాళ్ళపల్లి గ్రామాలలో గురువారం జన్మభూమి-మా ఊరు కార్యక్రమం నిర్వహించారు. ఈ సదర్భంగా గ్రామంలో విద్యార్థులందరు మరుగుదొడ్లు నిర్మించుకోవాలని ర్యాలీ నిర్వహించారు. కొత్తగా మంజూరైన రేషన్‌కార్డులను, విద్యార్థులకు స్కాలర్‌షిప్ చెక్కులు, రైతులకు ఈ-పాసు పుస్తకాలు, చంద్రన్న సంక్రాంతి కానుకలు అందజేశారు. ప్రజలు రేషన్‌కార్డుల కోసం, ఇతర సమస్యల కోసం అర్జీలు అందించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు శ్యామలా కాశిరెడ్డి, మండల ఉపాధ్యక్షులు గుంటక తిరుపతిరెడ్డి, ఎంపిపి ముక్కు జయరామిరెడ్డి, సింగిల్ విండో అధ్యక్షులు బీరం వెంకటేశ్వరరెడ్డి, ముత్తిరెడ్డి వెంకటరెడ్డి, సర్పంచయ్ కె రామయ్య, కాశయ్య, లక్ష్మయ్య, తహశీల్దార్ చంద్రావతి, ఎంపిడిఒ యజ్ఞేశ్వరరావు, ఇఒఆర్‌డి రామ్మోహనరెడ్డి, ఎఒ జైన్‌లాబ్దిన్, కరెంటు ఎఇ జిలానీ, ఆర్ఐ ప్రభాకర్, అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

సిఎస్‌పురం : గ్రామాలలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకే జన్మభూమి-మాఊరు కార్యక్రమం ప్రవేశపెట్టారని ఎంపిపి టి.పెద్ద అల్లూరయ్య తెలిపారు. మండలంలోని ఉప్పలపాడు, డిజిపేట గ్రామాలలో గురువారం జన్మభూమి-మాఊరు కార్యక్రమం జరిగింది. ఉప్పలపాడు గ్రామసభలో ఆయన అర్హులైన వారికి రేషన్‌కార్డులు, పెన్షన్‌లు పంపిణీ చేశారు. ఎస్‌సికాలనీ వాసులు స్మశానం కేటాయించాలని గత మూడు సంవత్సరాలు అధికారుల చుట్టూ తిరుగుతున్న ఇంతవరకు పట్టించుకోలేదని గ్రామసభలో తెలిపారు. డిజిపేట గ్రామ పంచాయతీలో అర్హులైన వారందరికి పక్కా గృహాలు, పెన్షన్లు, రేషన్‌కార్డులు పంపిణీ చేశారు. గ్రామ సర్పంచి గోదాసు బాలసుబ్బమ్మ, మాజీ ఎంపిటిసి జయరాములు తమ ఆర్థిక సహాయంతో గర్భిణులకు శ్రీమంతాలు నిర్వహించి ఉచితంగా చీరలు పంపిణి చేశారు. కార్యక్రమంలో తహశీల్దార్ వి.పుల్లారావు, ఎంపిడిఒ కె.శ్రీనివాసులు, ఉప్పలపాడు, డిజిపేట ఎంపిటిసిలు బి.వెంకటరత్నమ్మ, ఎం.గురవయ్య, డిటి వెంకటేశ్వర్లు, మండల ప్రత్యేక అధికారి చెంచురామయ్య, ఎపిఒ రాంబాబు, ఎపిఎం చిన్నయ్య, పంచాయతీరాజ్, ఎలక్ట్రిసిటీ, హౌసింగ్, ఆర్‌డబ్ల్యుఎస్ ఎఇలు మస్తాన్‌వలి, రామకోటి, రామనాథం, పవన్‌కుమార్, పశువైద్యాధికారి మున్నీర్, కుక్కల రమణయ్య, షేక్ అబ్దుల్లా ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

హనుమంతునిపాడు : వందేళ్లుగా పేదలు సాగుచేసుకుంటున్న భూములను వేరే వారి పేరు మీద ఆన్‌లైన్ చేశారని, భూములు ఆన్‌లైన్ చేయించుకోవాలంటే రెవెన్యూ అధికారులకు వేల రూపాయలల్లో డబ్బు ముట్ట జెప్పాల్సి వస్తుందని ముప్పాళ్ళపాడు జన్మభూమి గ్రామ సభలో రామాయపల్లి గ్రామస్తులు అధికారులను నిలదీశారు. గురువారం మండలంలోని ముప్పళ్లపాడు, విఆర్‌పురం గ్రామాలలో జన్మభూమి-మాఊరు కార్యక్రమాలు జరిగాయి. ప్రభుత్వం ఎస్‌సి కాలనీ అభివృద్ధి కోసం ప్రతియేటా సబ్‌ప్లాను నిధులు కేటాయిస్తున్నా రామాయపల్లి ఎస్‌సికాలనీలో ఇప్పటికి మట్టిరోడ్లు దర్శనమిస్తున్నాయన్నారు. కాలనీలో డీప్‌బోరు ఏర్పాటు చేసి ఇంటింటికి కుళాయి ఏర్పాటు చేశారే తప్ప సక్రమంగా 10 రోజులు కూడా నీరు రాలేదని అధికారులను నిలదీశారు. పేదల బతుకుదెరువు కోసం ప్రభుత్వం గతంలో అసైన్‌మెంటు భూములు మంజూరు చేస్తే ఇప్పుడు మండల రెవిన్యూ అధికారులు రికార్డులలో మీరు పేర్లు లేవంటూ ఇతరులకు ఆన్‌లైన్ చేశారని గ్రామస్తులు ఐజక్ ఆరోపించారు. కార్యక్రమంలో ఎంపిపి గాయం బలరామిరెడ్డి, వైస్‌ఎంపిపి వెంకటరెడ్డి, సర్పంచ్ పిచ్చిరెడ్డి, ఎంపిడిఒ కె మల్లిఖార్జునరావు, డిటి జగదీశ్వరరావు, విఆర్‌పురంలో నిర్వహించిన గ్రామసభలో రేషన్‌కార్డులు, సంక్రాంతి కానుకలు, అంగన్‌వాడీ అధ్వర్యంలో గర్భిణీ స్త్రీలకు సీమంతాలు నిర్వహించారు. కార్యక్రమంలో తహశీల్దారు సావిత్రిదేవి, సర్పంచ్ కెవి నారాయణ, జన్మభూమి కమిటి సభ్యులు రఘునాధకాశిరెడ్డి, ఎం నరసయ్య, బ్రహ్మాగౌడ్, మండల అధికారులు, ఐసిడిఎస్ సూపర్‌వైజరు రేణుక పాల్గొన్నారు.



అధికారులను నిలదీస్తున్న ప్రజలు



రేషన్ కార్డులు పంపిణీ చేస్తున్న కాశిరెడ్డి, తిరుపతిరెడ్డి



జన్మభూమి గ్రామసభలో అధికారులను నిలదీస్తున్న గ్రామస్తులు



బయ్యపురెడ్డికి నివాళులర్పిస్తున్న సిపిఎం నాయకులు

'బయ్యపురెడ్డి మృతి తీరని లోటు'

ప్రజాశక్తి-పామూరు

పుట్లూరి బయ్యపురెడ్డి మృతి వారి కుటుంబానికి తీరని లోటని సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు సయ్యద్ హనీఫ్ అన్నారు. గురువారం మార్కొండాపురం గ్రామంలో ఆయన మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బయ్యపురెడ్డి రైతు వ్యవసాయ కార్మిక సంఘాలు ఏర్పాటు చేసి ఆ సంఘానికి అండగా నిలిచారన్నారు. ఆయన ఉద్యమమే ఇంటి పేరుగా మారిందన్నారు. పుట్లూరి బయ్యపురెడ్డికి బదులు సంఘం బయ్యపురెడ్డిగా మారిపోయిందన్నారు. గతంలో సూరా పాపిరెడ్డి కమ్యూనిస్టు పార్టీ తరుపున పోటీ చేసిన సమయంలో బయ్యపురెడ్డి ఎంతో కృషి చేశారన్నారు. వారి కుటుంబానికి సిపిఎం అండగా ఉంటుందని ఆయన తెలిపారు. ఈ నివాళులర్పించిన వారిలో సిపిఎం మండల కార్యదర్శి కె.మాల్యాద్రి, బి.నాగేశ్వరరావు, బంధువులు పాల్గొన్నారు.

పదవికి న్యాయం చేస్తా..

ప్రజాశక్తి-పామూరు

నాయీ బ్రాహ్మణ సంఘం జిల్లా ఉపాధ్యక్షులుగా పదవీ బాధ్యతలు ఇచ్చినందుకు ఆ సంఘానికి న్యాయం చేస్తానని జిల్లా ఉపాధ్యక్షులు పసుపులేటి నారాయణ తెలిపారు. గురువారం విలేకర్లతో మాట్లాడుతు సంఘాన్ని బలోపేతానికి క్రమశిక్షణతో పని చేస్తానన్నారు.

అందరిని కలుపుకొనిపోయి సంఘం అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. తనను గుర్తించి పదవి ఇచ్చిన జిల్లా ప్రధానకార్యదర్శి నిడమానూరి రమేష్‌కు అభినందనలు తెలియజేశారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు మిరియాల రాఘవ, ఎ.నారాయణ, తిరుపతయ్య, టి.హజరత్, ఆర్ నారాయణస్వామి, టి.తిరుపతయ్య, పి.సుబ్బారావు, జి.మనోజ్‌లు పాల్గొన్నారు.

విగ్రహాల ఏర్పాటుకు స్థలం పరిశీలన

ప్రజాశక్తి-పామూరు

మాజీ ముఖ్యమంత్రి టిడిపి వ్యవస్థాపకులు ఎన్‌టి రామారావు, కనిగిరి మాజీ శాసనసభ్యులు ఇరిగినేని తిరుపతినాయుడు జ్ఞాపకార్థంగా విగ్రహాలు ఏర్పాటుకు గురువారం కనిగిరి శాసనసభ్యులు కదిరి బాబూరావు స్థలం పరిశీలించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కందుకూరు రోడ్డులోని హైవే రోడ్డు వద్ద స్థలం ఏర్పాటు చేస్తామన్నారు. ఫిబ్రవరి 12వ తేది నాటికి విగ్రహాలు ఏర్పాటు చేస్తామన్నారు. ఈ స్థల పరిశీలన కార్యక్రమంలో ఎఎంసి చైర్మన్ దారపనేని చంద్రశేఖర్, ఎంపిపి ఆవుల నాగేశ్వరరావు, సర్పంచి డివి మనోహర్, కావేటి సుబ్బయ్య, జయరామిరెడ్డి, జి.వెంకటేశ్వర్లు, మాల్యాద్రి, నరసింహారావు, రోశయ్య, ఖాదర్‌మొహిద్దీన్‌లు పాల్గొన్నారు.



విగ్రహాల ఏర్పాటుకు స్థలం పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

కనిగిరిలో సిపిఎం మహాసభల ఏర్పాట్లు

ప్రజాశక్తి-కనిగిరి

సిపిఎం 12 జిల్లా మహాసభలు ఈనెల 8,9,10 తేదీల్లో జరిపేందుకు సిద్ధం చేసినట్లు జిల్లా సిపిఎం కార్యదర్శి పూనాటి ఆంజనేయులు తెలిపారు. గురువారం స్థానిక సుందరయ్య భవనంలో పీసీ కేశవరావు అధ్యక్షతన జరిగిన మహాసభల సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 8న మూడు వేల మందితో భారీ ర్యాలీ జరగనుందని, ర్యాలీ అనంతరం స్థానిక తాలుకా కార్యాలయ ఆవరణలో బహిరంగ సభ జరుగుతుందని ఆయన తెలిపారు.

ఈ సభకు కేంద్ర కమిటీ కార్యదర్శి వర్గ సభ్యులు వి.శ్రీనివాసరావుతో పాటు కేంద్ర, రాష్ట్ర విభాగం నుంచి వై.వెంకటేశ్వరరావు, డి.సుబ్బారావులు పాల్గొని ప్రసంగిస్తారని తెలిపారు. 9న మూడు వంద మంది ప్రతినిధులతో సభ జరగుతుందని, 10న నూతన కమిటీ, కార్యదర్శి ఎంపిక జరుగుతుందని అన్నారు. ఈ మహాసభలు వెనుక బడిన కనిగిరి ప్రాంత అభివృద్ధిపై చర్చ జరుగుతుందన్నారు. పశ్చిమ ప్రకాశంలో వెనుక బడిన కనిగిరి నియోజకవర్గానికి అత్యధిక నిధులు కేటాయించి వెలుగొండ, పాలేరు వంటి ప్రాజెక్టులను త్వరగతిన పూర్తి చేసేందుకు ప్రభుత్వం చొరవ చూపాలని వారు డిమాండ్ చేశారు.

ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సయ్యద్ హనీఫ్, పిల్లితిప్పారెడ్డి, ఎస్‌కె.మాబుతో పాటు వివిధ సంఘాల నాయకులు బడుగు వెంకటేశ్వర్లు, ఆర్.మాలకొండయ్య, కె.మాల్యాద్రి, ఊసా వెంకటేశ్వర్లు, ఎ.నారాయణ, కార్యకర్తలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జిల్లా కార్యదర్శి పూనాటి ఆంజనేయులు

ఇష్టానుసారంగా గ్రామసభలు

ప్రజాశక్తి-సిఎస్‌పురం

అధికారులు, నాయ కులు ఇష్టానుసారంగా తమకు అనుకూలమైన ప్రాంతాలలో జన్మభూమి గ్రామసభలు ఏర్పాటు చేసుకోవడం దారుణమని డిజిపేట గ్రామానికి చెందిన ఎం వెంకటకొండయ్య ఒక ప్రకటనలో తెలిపారు. డిజిపేట గ్రామంలో పంచాయితీ కార్యాలయం వద్ద జన్మభూమి కార్యక్రమం ఏర్పాటు చేయకుండా వారికి అనుకూలమైన చోట ఏర్పాటు చేశారని తెలిపారు. దీనివల్ల చాలామంది ప్రజలు దరఖాస్తులిచ్చుకునేందుకు జన్మభూమి కార్యక్రమం వద్దకు వెళ్లేందుకు ఇబ్బందిగా వెళ్లినట్లు తెలిపారు. ఈ విషయం పై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినట్లు చెప్పారు.

ర్యాలీపై దాడికి ఖండన

ప్రజాశక్తి-ఉలవపాడు

మహారాష్ట్రలోని పూణే సమీపంలోని కోరేగావ్ సమీపంలో భీమ్‌కోరేగావ్ పోరాటానికి 200 ఏళ్ళు నిండిన సందర్భంగా జరిగిన ప్రదర్శనపై హిందు మతోన్మాద సంస్థలైన హిందువక్త, అగిది, భారతీయ రక్షామాతా రాష్ట్రీయా అభియాన్‌లు దాడి చేయడాన్ని అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఆర్.మోహన్ తీవ్రంగా ఖండించారు. హిందు మతోన్మాద సంస్థలను నిషేధించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ దాడిలో ప్రాణాలు కోల్పోయిన దళిత యువకుడు రాహూల్ పతాంజలి కుటుంబాన్ని ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

గర్భిణులకు సీమంతాలు

వలేటివారిపాలెం : మండలంలోని పోకూరు గ్రామంలో స్త్రీశిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గర్భిణులకు గురువారం సీమంతాల కార్యక్రమాలు నిర్వహించారు. అదే విధంగా చిన్నారులకు అక్షరభ్యాసం చేయించారు. గర్భిణులు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. కార్యక్రమంలో జెడ్పిటిసి ఘట్టమనేని వీరమ్మ, ఐసిడిఎస్ పర్యవేక్షకురాలు విక్టోరియా రాణి, మండల ప్రత్యేకాధికారి నాగమల్లేశ్వరరావు, డాక్టర్ మైత్రేయి, ఎండిఓ విజయశేఖర్, సర్పంచ్ ఘట్టమనేని వెంకటేశ్వర్లు, ఘట్టమనేని సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

జన్మభూమితో ఒరిగిందేంటి?

జన్మభూమి మాఊరు సభల్లో విమర్శలు, అధికారుల నిలదీతలు



మాట్లాడుతున్న ఎమ్మెల్యే స్వామి

ప్రజాశక్తి-టంగుటూరు

నాలుగు విడతల్లో జన్మభూమి వల్ల తమ గ్రామానికి వరిగిందేమి లేదని సూరారెడ్డపాలెం గ్రామస్తులు విమర్శించారు. మండలంలోని సూరారెడ్డిపాలెం గ్రామ పంచాయతీలో సర్పంచి మొలకలపల్లి రమణమ్మ అధ్యక్షతన ఐదో విడత జన్మభూమి మాఊరు కార్యక్రమం గురువారం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఐఎఫ్ఎస్ అధికారి అనీల్‌కుమార్‌మౌర్య, వెలిగొండ ప్రాజెక్టు డిప్యూటీ కలెక్టర్ ఉమాదేవి, జిల్లా జడ్పి డిప్యూటీ సిఇఓ సాయికుమారి, ఎంపిపి చదలవాడ చంద్రశేఖర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా డెంగ్యూ జ్వరాలు, తాగునీరు, ప్రభుత్వ పథకాల అమలుతీరుపై ప్రజలు నీలదీశారు. వైఎస్ ఎంపిపి మొలకలపల్లి శైలజ, ఉపసర్పంచి మొలకలపల్లి కోటేశ్వరరావు గ్రామాల్లో డెంగ్యూ జ్వరాలు వచ్చి ఇబ్బందిపడుతున్నా మీరు ఎందుకు పట్టించుకోలేదని అధికారులు ప్రశ్నిస్తే ఎంపిడిఓ సి.హనుమంతరావు జ్వరాలు సమస్య తమ దృష్టికి రాలేదని, వచ్చి ఉంటే శాఖాపరంగా చర్యలు తీసుకునేదని తప్పించుకునే ప్రయత్నం చేశారు. డిప్యూటీ కలెక్టర్ ఉమాదేవి జోక్యం చేసుకుని ఈ విధంగా అధికారులు వ్యవహరిస్తే అధికారులపై బాధ్యతాయుతంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఎంపిపి చదలవాడ చంద్రశేఖర్ మాట్లాడుతూ నెల రోజుల్లో తాగునీటి, రైల్వేగేటు సమస్య తక్షణమే పరిష్కరిస్తామన్నారు. అర్హులందరికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందిస్తామని అన్నారు. మల్లవరప్పాడులో జరిగిన జన్మభూమి మాఊరు సభలో తాగునీరు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుతీరుపై అధికారులను గ్రామస్తులు ప్రశ్నించారు. కార్యక్రమంలో తహాశీల్దార్ ఎం.రాజ్యలక్ష్మి, ఎంఇఒ చెంచుపున్నయ్య, పశు వైద్యాధికారులు అరుణ, సుధీర్, జన్మభూమి కమిటి సభ్యులు కామన విజయ్‌కుమార్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

కొండపి : మండలంలోని చోడవరం, గోగినేనివారిపాలెం గ్రామాలలో జరిగిన జన్మభూమి – మా ఊరు గ్రామసభలో కొండపి శాసన సభ్యులు డోలా బాలవీరాంజనేయస్వామి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. గోగినేనివారిపాలెంలో సిమెంటు రోడ్ల నిర్మాణానికి రూ.90లక్షలు మంజూరయ్యాయని, ఇంకా రూ.20 లక్షలు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా రేషన్ కార్డులు, విద్యార్థులకు స్కాలర్ షిప్‌లు, సంక్రాంతి కానుకలు పంపిణీ చేశారు. చోడవరంలో వివిధ సమస్యలపై 23 అర్జీలు, గోగినేనివారిపాలెంలో 7 అర్జీలు అందాయి. ఈ కార్యక్రమంలో ఎఎంసి చైర్మన్ జి.రామయ్య, ఎంపిపి డి.రత్తమ్మ, వైస ఎంపిపి రావిపాటి మదుసూదనరావు, మండల పార్టీ అధ్యక్షుడు బొడ్డపాటి యలమందనాయుడు, చింతల ఎస్‌పోర్టు అధినేత చింతల వెంటకేశ్వర్లు, తమ్ముడు సర్పంచి చింతల సుబ్బారావు, ప్రత్యేక అధికారి ఉమాదేవి, డిఎల్‌పిఒ ఉదయబాస్కర్‌రావు, ఎంపిడిఒ ఎ.ప్రభాకర్, తహశీల్దార్ శ్రీశిల్ప, సిడిపిఒ కె.కృష్ణకుమారి, మండల స్థాయి అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



జాబ్‌కార్డులను పంపిణీ చేస్తున్న డిప్యూటి తహాశీల్దార్

లింగసముద్రం : మండలంలోని ముత్యాలపాడు, మేదరమెట్లపాలెం గ్రామాలలో 5వ విడత జన్మభూమి – మా ఊరు కార్యక్రమం గురువారం నిర్వహించారు. ముత్యాలపాడు గ్రామంలో డిప్యూటి తహశీల్దార్ వెంకటేశ్వరరావు సభా కార్యక్రమాన్ని నిర్వహించి చంద్రన్న కానుకలను ఉపాధి హామీ కార్డులను, స్కాలర్‌షిప్‌లను పంపిణీ చేశారు. గ్రామంలో బిసిలకు సంబంధించిన శ్మశాన వాటిక, ఆక్రమణలకు గురైన విషయం అధికారులకు తెలియజేసినప్పటికీ చర్యలు తీసుకోవడం లేదంటూ జన్మభూమి కార్యక్రమంలో అధికారులకు ఫిర్యాదు చేశారు. వెంటనే చర్యలు తీసుకుంటామని డిప్యూటీ తహశీల్దార్ చెప్పారు. మేదరమెట్లపాలెం గ్రామంలో ఎంపిడిఒ మహాలక్ష్మి దృష్టికి పలు సమస్యలను గ్రామస్తులు తీసుకొచ్చారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి రమేష్, ముత్యాలపాడు ఎంపిటిసి, మండల స్థాయి అధికారులు తెలుగుదేశం పార్టీ నాయకులు చెంచయ్య, సుబ్బులునాయుడు, మాజీ సర్పంచ్ బి.శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

పాఠశలను పునరుద్ధరించాలని డిమాండ్

గుడ్లూరు : రద్దు చేసిన పాఠశాలను పునరుద్ధరించాలని మండలంలోని దారకానిపాడు ఎస్‌సి కాలనీకి చెందిన 20 కుటుంబాల దళితులు జన్మభూమి అధికారులను డిమాండ్ చేశారు. జన్మభూమి– మా ఊరు సభలు మండలంలోని దారకానిపాడు, పూరేటిపల్లి గ్రామాల్లో ఎంపిడిఓ శ్రీనివాసులు, తహశీల్దార్ ఇంధిరాదేవి అధ్యక్షతన గురువారం నిర్వహించారు. దారకానిపాడులో వివిధ సమస్యలపై 36 అర్జీలు వచ్చాయి. ఈ సమస్యలపై తక్షిణం పరిష్కారం చేయడానికీ కృషి చేస్తామని స్పెషల్ ఆఫీసర్ నాగరాజు తెలిపారు. పూరేటిపల్లిలో 72 మంది విద్యార్థులకు ఉపకారవేతనం కింద రూ.86400 విలువైన చెక్కులు అందజేశారు. చంద్రన్న బీమా పథకం నుంచి ఒకరికి రూ.2లక్షలు, మరొకరికి రూ.30వేలు బాధిత కుటుంబాలవారికి చెక్కులు అందించారు. రుణమాఫీ కింద 10 మంది రైతులకు రుణమాఫీ పత్రాలు అందజేశారు. ఫించన్‌లు, రేషన్‌కార్డులు మంజూరు చేయాలని పది మంది వినతిపత్రాలు అందజేశారు. డాక్టర్ సందీప్, ఎంఇఓ సి.కల్లయ్య, ఎపిఎం కృష్ణారావు, ఉద్యానవన శాఖ ప్రతినిధి వెంకట్రావు, ఆర్‌డబ్ల్యూఎస్ ఎఇ రమేష్, ఇరిగేషన్ ఎఇ మనోహర్, పిఆర్ జెఇ జయరావు, ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు జయలక్ష్మి, పార్వతిబాయ్, గ్రామ సర్పంచులు తేజశ్వినీ, కాకర్ల బసవయ్య పాల్గొన్నారు.

ఉలవపాడు : ప్రతి ఒక్కరు మరుగుదొడ్డిని నిర్మించుకోవాలని జాయింట్ కలెక్టర్ నాగలక్ష్మి తెలిపారు. గురువారం నాడు భీమవరం గ్రామ పంచాయతీలో జరిగిన జన్మభూమి – మా ఊరు కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. గ్రామీణ ప్రాంత ప్రతి కుటుంబాల వారు మరుగుదొడ్లు నిర్మించుకోవాలని, ఆరుబయట మలవిసర్జన చేయరాదన, ప్రభుత్వ పథకాలన్నింటిని సద్వినియోగం చేసుకోవాలని ఆమె తెలిపారు. ఐసిడిఎస్ ఆధ్వర్యంలో చిన్నారులకు మహిళా అధికారులు అన్నప్రాసన చేశారు. ఈ కార్యక్రమంలో కందుకూరు ఆర్‌డిఓ మల్లికార్జున, మండల ప్రత్యేకాధికారి రఫీమహ్మద్, ఎంపిడిఓ ప్రభాకర్‌బాబు, తహశీల్దార్ పద్మావతి, ఎంఇఓ కోటేశ్వరరావు, సిడిపిఓ ఉమ, ఆర్‌డబ్ల్యూఎస్ ఎఇ రాజశేఖర్, హెచ్‌ఓ ఆదిరెడ్డి, ఎఓ కిషోర్‌బాబు, వైద్యాధికారి డాక్టర్ బ్రహ్మయ్య, ఎంపిపి జి.చిన్నమ్మి, జెడ్పిటిసి సభ్యురాలు ఎం.పద్మావతి, సర్పంచ్ మురళీ, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

వలేటివారిపాలెం : మరుగుదొడ్ల బిల్లులు చెల్లించాలని పోకూరు, గ్రామప్రజలు అధికారులను నిలదీశారు. ప్రజల సమస్యలు పరిష్కరించకుండా గ్రామ సభలు పెట్టడం వలన ప్రయోజనం ఏమిటంటూ ప్రశ్నించారు. మండలంలోని పోకూరు, శింగమనేనిపల్లె గ్రామాల్లో ఎంపిడిఓ పర్రె విజయశేఖర్, తహశీల్దార్ సుబ్బారావు, ఆధ్వర్యంలో గురువారం జన్మభూమి గ్రామ సభలు జరిగాయి. పోకూరులో నీటి సమస్య కూడా తీవ్రంగా ఉందని మాజీ డీలర్ బ్రహ్మయ్య అధికారులను నిలదీశాడు. పోకూరు చెరువుకు నీటి సరఫరా జరిగే ప్రాంతంలో చెక్‌డ్యామ్ కట్టడం వలన తాము తీవ్రంగా నష్టపోతున్నామని, అధికారులు వెంటనే సమస్యను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం ప్రత్యేకాధికారి నాగమల్లేశ్వరరావు మాట్లాడుతూ సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్ళి పరిష్కరించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి ఘట్టమనేని వీరమ్మ, గ్రామ సర్పంచ్ ఘట్టమనేని వెంకటేశ్వర్లు, టిడిపి నాయకులు ఘట్టమనేని సుబ్బారావు,ఘట్టమనేని చెంచురామయ్య, ఎంపిపి బండారు మాధవి, శింగమనేనిపల్లి సర్పంచ్ గరికపాటి సురేంద్ర, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపిపి చదలవాడ చంద్రశేఖర్

జరుగుమల్లి : మండలంలోని తూమాడు, పాలేటిపాడు గ్రామాలలో గురువారం 5వ విడత జన్మభూమి కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్వామి చంద్రన్న బీమా రూ.2లక్షలు విలువ చేసే చెక్కును గద్దె శ్రీనివాసరావుకు పంపిణీ చేశారు. చంద్రన్నకానుక, చంద్రన్న స్కాలర్‌షిప్‌లు ఆయన అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి పోటు పద్మావతి, ఎంపిడిఓ విజయలక్ష్మి. మండల టిడిపి కన్వీనర్ పోకూరి రవీంద్రబాబు, నాయకులు కనపర్తి శ్రీనివాసరెడ్డి, వెలుగు ఎపిఎం గోపినాథ్, పలువురు అధికారులు, మండలంలోని నాయకులు పాల్గొన్నారు.

పొన్నలూరు : మండలంలో భోగనంపాడు, రాజోలుపాడు, వెంకుపాలెం గ్రామాలలో గురువారం 5వ విడత జన్మభూమి – మా ఊరు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిపి వీరకుమారి రేషన్‌కార్డులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ పి.పద్మజ, తహశీల్దార్ ఎస్‌కె.మహ్మద్ హుస్సేన్, మండల పార్టీ అధ్యక్షులు కె.శ్రీనివాసరావు, మండవ ప్రసాద్, ఎంపిటిసి పల్నాటి వెంకటేశ్వరరెడ్డి, సర్పంచి, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన

ప్రజాశక్తి-కందుకూరు

కందుకూరు పట్టణంలోని 9వ వార్డులో పలు అభివృద్ధి కార్యక్రమాలకు జిల్లా కలెక్టర్ వి.వినయ్‌చంద్, ఎమ్మెల్యే పోతుల రామారావు గురువారం శంకుస్థాపన చేశారు. రూ.66లక్షల వ్యయ అంచనాలతో నిర్మించనున్న సిమెంట్ రోడ్లు, డ్రైన్ల నిర్మాణ పనులకు భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. శివరాం ఇంటి వెనుక, కోటారెడ్డినగర్‌లో జరిగిన భూమి పూజ కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మొక్కలను జిల్లా కలెక్టర్ నాటారు. మాజీ శాసనసభ్యులు డాక్టర్ దివి శివరాం, పట్టణ టిడిపి అధ్యక్షులు పిడికిటి వెంకటేశ్వర్లు, మాజీ ఎమ్మెల్యే కసుకుర్తి ఆదెన్న, టిడిపి నాయకులు ఉప్పుటూరి శ్రీనివాసరావు, ఉన్నం వీరాస్వామి, కొడాలి కోటేశ్వరరావు, జిల్లా తెలుగు యువత అధ్యక్షులు తానికొండ ఆంజనేయులు, ఆర్‌డిఓ మల్లికార్జున, మున్సిపల్ కమీషనర్ సిహెచ్.శ్రీనివాసన్, ఎఇ పద్మజ, సోమినేని



మొక్కలు నాటుతున్న జిల్లా కలెక్టర్ వినయ్‌చంద్

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

ప్రజాశక్తి-కందుకూరు

కందుకూరు పట్టణంలో శుక్రవారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు పట్టణ ఎఇ మధుబాబు చెప్పారు. విద్యుత్ లైన్ల మార్పు చేస్తున్నందున పట్టణంలోని రెవెన్యూ కాలనీ, ప్రకాశం కాలనీ, సిటిఆర్ఐ ప్రాంతాల్లో గురువారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు చెప్పారు. ఈ అసౌకర్యానికి సహకరించాలని కోరారు.



పుస్తకాలు అందజేస్తున్న గ్రంథపాలకురాలు

గ్రంథాలయాలకు పుస్తకాలు అందజేత

ప్రజాశక్తి-ఉలవపాడు

గ్రంథాలయ సంస్థలో ఉద్యోగంలో చేరి 25 ఏళ్లు పూర్తయిన సందర్భంగా జిల్లాలోని ఐదు గ్రంథాలయాల్లో పుస్తకాలు అందజేస్తున్నట్లు కొత్తపట్నం శాకా గ్రంథాలయ పాలకులరాలు కాళహస్తి సంపూర్ణమ్మ తెలిపారు. గురువారం ఉలవపాడు శాఖా గ్రంథాలయానికి రూ.7వేలు విలువగల 75 నవలలను బహుకరించారు. ఈ సందర్భంగా ఉలవపాడు మహిళా మండలి, వాసవి క్లబ్ వనిత, గ్రంధపాలకులు దాసరి కోటేశ్వరరావు ఆమెకు శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్యవైశ్య మహిళా విభాగ కార్యవర్గ సభ్యురాలు బాపనపల్లి సీతారావమ్మ, వాసవిక్లబ్ రీజియన్ సెక్రటరీ బాపనపల్లి లక్ష్మి ప్రసన్న, కార్యదర్శి తూనుగుంట హేమలత, వి.రాజ్యలక్ష్మి, పి.అరుణ, ఉపాధ్యాయురాలు కృష్ణకుమారి, బాపనపల్లి సత్యవతి, డి.రాధ, పద్మ, తదితరులు పాల్గొన్నారు.

బీమా నగదు పంపిణీ

ప్రజాశక్తి-లింగసముద్రం

రాళ్ళపాడు గ్రామానికి చెందిన జింకల నరసింహరావు (49) మృతి చెందడంతో ఆయన కుటుంబ సభ్యులైన నామిని బోడి అనూషాకు రూ.5వేల బీమా నగదును మండల టిడిపి ప్రధాన కార్యదర్శి జెడ్పిటిసి సలహాదరుడు పూరిమిట్ల గురునాధం గురువారం అందజేశారు. రూ.1.95లక్షలు నగదును త్వరలోనే నామిని అకౌంట్‌లోకి జమ చేస్తామని బీమా మిత్ర జయమ్మ తెలిపారు.

మహాసభలను జయప్రదం చేయాలి

ప్రజాశక్తి-గుడ్లూరు

ఈనెల 8,9,10వ తేదీల్లో నిర్వహించే సిపిఎం 12వ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని పార్టీ ఏరియా కమిటీ సభ్యులు జివిబి.కుమార్ గురువారం తెలిపారు. . మండల సిపిఎం కార్యదర్శి మద్దిశెట్టి జాలయ్య అధ్యక్షతన స్థానిక వల్లెపు నరసింహం హాలులో మండల కార్యకర్తల సదస్సు గురువారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకే మహాసభలు ఏర్పాటు చేశారన్నారు. నరసాపురం సిపిఎం కార్యదర్శి పూసల పాలయ్య, డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కె.వెంకయ్య, మండల సిఐటియు కార్యదర్శి జి.సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

బెల్టు షాపుల్లో తనిఖీ

ప్రజాశక్తి-టంగుటూరు

అనధికారికంగా మద్యం అమ్మితే జైలు శిక్ష తప్పదని బెల్లు షాపు నిర్వాహకులకు ఎస్ఐ సిడిమాను వెంకటేశ్వర్లు కౌన్సిలింగ్ ఇచ్చారు. మండల కేంద్రమైన పోతిన చెంచయ్యవెస్ట్ కాలనీలో గురువారం తెల్లవారుజామున బెల్టు షాపులను తనిఖీ చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోనే టంగుటూరు పంచాయతీతో పాటు మిగిలిన ప్రాంతాల్లో అనధికారంగా యథేచ్ఛగా బెల్టు షాపులు నిర్వహిస్తున్నారని పక్కా సమాచారం ఉందని అన్నారు. అనధికారికంగా మద్యం అమ్మకాలు జరిపితే నిర్వాహకులు జైలు శిక్ష తప్పదన్నారు. ప్రభుత్వం గుర్తింపు పొందిన లైసెన్సు షాపులోనే మద్యం అమ్మకం జరగాలన్నారు. నిబంధనలకు విరుద్ధంగా చిల్లీస్, కబాలి, చందమామ రెస్టారెంట్లలో మద్యం అమ్మకాలు జరుగుతున్నాయని సమాచారం ఉందని అన్నారు. జిల్లా అధికారుల ఆదేశాల మేరకు రెస్టారెంట్లపై దాడి చేసి కేసు నమోదు చేస్తామన్నారు. కార్యక్రమంలో ఎఎస్ఐ దుర్గాప్రసాద్, అనీల్, రవి పాల్గొన్నారు.

ఆధార్ సేవా కేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి-మార్కాపురం

మార్కాపురం పట్టణంలోని భారతీయ స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రధాన శాఖలో ఆధార్ సేవా కేంద్రాన్ని గురువారం ప్రారంభించారు. ఈ కేంద్రం ద్వారా ఆధార్‌లో తప్పులు సవరణలతో పాటు చేర్పులకు అవకాశం ఉంటుందన్నారు. ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని చీఫ్ మేనేజర్ సిఎన్‌వి.సుధాకరరావు కోరారు. కార్యక్రమంలో డిప్యూటి బ్రాంచి మేనేజర్ సిహెచ్.శశికుమార్, మేనేజర్ కె.ఓబులరెడ్డి, అకౌంటెంట్ టి.ఆర్.బాబు, సీనియర్ స్పెషల్ అసిస్టెంట్ జి.చెన్నకేశవ, సిబ్బంది పాల్గొన్నారు.

నైపుణ్యంతోనే ఇంజినీరింగ్‌కు సార్థకత

ప్రజాశక్తి-మార్కాపురం



మాట్లాడుతున్న ఆదిమూలపు

నైపుణ్యం లేని ఇంజనీరింగ్ విద్య వ్యర్థమని డాక్టర్ శామ్యూల్ జార్జి ఇంజనీరింగ్ కళాశాల సాంకేతిక సలహాదారులు, సంతనూతలపాడు ఎమ్మెల్యే డాక్టర్ ఆదిమూలపు సురేష్ అన్నారు. స్థానిక జార్జి ఇంజనీరింగ్ కళాశాల కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో 'డేటా సైన్స్' అనే అంశంపై రెండు రోజుల పాటు నిర్వహించే సదస్సు గురువారం ఆయన ప్రారంభించారు. రెండు రోజుల పాటు నిర్వహించే సదస్సుకు డాక్టర్ ఎన్.వి.గణపతిరాజు, 10టి గోల్డ్ మెడలిస్ట్ మహన్ రిసోర్స్‌గా వ్యవహరించనున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ ఆదిమూలపు సురేష్ మాట్లాడుతూ విద్యార్థుల్లో ఈ నైపుణ్యాలు పెంపొందించేందుకు ఇలాంటి సదస్సులకు అత్యంత ప్రాధాన్యతగా జార్జి విద్యా సంస్థలు కల్పిస్తున్నాయన్నారు. . సదస్సు కన్వీనర్ సిఎస్ఇ విభాగాధిపతి డాక్టర్ పి.పి.సాధునాయక్ మాట్లాడారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ వై.ఈశ్వరరావు, వైస్ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సిహెచ్.రాజబాబు, డీన్ అకడమిక్ ప్రొఫెసర్ ఎం.మస్తానయ్య, వివిధ విభాగాధిపతులు, సిఎస్ఇ సీనియర్ ఫ్యాకల్టీస్, ప్రొఫెసర్ సుబ్బారెడ్డి, అనంతరావు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అవగాహన సదస్సు

ప్రజాశక్తి-మార్కాపురం

స్థానిక కిట్స్ ఇంజనీరింగ్ కాలేజిలో బిటెక్ సివిల్ విభాగపు రెండవ, మూడవ, చివరి ఏడాది విద్యార్థులు కోసం రెండు రోజుల పాటు నిర్వహించిన అవగాహన సదస్సు గురువారం ముగిసింది. ఆ కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ అన్నా క్రిష్ణ చైతన్య మాట్లాడుతూ కాంక్రీట్ టెక్నాలజీపై అవగాహన అవసరమన్నారు. హైదరాబాద్‌లోని ప్రముఖ కంపెనీ 'మెయిల్' ప్రాజెక్టు మేనేజర్ ఓ.శశికుమార్ రిసోర్స్‌పర్సన్‌గా హాజరయ్యారు. విద్యార్థులకు కాంక్రీట్ టెక్నాలజిలో నూతన విధానాలను, రీసైక్లింగ్ ఆఫ్ అగ్రిగేట్స్, స్పెషల్ టైప్స్ ఆఫ్ కాంక్రీట్, క్వాలిటీ కంట్రోల్ టెస్ట్ ఆన్ డిఫరెంట్ స్టేజెస్ ఆఫ్ కాంక్రీట్, కాంక్రీట్ గ్రేడ్‌ల గురించి అవగాహన కల్పించారు

పాఠశాలలో పోటీ పరీక్షలు ప్రారంభం

ప్రజాశక్తి-యర్రగొండపాలెం



మాట్లాడుతున్న జోబ్

ఏపి గిరిజన గురుకుల కార్యదర్శి దేవర వాసు ఆదేశాల మేరకు గురుకుల పాఠశాలలో జరుగుతున్న ఆంగ్లంలో స్పెల్-బీ, సైన్స్ ఒలంపియాడ్, మ్యాథ్స్ ఒలంపియాడ్ కార్యక్రమాల పోటీలు గురువారం ప్రారంభమయ్యాయి. జోనల్ కో ఆర్డినేటర్ శామ్యూల్ జోబ్ ప్రారంభించారు. శామ్యూల్ జోబ్ మాట్లాడుతూ గిరిజన విద్యార్థుల్లో దాగి ఉన్న ఆంగ్లభాష నైపుణ్యాన్ని, విజ్ఞానాన్ని వెలికి తీసేందుకు స్పెల్-బీ పోటీలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో జిల్లా కో ఆర్డినేటర్ రాజశేఖరరెడ్డి పాల్గొన్నారు. జిల్లాలో 16 గిరిజన పాఠశాలలకు చెందిన 6 నుంచి 9వ తరగతి చదివే విద్యార్థులు పాల్గొన్నారు. వీరిలో జోనల్ పోటీలకు 14 మంది విద్యార్థులు ఎంపికయ్యారని పేర్కొన్నారు. వీరిని ప్రిన్సిపాల్ బాబుల్ నాయక్ అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు నాగరాజయ్యం, విజయ్‌కుమార్, మౌనిక, జాన్సన్ తదితరులు పాల్గొన్నారు.

'ప్రభుత్వ పథకాలు పేదలకు చేర్చేందుకే'

ప్రజాశక్తి -కొనకనమిట్ల

అర్హులందరికి పార్టీలకు అతీతంగాసంక్షేమపథకాలు అందించేదిశగా అధికారులు పనిచేయాలని మార్కాపురం మాజీఎమ్మెల్యే, టిడిపిఇన్‌చార్జీ కందులనారాయణరెడ్డి అధికారులకు సూచించారు .గురువారం పెదారికట్ల, చినారికట్ల,నాగిరెడ్డిపల్లి,గార్లదిన్నె గ్రామ సభల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా కందుల మాట్లాడుతూ పేద, బడుగు, బలహీనవర్గాల శ్రేయస్సుకోసం చంద్రబాబు పాటుపడుతున్నారన్నారు. గ్రామంలో రోడ్లనిర్మాణాలకోసం రూ.70లక్షలు, మంచినీటికోసం రూ.15లక్షలనిధులు త్వరలో మంజూరుకు కృషిచేస్తానని హామీ ఇచ్చారు. చినారికట్లలో స్వచ్ఛభారత్ పైఅవగాహన ర్యాలీ వీదులల్లో డిఇఒ ఆధ్వర్యంలో చేపట్టారు.

పెదారికట్లలో గ్రామసభ రసాభాస

ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు కేవలం ఒక వర్గానికే అందిస్తున్నారనీ, అర్హులకు కూడా పథకాల లబ్ధి చేకూరకుండా జన్మభూమి కమిటీలు అడ్డుపడుతున్నాయనీ వైసిపి నాయకులు నిరసన తెలిపారు. దీంతో సభ కొద్ది సేపు పెదారికట్లలో రసాభాసగా మారింది. గత జన్మభూమి అర్జీలు కూడా నేటికి పరిష్కారం కాలేదని స్థానికులు ఆందోళన వ్యక్తం చేశారు. ఎంపిపి ఉడుముల రాంనారాయణరెడ్డి, జడ్‌పిటిసి మెట్టు వెంకటరెడ్డిలు మాట్లాడుతూ పెదారికట్ల, చినారిట్ల గ్రామాలల్లో మంచినీటిసమస్య తీవ్రంగా ఉందన్నారు .చినారికట్ల కార్యదర్శి పించన్లు సక్రమంగా పంపిణీచేయడంలేదని అధికారులకు పిర్యాదు చేశారు. కార్యక్రమంలో తహశీల్దార ఎం.జ్వాలా నర్సింహం, ఎంపిడిఒ డి.హనుమంతరావు వారి సిబ్బంది పాల్గొన్నారు.

గిద్దలూరు : నగర పంచాయతీలోని 15వ వార్డు మోడంపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన జన్మభూమి-మా ఊరు గ్రామసభలో శాసన సభ్యులు ముత్తుముల అశోక్‌రెడ్డి, నగర పంచాయతీ ఛైర్మన్ బండారు వెంకటసుబ్బమ్మ తనయుడు డాక్టర్ బివి.రంగారావు పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... గిద్దలూరు నగర పంచాయతీ అభివృద్ధికి కోట్ల రూపాయల ఖర్చులతో సిసి రోడ్లు, నీటి సమస్య పరిష్కరించేందుకు రూ.6కోట్లతో గుండ్లమోటు ప్రాజెక్టు నుంచి ఫిబ్రవరి నెలాఖరులోగా గిద్దలూరు పంచాయతీకి నీరు ఇచ్చేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. గిద్దలూరు ప్రభుత్వ వైద్యశాలకు రూ.23కోట్లు అభివృద్ధికి మంజూరు చేయించినట్లు తెలిపారు. సమావేశంలో ఛైర్మన్ బండారు వెంకటసుబ్బమ్మ, 15వ వార్డు కౌన్సిలర్ ఆగోలు వెంకటేశ్వర్లు, పట్టణ టిడిపి అధ్యక్షులు షేక్.మస్తాన్‌వలి, టిడిపి మండల అధ్యక్షులు బండి వెంకటస్వామి, టిడిపి నాయకులు దప్పిలి కాశిరెడ్డి, పాలుగుళ్ళ శ్రీనివాసరెడ్డి, చింతలపూడి బాలరాజుతోపాటు ఆయా శాఖల అధికారులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

కొమరోలు : ప్రజల్లో ఏకాభిప్రాయం సాధించేందుకు పార్టీలకు అతీతంగా ప్రజాసంక్షేమ



గిద్దలూరులో 'జన్మభూమి - మా ఊరు' గ్రామసభ

పథకాలు వరుసక్రమంలో అందజేస్తామని శాసన సభ్యులు ముత్తుముల అశోక్‌రెడ్డి పేర్కొన్నారు. జన్మభూమి-మాఊరు గ్రామసభలలో భాగంగా మండలంలోని నల్లగుంట్ల గ్రామంలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా శాసన సభ్యులు ముత్తుముల అశోక్‌రెడ్డి పాల్గొని మాట్లాడుతూ ప్రధాన రోడ్డు నుండి బొంతపల్లెకు, అయ్యవారిపల్లెకు, నల్లగుంట్ల ఎస్సీపాలెంకు రోడ్ల అభివృద్ధికి నిధులు మంజూరు చేయించేందుకు ప్రతిపాదనలు పంపినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఎంపిపి కామూరి అమూల్య, ఇన్‌చార్జి తహశీల్దార్ ఎల్ వెంకటేశ్వర్లు, సర్పంచి వెంకటేశ్వరరెడ్డి, వ్యవసాయశాఖ అధికారి జెక్కంమెర్సీ, ఎంఇఓ కావడి వెంకటేశ్వర్లు, ఎపిఒ పుష్పారాణి, ఇఓఆర్‌డి ప్రసాద్, ఎపిఎం శ్రీరాం, శ్రీనివాసరెడ్డి, విఆర్‌ఓలు, కార్యదర్శులు పాల్గొన్నారు.

అర్ధవీడు: మండలలోని యాచవరం పంచాయతీలో గురువారం మా ఊరు-జన్మభూమి కార్యక్రమం గురువారం జరిగింది. ఈ సందర్భంగా లబ్ధిదారులకు రేషన్ కార్డులు పంపిణీ చేశారు. ఎంపిపి నన్నెబోయిన రవికుమార్ మాట్లాడుతూ జన్మభూమి కార్యక్రమం ద్వారా ప్రజలు తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకురావచ్చని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచి కె రంగమ్మ, ఎంపిటిసి ఆర్ దేవి, తహశీల్దార్ జీఎస్‌ఎం ప్రసాద్, ఎంపిడిఒ తాతపూడి సుకుమార్, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

త్రిపురాంతకం : మండలంలోని మేడపి, గణపవరం, ఎండూరివారిపాలెంలో గురువారం జన్మభూమి-మా ఊరు గ్రామసభలు నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా స్పెషల్ ఆఫీసర్ చిన్నబాబు, ఎంపిపి నీలం చెన్నమ్మ పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో సర్పంచులు బిరెల సుబ్బమ్మ, డి.నబెమ్మ, చప్పిడి సుబ్బారావు, మండల ఉపాధ్యక్షులు మాధవి, మాజీ ఎంపిపి ఎన్.జయప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

మార్కాపురం రూరల్ : రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు అందరికీ అందించడంలో వివక్ష కొనసాగుతోందని, పార్టీలకు అతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు వర్తింపజేసే బాధ్యత అధికారులదేనని మార్కాపురం ఎమ్మెల్యే జంకె వెంకటరెడ్డి సూచించారు. మండలంలోని చింతగుంట్లలో ఆ గ్రామ సర్పంచి ఎనిబెర కోటమ్మ, గొట్టిపడియలో సర్పంచి నలబోతుల నరసింహులు అధ్యక్షతన జన్మభూమి-మాఊరు గ్రామసభలు గురువారం నిర్వహించారు. చింతగుంట్లలో



పెద్దారకట్లలో వాగ్వాదం

జరిగిన గ్రామసభలో ఎమ్మెల్యే జంకె వెంకటరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. పశ్చిమ ప్రకాశం అంతటా కరువు నెలకొందన్నారు. నష్టపోయిన రైతులందరికీ నష్టపరిహారం అందేలా పంట నష్ట నమోదు చేయాలన్నారు. పశువులకు మేత కూడా కరువైందన్నారు. గ్రామాల్లో తాగునీటి ఎద్దడి ముంచుకొస్తోందని, ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ గ్రామ సభలో ఎంపిపి ఎల్.మాలకొండయ్య, ఎంపిడిఒ బి.వి.ఎన్.సాయికుమార్, మాజీ ఎంపిపి ముంగమూరి పోలమ్మ, ముంగమూరి పోలయ్య పలువురు అధికారులు పాల్గొన్నారు.

కంభం : ఉపాధి హామీ సిబ్బంది, రెవెన్యూ అధికారులపై పలువురు మండలంలోని హెచ్‌గూడెం గ్రామస్తులు జన్మభూమి-మా ఊరు గ్రామసభలో ఆర్‌డిఓ పెంచల కిశోర్‌బాబుకు ఫిర్యాదు చేశారు. ఉపాధిహామీ సిబ్బంది సంవత్సర కాలంగా తమ గ్రామంలో సందర్శించిన దాఖలాలు లేవన్నారు. టెన్నికల్ అసిస్టెంట్ ముఖమే చూడలేదని, పనులు కావాలని అడిగినా వారు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్‌టిఆర్ గృహ నిర్మాణం పథకంలో తాము గృహాలు నిర్మించుకోవాలంటే రెవెన్యూ సిబ్బంది పొజీషన్ సర్టిఫికేట్ల కోసం నెలలతరబడి తిప్పుతున్నారని ఆరోపించారు. ఒక విఆర్‌ఎ తనకు ఇల్లు మంజూరు కాలేదని ఎంతోమందిని ఇరకాటంలో పెట్టారని ఆరోపించారు. సర్పంచి గ్రామకంఠం భూములను తన వర్గానికి కట్టబెట్టేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. దీని కోసం ప్రొక్‌లైన్లతో భూమిని చదును చేయించారని తెలుపగా ఎమ్మెలే ఆదేశానుసారం తాను పేదలకు ఇంటి స్థలాలు ఇచ్చేందుకు అలా చేయించానని సర్పంచి షాజీదా తెలిపారు. కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

రాచర్ల : మండలంలోని యడవల్లిలో సర్పంచి మహబూబ్‌బీ, సత్యవోలులో సర్పంచి భూపని వెంకటలక్ష్మమ్మల అధ్యక్షతన ఆయా గ్రామాల్లో గురువారం జన్మభూమి-మా ఊరు గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల ప్రత్యేక అధికారి నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను వివరించారు. కార్యక్రమంలో ఎంపిపి లక్ష్మీదేవి, ఎంపిడిఓ సయ్యద్ మస్తాన్‌వలి, తహశీల్ధార్ ఎలిజబెత్‌రాణి, డాక్టర్ రవీంద్రకుమార్, పలువురు అధికారులు పాల్గొన్నారు.

వెలుగొండకు నిధులు విడుదల చేయాలి

ప్రజాశక్తి-అర్ధవీడు : వైచెర్లోపల్లి వద్ద వెలుగొండ టన్నెల్ నుండి గ్రావిటీ ద్వారా నీరు అందించేందకు ఏర్పాటు చేసిన రూ.600కోట్లను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షులు గాలి వెంకటరామిరెడ్డి డిమాండ్ చేశారు. స్థానిక బ్రహ్మంగారి మఠం ఆవరణలో గురువారం ఆ సంఘం జనరల్‌బాడీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వెంకటరామిరెడ్డి మాట్లాడారు. వెలుగొండ టన్నెల్ నుండి గ్రావిటీ ద్వారా అర్ధవీడు మండలంల లోని రంగాపురం మీదుగా రాచర్ల మండలంలోని ఆరవీటికోట, గిద్దలూరు మండలంలోని జయరాంపురం గుండా కొమరోలు వరకు నీరు సరఫరా



మాట్లాడుతున్న రైతు నేత వెంకటరెడ్డి

చేసేందుకు అప్పటి ముఖ్యమంత్రి వైఎస్‌రాజశేఖరరెడ్డి రూ.600కోట్లతో అంచనాలు తయారు చేయించారని గుర్తు చేశారు. పలు సర్వేలు చేసిన అనంతరం పై అంచనాలు రూపొందించారని తెలిపారు. ఈ కార్యక్రమం పూర్తయితే సుమారు 150 గ్రామాల నీటి అవసరాలు తీరుతాయని తెలిపారు. ఈ నేపథ్యంలో రాబోయే బడ్జెట్‌లో ఈ కార్యక్రమానికి నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు అప్పల స్వామి, రంగారెడ్డి, వల్లెల నాగేశ్వరరావు, వెంకటరమణ, నారాయణరెడ్డి, లూకయ్య, శిల్లుసాబ్ రైతులు పాల్గొన్నారు. అనంతరం రైతు సంఘం క్యాలెండర్ ఆవిష్కరించారు.

గ్యాస్ ఏజెన్సీ ఆధ్వర్యంలో రక్తదానం

గిద్దలూరు : ఎస్‌విఎన్‌ఎస్ గ్యాస్ ఏజెన్సీ గిద్దలూరు వారి ఆధ్వర్యంలో గురువారం రక్తదాన శిబిరం జరిగింది. ఇందులో గ్యాస్ వినియోగదారులపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎం.శివప్రసాద్, జనరల్ మేనేజర్ కర్నూలు హాజరయ్యారు. కార్యక్రమంలో వై.సూర్యప్రకాశరావు, ప్రభుత్వ వైద్యశాల డాక్టర్ సూరిబాబు, అగ్నిమాపక శాఖ అధికారి వెంకటరెడ్డి, ఎస్‌విఎన్‌ఎస్ భారత్ గ్యాస్ ఏజెన్సీ వి.వీరాంజనేయులు, గ్యాస్ ఏజెన్సీ సిబ్బంది పాల్గొన్నారు. సామాజిక బాధ్యతగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో 196 టోల్ ఫ్రీ నెంబర్‌కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలన్నారు. ఇందుకు 7718012345, 7715012345 నెంబర్‌కు సమాచారం ఇవ్వాలన్నారు. ఈ రక్తంను ప్రభుత్వ వైద్యశాలకు అందజేశారు.

కార్మికులకు తీవ్ర గాయాలు

ప్రజాశక్తి-గిద్దలూరు

విద్యుదాఘాతంతో ఇద్దరు విద్యుత కార్మికులు తీవ్రంగా గాయపడ్డ ఘటన గిద్దలూరు పట్టణంలో జరిగింది. ఎల్‌సి తీసుకున్న కార్మికులు ట్రాన్స్‌ఫార్మర్, శివాజీ లాడ్జీ వద్ద మరమ్మతులు చేస్తుండగా, అకస్మాత్తుగా విద్యుత్ ప్రసరించింది. దీంతో కార్మికులు గడ్డం పుల్లయ్య, రమేష్‌లు తీవ్రంగా గాయపడి కింద పడ్డారు. క్షతగాత్రులను 108 వాహనంలో ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. వారి పరిస్థితి ఆందోళనకరంగా ఉన్నట్లు తెలుస్తోంది.

బైకులు ఢీకొని ఇద్దరికి గాయాలు

రాచర్ల : రెండు మోటార్ సైకిళ్ళు ఢీకొని ఇరువురికి గాయాలైన సంఘటన మండలంలోని అచ్చంపేట గ్రామాల మధ్య జరిగింది. వివరాల ప్రకారం ఆకవీడు గ్రామానికి చెందిన శ్రీను, తన స్నేహితునితో మోటార్‌సైకిల్‌పై వస్తుండగా అదే క్రమంలో ఎదురుగా వస్తున్న మోటార్ సైకిల్‌ను ఢీకొంది. ఈ ప్రమాదంలో శ్రీనుకు బలమైన గాయాలు అయ్యాయి. మెరుగైన వైద్యం కోసం నంద్యాల వైద్యశాలకు తరలించారు.

ప్రజాసంక్షేమం కోసమే 'జన్మభూమి'



మాట్లాడుతున్న ఎంపిపి పులివేముల ఏసుదాసు



చంద్రన్న బీమా అందజేస్తున్న ఎమ్మెల్యే పాలపర్తి డేవిడ్ రాజు

ప్రజాశక్తి-తర్లుపాడు

మండలంలోని చెన్నారెడ్డిపల్లి, తర్లుపాడులలో జరిగిన 'జన్మభూమి – మా ఊరు' గ్రామ సభలకు ఆయా గ్రామాల సర్పంచుల అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా తర్లుపాడులో జరిగిన సభలో ఎంపిపి పులివేముల ఏసుదాసు మాట్లాడుతూ అధికారులు ముందుగా సమాచారం ఇవ్వకుండా గ్రామసభలకు ఎందు వస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతున్నప్పటికీ వాటిని ప్రజలకు చేర్చడంలో అధికారులు పూర్తిగా విఫలమౌతున్నారన్నారు. సర్పంచి కందుల విజయకళావతి మాట్లాడుతూ తాము చేసిన పనులకు బిల్లులు సక్రమంగా చేయడం లేదన్నారు. కార్యక్రమంలో ఎంపిడిఒ పి.శ్రీకృష్ణ, తహశీల్దార్ బివి.భాస్కర్‌రెడ్డి, ఎంఇఒ డి.సుజాత, ఇసి కోటయ్య, ఎపిఒ శ్రీనివాసరావు, డాక్టర్ రాహుల్, పశువైద్యాధికారి కె.సురేష్‌బాబు, ఎలక్ట్రికల్ ఎఇ నాయక్, ఆర్‌డబ్ల్యుఎస్ ఎఇ జ్యోతిసృజన, ఫారెస్టు ఆఫీసర్ లక్ష్మీతులసి, ఐసిడిఎస్ సిడిపిఒ పద్మావతి, ఇఒఆర్‌డి టి.వీరభద్రాచారి, అంగన్‌వాడి సూపర్‌వైజర్లు, అంగన్‌వాడి కార్యకర్తలు, ఆయాలు పాల్గొన్నారు.

యర్రగొండపాలెం : ప్రజా సంక్షేమం కోసం 'జన్మభూమి–మాఊరు' కార్యక్రమాలను ప్రభుత్వం చేపట్టిందని ఎమ్మెల్యే డాక్టర్ పాలపర్తి డేవిడ్‌రాజు తెలిపారు. గురువారం మండలంలోని గంగపాలెంలో జరిగిన సభకు ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాగులూరి చిన్న యోగయ్య అధ్యక్షతన జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ గ్రామంలో సుమారు రూ. 80 లక్షలతో వివిధ అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. వీటిలో గ్రామంలో రూ. 30 లక్షలతో సిమెంట్ రోడ్లు, బిసి, కాపు రుణాలు మంజూరైనట్లు పేర్కొన్నారు. జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ డాక్టర్ మన్నె రవీంద్ర మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్నడూ లేనంతగా ఈ గ్రామాన్ని అభివృద్ధి చేసిందన్నారు. ప్రతి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. డ్వామా పీడీ, నియోజకవర్గ ప్రత్యేకాధికారి పోలప్ప మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మరుగుదొడ్డి నిర్మించుకోవాలన్నారు. అనంతరం చంద్రన్న బీమా పత్రాలను పంపిణీ చేశారు. విద్యార్థులకు ఐకెపి ద్వారా ఉపకార వేతనాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో హనుమంతరావు, మండల ప్రత్యేకాధికారి నరసింహారెడ్డి, ఉపాధి ఎపిఒ ఆకుల సాంబశివయ్య, మండల వ్యవసాయాధికారి బాలాజీ గంగాధర్, హౌసింగ్ ఈఈ తారక రామారావు, ఐకెపి ఏపిఎం సాగర్, టిడిపి మండల కన్వీనర్ షేక్ జిలాని, నాయకులు చేకూరి ఆంజనేయులు, వేగినాటి శ్రీను, ఎంపిటిసి భూషయ్య తదితరులు పాల్గొన్నారు.

పెద్దారవీడు : మండలంలోని తంగిరాళ్ళపల్లి, కంభంపాడు, గ్రామాల్లో గురువారం 'జన్మభూమి–మా ఊరు' కార్యక్రమాన్ని నిర్వహించారు. తంగిరాళ్ళపల్లి గ్రామ సభకు ముఖఅతిథిగా శాసన సభ్యులు డాక్టర్ పాలపర్తి డేవిడ్‌రాజుహాజరయ్యారు. ఈ సందర్భంగా పలువురు గ్రామస్తులు భూ ఆక్రమణలను ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. స్థానికేతరులకు పట్టాలు ఇచ్చి వందల ఎకరాలను కట్టబెట్టారన్నారు. వాటిని రద్దు చేసి స్థానిక పేదలకు పంపిణీ చేయాలని శాసన సభ్యులు దృష్టికి తీసుకెళ్ళారు. స్పందించిన శాసన సభ్యులు మార్కాపురం ఆర్‌డిఒ పెంచల కిశోర్‌తో ఫోన్‌లో మాట్లాడి ఇక్కడి భూ సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. అనంతరం తంగిరాలపల్లి పాఠశాలలో ఓడిఎఫ్ నమూనాను శాసన సభ్యులు ప్రారంభించారు. కార్యక్రమంలో తహశీల్దార్ రమణారావు, ఎంఇఒ సిహెచ్‌పి.వెంకటరెడ్డి, ఎఓ సునీత, పశువైద్యాధికారి సూర్యనారాయణరెడ్డి, సర్పంచులు వెన్నా రామిరెడ్డి, భూమిరెడ్డి ఓబులమ్మ, , తదితరులు పాల్గొన్నారు.

సిపిఎం నేత ముందస్తు అరెస్టు

- జన్మభూమి సభలకు హాజరుకాకుండా అడ్డుకునేందుకే

ప్రజాశక్తి-తర్లుపాడు

ప్రజా సమస్యల పరిష్కార వేదికగా జన్మభూమి–మాఊరు గ్రామసభలు నిర్వహిస్తున్నామని పాలకులు ఓ వైపు గొప్పలు చెబుతుండగా... మరోవైపు పోలీసులు ప్రజలను, ప్రజా సంఘాల నాయకులను... అందులో సిపిఎం నాయకులు, కార్యకర్తలను గ్రామసభలకు రాకుండా అడ్డుకుంటూ ఓవరాక్షన్ చేస్తున్నారనే విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. మండల కేంద్రమైన తర్లుపాడులో గురువారం సాయంత్రం నిర్వహించే గ్రామసభకు సిపిఎం నాయకుడు యేరువ పాపిరెడ్డిని రాకుండా తాడివారిపల్లి ఎస్‌ఐ టి.లక్ష్మారెడ్డి ఉదయం 10 గంటల సమయంలో అదుపులోకి తీసుకున్నారు. తర్లుపాడులోని పోలీస్ స్టేషన్‌లో పాపిరెడ్డిని రాత్రి వరకు అదుపులో ఉంచుకున్నారు. గ్రామంలో నెలకొన్న సమస్యలు, అర్హులకు అందాల్సిన పింఛన్లు విషయం అధికారుల దృష్టికి తీసుకెళ్ళలేకపోయారు. ప్రభుత్వం నిర్వహించే గ్రామసభలు ప్రతిపక్ష నాయకులు లేకుండా సాగిపోతున్నాయనే విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. పాపిరెడ్డి అరెస్టును సిపిఎం జిల్లా నాయకులు గాలి వెంకటరామిరెడ్డి, మార్కాపురం ఏరియా కార్యదర్శి డి.సోమయ్య, పలురు ప్రజా సంఘాల నాయకులు ఖండించారు.

ఉపాధి కూలీల ఆధార్ సేకరణ

ప్రజాశక్తి-యర్రగొండపాలెం



ఆధార్ సేకరిస్తున్న సిబ్బంది

మండలంలో ఉపాధి హామీ పథకం, వాటర్ షెడ్, వెలుగు పథకాల ద్వారా కూలీలుగా పని చేసిన వారికి రూ.36 లక్షలు నిధులు సస్పెండ్ అకౌంట్లలో ఉన్నాయి. యర్రగొండపాలెం పంచాయితీలో రూ. 11 లక్షలు కూలీలకు అందలేదు. దీంతో ఈ సమస్య తీర్చేందుకు ఎపిఒ ఆకుల సాంబశివయ్య ఆదేశాల మేరకు గురువారం స్థానిక పంచాయితీ కార్యాలయంలో ఉపాధి హామీ పథకం టెక్నికల్ అసిస్టెంట్ నరసింహచారి, ఫీల్డ్ అసిస్టెంట్ ఆంజనేయులు ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా నగదు అందని కూలీల జాబ్‌కార్డు నెంబర్, ఆధార్ నెంబర్లు, బ్యాంక్ ఖాతాల జిరాక్స్‌లను సేకరించారు. సస్పెండ్ అకౌంట్లలో ఉన్న వారి జాబితాలను తయారు చేసి ఎంపిడిఒ లాగిన్‌లో నమోదు చేసేందుకు వీటిని సేకరిస్తున్నట్లు ఏపివో సాంబశివయ్య తెలిపారు. ఆ నిధులు కూలీల ఖాతాలలో జమ అయ్యేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. వెలుగు పథకం ద్వారా రూ. 6 లక్షలు, వాటర్ షెడ్ పథకం ద్వారా రూ. 22 లక్షలు, ఉపాధి హామీ పథకం ద్వారా రూ. 8 లక్షలు చొప్పున కూలీల ఖాతాల్లో జమ కావాల్సి ఉందన్నారు.

ఓడిఎఫ్‌పై అవగాహన ర్యాలీ

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

స్థానిక ఏకలవ్య గిరిజన గురుకుల పాఠశాల, కళాశాలల విద్యార్థులు 'జన్మభూమి–మా ఊరు' కార్యక్రమంలో భాగంగా సంక్షేమ గురుకుల పాఠశాల కార్యదర్శి దేవర వాసు ఆదేశాల మేరకు ఓడిఎఫ్‌పై మరుగుదొడ్లపై కళాశాల నుంచి పట్టణంలోని పురవీధుల్లో ర్యాలీ నిర్వహించారు. బహిరంగ మలమూత్రవిసర్జన చేయరాదని, స్వచ్ఛాంధ్ర, స్వచ్ఛభారత్‌పై అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి వారి వారి ఇళ్లలో మరుగుదొడ్లను నిర్మించుకునేందుకు తల్లిదండ్రులు ప్రోత్సహించాలన్నారు. కార్యక్రమంలో కళాశాల వైస్‌ప్రిన్సిపల్ సలాంఖాన్, ఉపాధ్యాయులు మేరిమాత, ఝాన్సీరాణి, జెర్మియా, సరస్వతి, రణదేవ్, కళాశాల సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

సిజిఎస్‌టి కార్యాలయం ప్రారంభం

ప్రజాశక్తి-మార్కాపురం

మార్కాపురం పట్టణంలోని కంభం రోడ్డులోని యక్కలి కాశీవిశ్వనాథం బిల్డింగ్స్‌లో నూతనంగా నెలకొల్పిన 'ఆఫీస్ ఆఫ్ ది సూపరింటెండెంట్' (సెంట్రల్ టాక్స్) మార్కాపురం సిజిఎస్‌టి రేంజి కార్యాలయాన్ని సిజిఎస్‌టి గుంటూరు సెంట్రల్ టాక్స్ కమిషనర్ ఎం.శ్రీహరిరావు గురువారం ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడారు. ఈ కార్యాలయం ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదాయం మరింతగా పెరగనుందన్నారు. మార్కాపురం రేంజి కార్యాలయ పరిధిలో 19 మండలాలు ఉన్నాయన్నారు. కేంద్ర ప్రభుత్వానికి పన్నులు చెల్లించే వారు మార్కాపురం ప్రాంతంలో 1087 మంది ఉన్నారన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు పన్నులు సకాలంలో చెల్లించి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. మార్కాపురం ప్రాంతంలో ఎక్స్‌పోర్టర్స్ అధికంగా ఉన్నారన్నారు. ఎక్స్‌పోర్టర్స్, పరిశ్రమల యజమానులు, వ్యాపారస్తులు, పలు సంస్థల నిర్వాహకులు తమతమ సందేహాలను ఇక్కడి కార్యాలయంలోని సేవా కేంద్రంలో నివృత్తి చేసుకోవచ్చునానరు.కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్ ఆర్,శేఖర్, మార్కాపురం రేంజ్ సిజిఎస్‌టి కార్యాలయ సూపరింటెండెంట్ డి.వెంకటరామయ్య, గిద్దలూరు మాజీ ఎమ్మెల్యే అన్నా వెంకటరాంబాబు, శ్రీలక్ష్మి చెన్నకేశవస్వామి దేవస్థానం ట్రస్ట్‌బోర్డు చైర్మన్ యక్కలి కాశీవిశ్వనాథం, శ్రీలక్ష్మి చెన్నకేశవస్వామి దేవస్థానం ట్రస్ట్‌బోర్డు మాజీ చైర్మన్ రామడుగు కోటేశ్వరరావు, పలురువు వ్యాపారవేత్తలు, ఆడిటర్లు పాల్గొన్నారు.



సిజిఎస్‌టి కార్యాలయం ప్రారంభిస్తున్న అధికారులు



ఒడిఎఫ్ నమూనా ఏర్పాటు చేసిన దృశ్యం

ఆకట్టుకున్న ఒడిఎఫ్ నమూనా

ప్రజాశక్తి-పెద్దారవీడు

మండలంలోని తంగిరాలపల్లి స్పెషల్ పాఠశాల ఉపాధ్యాయులు షేక్.మౌలాలి తయారు చేసిన ఓడిఎఫ్‌పై అవగాహన నమూనాను శాసన సభ్యులు డాక్టర్ పాలపర్తి డేవిడ్‌రాజు గురువారం ప్రారంభించారు. బహిరంగ మలమూత్ర విసర్జన చేయకుండా పరిసరాలను శుభ్రంగా ఉంచుకొని ఆరోగ్యంగా ఉండేందుకు, స్వచ్ఛాంధ్ర ఏర్పాటుకు కృషి చేయడానికి నమోనా ఉఉపయోగపడుతుందన్నారు. మరుగుదొడ్ల వాడకం పట్ల అవగాహన ప్రాజెక్టు రూపొందించిన ఉపాధ్యాయులు మౌలాలి, సిబ్బందిని శాసన సభ్యులు పాలపర్తి డేవిడ్‌రాజు, ఎంఇఒ సిహెచ్‌పి వెంకటరెడ్డి, జన్మభూమి అధికారులు అభినందించారు.

సావిత్రీబాయి జీవితం మహిళలకు ఆదర్శం

మున్సిపల్ చైర్‌పర్సన్ వక్కలగడ్డ రాధిక

ప్రజాశక్తి-మార్కాపురం

మహిళా అభ్యున్నతికి విశేష కృషి చేసిన సావిత్రీబాయి పూలే జీవితం మహిళలకు ఆదర్శమని మార్కాపురం మున్సిపల్ చైర్‌పర్సన్ వక్కలగడ్డ రాధిక మల్లికార్జున పేర్కొన్నారు. బుధవారం రాత్రి స్థానిక జడ్‌పి బాలుర ఉన్నత పాఠశాలలో యుటిఎఫ్ మహిళా విభాగం ఆధ్వర్యంలో సావిత్రీబాయి పూలే జయంతిని పురస్కరించుకుని మహిళా ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి ఆర్.ఎం.ఝాన్సీపాల్ అధ్యక్షతన జరిగిన సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న చైర్‌పర్సన్ రాధిక మాట్లాడుతూ 180 సంవత్సరాల క్రితం సాంఘిక దురాచారాలకు వ్యతిరేకంగా ఆమె పోరాడారన్నారు. మహిళా హక్కుల కోసం సావిత్రీబాయి తన భర్త అయిన జ్యోతిరావుపూలేతో కలిసి విశేష కృషి చేశారని కొనియాడారు. యుటిఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు ఎం.ప్రేమమ్మ మాట్లాడుతూ తొమ్మిది సంవత్సరాల వయసులో వివాహం జరిగినా, 18 సంవత్సరాల వయసులోనే ఛాందస వాదులను ఎదిరించారన్నారు. తర్లుపాడు మండల విద్యాశాఖ అధికారి డి.సుజాత మాట్లాడుతూ సావిత్రీబాయి జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని ప్రతి ఉపాధ్యాయురాలు పనిచేయాలన్నారు. యుటిఎఫ్ జిల్లా కార్యవర్గ సభ్యురాలు కె.ఎస్.శైలజాంబ మాట్లాడుతూ సావిత్రీబాయి వితంతు పునర్వివాహాలకు, బాల్య వివాహాల అడ్డుకట్ట వేయడానికి, మహిళలకు సమాన హక్కులు కలిగి ఉండటానికి విశేష కృషి చేశారని గుర్తు చేశారు. కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పి.రమణారెడ్డి మాట్లాడుతూ సావిత్రిబాయ్ పూలే జయంతిని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ జె.సరళ, యుటిఎఫ్ పట్టణ నాయకురాళ్లు కె.నవరత్నం, ఐ.బేబీరాణి, పి.విజయలక్ష్మి, శైలజ, మహాలక్ష్మి, సుజాతకుమారి, పార్వతమ్మ, కళావతి, వరలక్ష్మి, ధనలక్ష్మి, వి.శ్రీదేవి, హైమావతి, ఖలీమాభాను, శారదాబాయి, జహేదాబేగం, యుటిఎఫ్ జిల్లా నాయకులు బి.శ్రీరాములు, వెన్నా వెంకటరెడ్డి, పి.మహంతానాయక్, పి.ప్రభాకర్, యుటిఎఫ్ నాయకులు దండా వెంకటరెడ్డి, ఎన్ఎస్ఎఎల్, తదితరులు పాల్గొన్నారు.



చైర్మన్‌ను సన్మానిస్తున్న చైర్‌పర్సన్

మలుపులు.. మరకలు!

- ఒంగోలు-కర్నూలు రహదారి విస్తరణలో వంకర్లు
- ఆక్రమణలు తొలగింపుల్లో రాజకీయ వత్తిళ్లు
- కొన్ని చోట్ల భవనాలు, ప్రహరీల వద్ద తప్పిస్తున్నవైనం
- వెడల్పు తగ్గించేందుకు సాగుతున్న ప్రయత్నాలు


రహదారి విస్తరణలో కొన్ని చోట్ల ఇలా వదిలేశారు..

ప్రజాశక్తి-ఒంగోలు ప్రతినిధి

కర్నూలు రోడ్డు విస్తరణ పనుల్లో రాజకీయ వత్తిళ్లు పెరుగుతున్నాయి. రహదారి నాలుగులైన్ల విస్తరణ పనులు ఎట్టకేలకు మొదలయ్యాయి. పనులు మాత్రం చురుగ్గానే సాగుతున్నాయి. కర్నూలు రోడ్డు విస్తరణ పనులను సెయింట్ జేవియర్ స్కూలు సమీపంలో నుంచి ఎస్ఎస్ఎన్ కాలేజీ వరకూ చేపట్టారు. రూ.27 కోట్లతో చేపట్టిన ఈ పనులకు ఇటీవలే మంత్రి శిద్దా రాఘవరావు శంకుస్థాపన చేశారు. గుంటూరుకు చెందిన కాంట్రాక్టర్ ఈ పనులు చేపట్టారు. మట్టి పనులు వేగంగా సాగుతున్నాయి. గ్రావెల్ లైనింగు పనులు కొన్నిచోట్ల పూర్తవుతున్నాయి. రోడ్డు వెడల్పుపైనే ఆందోళన వ్యక్తమవుతోంది. ఆక్రమణలను పూర్తిగా తొలగించలేకపోయారు. అధికారులు ఈ విషయంలో ఆచితూడి అడుగులు వేయాల్సి వస్తోంది. రోడ్డుకు ఇరువైపులా నగరంలో పెద్దపెద్ద భవనాలతోపాటు ఖరీదైన స్థలాలున్నాయి. రోడ్డుకు ఇరువైపులా ఉన్న స్థలం యజమానులు ఇష్టానుసారంగా ముందుకు జరిగారు. . పార్కింగుకు కూడా స్థలాన్ని వదల్లేదు. ప్రస్తుత నిబంధనలు అమలు చేస్తే అనేక భవనాలు అతిక్రమణ కిందకే వస్తాయి. రోడ్డు పొడవునా ఉన్న చెట్లను తొలగిస్తున్నారు. వాటితోపాటు ఆర్అండ్‌బీ స్థలం పరిధిలోకి వచ్చిన భవనాలను కూడా తీసేయాల్సిందే. ఈ ప్రక్రియ ఇంకా సాగలేదు. కాంట్రాక్టర్ మాత్రం తన పనులు ఆగకుండా స్థలం ఉన్నవరకే తవ్వకాలు చేపట్టారు. ఫలితంగా రోడ్డుకు అడ్డుగా ఉన్న ప్రహరీల వద్ద మలుపులు తిప్పుతున్నారు. కొన్ని చోట్ల రోడ్డుకు ఆనుకుని ప్రహరీ గోడలున్నాయి. ఇలాంటి చోట్ల రోడ్డు నిర్మాణానికి ఆటంకం లేకుండా తవ్వారు. రోడ్డు వేశాక దాని పక్కనే డ్రెయిన్ చేపట్టాలి. దీనికి కనీసం పది అడుగుల స్థలం కావాలి. అపుడు ఈ ప్రహరీ గోడలు తప్పకుండా తీసేయాల్సి ఉంది. ప్రస్తుతం రాజకీయ వత్తిళ్లతో రోడ్డుకు సరిపడా స్థలం ఉన్నా లేక ఒకటీ రెండు అడుగులు తగ్గినా నిర్మాణాలను తొలగించడం లేదు. డ్రెయిన్ కోసం తప్పకుండా తొలగించాల్సి ఉంటుందని అర్అండ్‌బి అధికారులు చెబుతున్నారు. రహదారి విస్తరణకు పనులు సాగుతున్నాయి. ఈ రోడ్డులో అర్అండ్‌బీ స్థలం 74 అడుగులు ఉంది. ప్రస్తుతానికి రోడ్డుకు ఎటువంటి భూసేకరణ కూడా చేయాల్సిన అవసరం లేదని అధికారులు చెబుతున్నారు. రోడ్డుకు 60 అడుగులు, కాలువలకు 10 అడుగులు సరిపోతుంది. ఇంకా నాలుగు అడుగులు మిగిలే ఉండాలి. మిగులు ఎక్కడా కనిపించడం లేదు. పొలాలున్న చోట మాత్రం ఉంది. కర్నూలు రోడ్డులో సెయింట్ జేవియర్ స్కూలు నుంచీ పేర్నమిట్ల వరకూ రోడ్డుకు ఇరు వైపులా ఆక్రమణలున్నాయి. పెద్ద పెద్ద ప్రహరీ గోడల వద్ద మాత్రం మలుపులు తిప్పుతున్నారు. అక్కడ వెడల్పు తగ్గుతోంది. ఇప్పటికే కొన్ని ప్రహరీ గోడలు రోడ్డుకు తాకాయి. ఇలాగే ఉంచితే రోడ్డు పూర్తయ్యాక వాహనాలు ఆ గోడలను రాసుకుంటూ వెళతాయి. ఏదేమైనా రోడ్డుకు ఇరువైపులా ఉన్న నిర్మాణాలను తొలగించాల్సి ఉంది. రోడ్డు పరిధి తగ్గకుండా చూడాల్సిన అవసరం ఉంది. పాలకపక్ష నేతలు ఎక్కువగా అధికారులపై వత్తిళ్లు తెచ్చి తమ నిర్మాణాలు పోకుండా చూసుకుంటున్నారు. రోడ్డు నిర్మాణం ఓ కొలిక్కి వస్తేగానీ తొలగింపుల ప్రక్రియ ఎలా ఉందో స్పష్టంగా కళ్లకు కనపడనుంది.

క్రీడలతో మానసిక ఉల్లాసం

ప్రజాశక్తి - అర్థవీడు

క్రీడలతో మానసిక ఉల్లాసం ఉంటుందని తహశీల్దార్ జిఎస్ఎం ప్రసాద్ అన్నారు. గురువారం మండలంలోని పాపినేనిపల్లె శ్రీ రామయోగి తాత తిరునాళ్ళ సందర్భంగా మార్కాపురం డివిజన్ స్థాయి టోర్నమెంట్‌ను ఆయన ప్రారంభించారు. మొదటి రోజు జరిగిన దొనకొండ, పాపినేనిపల్లె సీనియర్ జట్లు తలపడ్డాయి. ఈ టోర్నమెంట్ మొదటి బహుమతిగా రూ. 15,116లను వై. తినాద్, రెండవ బహుమతిని రూ. 10,116లను పోతిరెడ్డి సుధాకర్‌రెడ్డి, జనార్ధన్‌రెడ్డి, మూడవ బహుమతిని రూ.5,116లను పాపినేనిపల్లె సీనియర్ టీంలు అందజేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

జిల్లాకు యూనివర్సిటీ ఏర్పాటు చేయాలి

ఎస్ఎఫ్ఐ జిల్లా మహాసభల్లో వక్తలు డిమాండ్



ప్రజాశక్తి-చీరాల

జిల్లాకు యూనివర్సిటీని ఏర్పాటు చేయాలని ఎస్ఎఫ్ఐ వ్యవస్థాపక అధ్యక్ష, కార్యదర్శులు ఎస్‌కె నరసింహారావు, జాలా అంజయ్య డిమాండ్ చేశారు. రెండు రోజులుగా జరుగుతున్న ఎస్ఎఫ్ఐ 40వ మహాసభల్లో రెండో రోజు గురువారంవారు ముఖ్య అతిథులుగా మాట్లాడారు. విద్యా రంగంలో అనేక మార్పులు చోటు చేసుకున్నాయని ఇప్పుడు ఉన్న విద్య చదువుకుంటే కాకుండా చదువును కొనే పరిస్థితి ఈ రోజు మన రాష్ట్రంలో నెలకొందన్నారు. ప్రభుత్వ సంస్థలను, కళాశాలలను నిర్వీర్యం చేస్తూ ప్రైవేటు వ్యక్తులకు అప్పజెబుతున్నారని, దానికి నిదర్శనమే పుట్టుగొడుగుల్లా పుట్టుకొస్తున్న కార్పొరేటు స్కూళ్లు కళాశాలలు అని అన్నారు. విద్యార్థుల సమస్యలను పరిష్కరించడంలో అన్ని విద్యా సంఘాల కంటే ఎస్ఎఫ్ఐ ముందు ఉందనీ, ఇదే వరవడిని కొనసాగించాలని ఆయన సూచించారు. అనంతరం ఎస్ఎఫ్ఐ జిల్లా 40వ మహాసభల పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఎస్ఎఫ్ఐ జిల్లా పూర్వ అధ్యక్షులు, కార్యదర్శులైన ఎన్ జయప్రకాష్, జివి కొండారెడ్డి, పూసపాటి వెంకట్రావు, దమ్ము విజయభాస్కర్, వి వెంకట్రావు, కుమార్, బి రఘురాం, సుబ్బారెడ్డి, కిరణ్‌కుమార్, ఎన్ బాబూరావు, వి నాగమణి, సాయిరాం, ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి జి ఆదిత్య, నాయకులు పాల్గొన్నారు.

విద్యతో పాటు క్రీడలు ముఖ్యమే

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణించాలని ఎమ్మెల్యే పాలపర్తి డేవిడ్‌రాజు అన్నారు. 'జన్మభూమి-మాఊరు' సంధర్భంగా గురువారం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో క్రీడలను ప్రారంభించారు. ప్రభుత్వం క్రీడాభివృద్ధికి అనేక కార్యక్రమాలను చేపడుతుందన్నారు. విద్యార్థుల పరుగు పందెం, కబడ్డీ, ఖోఖో, షాట్‌పుట్ తదితర పోటీలను నిర్వహించారు. ఎంఈవో ఆంజనేయులు, యర్రగొండపాలెం కాంప్లెక్స్ పరిధిలోని పాఠశాలల పీఈటీలు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు షేక్ మాబు సుభాని, టిడిపి మండల కన్వీనర్ షేక్ జిలాని, వేటినాటి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

సమస్యలుంటే చెప్పండి.. పరిష్కరించుకుందాం

- జిల్లాలో పార్టీ బలోపేతానికి ఐక్యంగా పనిచేయాలి
- వైసిపి నేతలతో సజ్జల రామకృష్ణారెడ్డి భేటీ



ప్రజాశక్తి - ఒంగోలు సబర్బన్

"పార్టీ పరంగా, వ్యక్తిగతంగా, పార్టీలో అంతర్గతంగా మీకేమైనా సమస్యలుంటే చెప్పండి..సమస్యల పరిష్కారం కోసం ఏం చేయాలో కూడా వివరించండి. అధిష్టానం ఏం చేస్తే బాగుంటుందో సూచించండి..2019లో మాత్రం జిల్లాలో అన్నీ సీట్లు గెలిచేందుకు కలిసి కట్టుగా అందరం పనిచేయాలి"అని వైసిపి రాష్ట్ర నాయకులు, జిల్లా పార్టీ ఇన్‌చార్జ్ సజ్జల రామకృష్ణారెడ్డి జిల్లాలో వైసిపి నాయకులకు దిశానిర్దేశం చేశారు. జిల్లాలోని అన్నీ నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు, ఎమ్మెల్యేలతో ఆయన గురువారం జిల్లా పార్టీ కార్యాలయంలో ఒంగోలు పార్లమెంటు నియోజకవర్గ పార్టీ అధ్యక్షులు బాలినేని శ్రీనివాసరెడ్డి, ప్రశాంత్ కిషోర్ టీం సభ్యులతో కలిసి సమావేశం అయ్యారు. నియోజకవర్గాలవారీగా నేతలతో విడివిడిగా మాట్లాడారు. ఇప్పటి వరకు నియోజకవర్గాలతో ఉన్న పరస్థితులు, రచ్చబండ, పల్లెనిద్ర తరువాత పార్టీకి వచ్చిన స్పందన, జగన్ పాదయాత్రమీద ప్రజల అభిప్రాయం ఎలా ఉందనే విషయాలమీద ఆయన ఆరాతీశారు. నియోజకవర్గాలలో పార్టీకి ఉన్న సమస్యలు, నాయకుల మధ్య మనస్పర్థలు, సమన్వయం సాధించడానికి తీసుకోవాల్సిన చర్యలమీద ప్రధానంగా చర్చ జరిగిందని సమాచారం. సమస్యలు ఏమైనా ఉంటే నేరుగా చెప్పాలని, ఎవరూ జంకాల్సిన పనిలేదని ఆయన కోరినట్లు తెలిసింది. పర్చూరు నియోజకవర్గ పార్టీ ఇన్‌చార్జ్ గొట్టిపాటి భరత్ పార్టీ మారుతున్నట్లు వచ్చిన ప్రచారం మీద భరత్‌ను వివరణ కోరినట్లు సమాచారం. తాను కడవరకు వైఎస్ జగన్ వెంటనే ఉంటానని, పార్టీ మారే ప్రసక్తే లేదని భరత్ రామకృష్ణారెడ్డికి స్పష్టం చేసినట్లు తెలిసింది. అన్నీ నియోజకవర్గాల సమన్వయ కర్తలతోపాటు ఎమ్మెల్యేలు ఆదిమూలపు సురేష్, జంకె వెంకటరెడ్డి ఈ సమావేశానికి హాజరయ్యారు. అన్ని నియోజకవర్గాల నేతలతో అధిష్టానం దూతలు సుదీర్ఘంగా చర్చించడం ఈ సమావేశం ప్రత్యేకత. సమావేశానికి ముందుగా కార్యాలయ ప్రాంగణంలో ఉన్న వైఎస్ఆర్ విగ్రహానికి నేతలు నివాళులు అర్పించారు.